సమావేశము - I
వాల్యూము - I
నెం. 5

వెల : రూ. 22-00
13 జూన్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
జ్యేష్ఠం - 23)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానంపై చర్చ (కొనసాగింపు). | ... | 1 |
| 2. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానంపై చర్చ (ముఖ్యమంత్రిగారి సమాధానం). | ... | 21 |
| 3. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానానికి సవరణలను ప్రతిపాదించుట గురించి. | ... | 90 |
| 4. | ప్రకటన : ప్రతిపక్ష నాయకునిగా శ్రీ కె. జానారెడ్డిగారిని గుర్తించుట. | ... | 96 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక (1వ శాసన సభ)

### (మొదటి సమావేశము - ఐదవ రోజు)

---

**శుక్రవారము, జూన్ 13, 2014**

---

**(సభ ఉ. గం. 10.00 ని.లకు ప్రారంభమైనది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

MR. SPEAKER: Discussion on Motion of thanks on Governor's Address.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట): అధ్యక్షా, తొలి తెలంగాణా అసెంబ్లీలో ఒక యువకుడిగా నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు తొలి తెలంగాణా స్పీకర్‌గా మీకు, డిప్యూటి స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయబోతుందో గవర్నర్ గారు తమ ప్రసంగంలో చెప్పారు. ప్రజలంతా హర్షించారు కాబట్టి గవర్నర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను ఒక విషయాన్ని స్పష్టం చేయదలచుకున్నాను. ఇక్కడ నాకంటే అనుభవం ఉన్న సభ్యులు చాలా మంది ఉన్నారు. ప్రజలందరూ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రజా సమస్యలపై చర్చించాలి, ప్రజల జీవితాలలో వెలుగు నింపాలని వారు అనుకుంటున్నారు. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ యువకులు 80 శాతం ఓట్లు వేశారని అప్రీషియేట్ చేస్తూ మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ గెలుపు పట్ల గౌరవనీయ జానారెడ్డి గారు కృతజ్ఞతలు చెప్పినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. మొదటి రోజు నుండీ అసెంబ్లీలో అనుమానాలు వ్యక్తపరుస్తూ మాట్లాడడం కొంచెం బాధాకరం. ఇక్కడున్నవారిలో చాలా మంది ఉద్యమం నేపథ్యం కలిగిన వారు. ఉద్యమాలలో పాల్గొన్నవారు. తెలంగాణా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో వచ్చిన వారు. మాకు మాట్లాడడానికి కొంత సమయం ఇచ్చినట్లయితే వారు ఆశించినట్లుగా గౌరవ ముఖ్యమంత్రి గారు రిప్లై ఇవ్వడం జరుగుతుంది. ప్రజలలో విశ్వాసం పెంచవలసిన అవసరం ఉంది. అరవై సంవత్సరాల సీమాంధ్ర పాలనలో అణచివేతకు గురయ్యాం. ఏ ఒక్క రోజూ తెలంగాణా బాగు గురించి, తెలంగాణా సమస్య గురించి మాట్లాడలేదు. ఈరోజు సీమాంధ్రకు సంబంధించిన ప్రజాప్రతినిధులు ఎవరూ ఈ సభలో లేకపోవడం ఆనందంగా ఉంది. తెలంగాణా రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం సలహాలు, సూచనలు

ఇచ్చి మనం ఆదర్శంగా నిలవాలని పెద్దలను కోరుతున్నాము. అదే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య గురించి మాట్లాడడం జరిగింది. ఈరోజు యువకులు, విద్యార్థులందరూ ఎంతో ఆశతో, అనుమానంతో ఉన్నారు. సంక్షేమానికి సంబంధించిన పోర్ట్‌ఫోలియోలు ముఖ్యమంత్రి గారి దగ్గరున్నాయని విమర్శలు చేస్తున్నారు. నిజంగా దీనిని అప్రిషియేట్ చేయవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు సంక్షేమ పథకాలను నూటికి నూరు శాతం అమలుపరచాలని ఆ శాఖలు తమ దగ్గరే పెట్టుకున్నారు. ఆ విధంగా చేస్తే తమ ప్రభుత్వం గొప్పగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయంతో ఉన్నారు. ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీల సంక్షేమానికి పెద్దలందరూ సహకరించవలసిన అవసరం ఉంది. రాబోయే అయిదు సంవత్సరాలలో ఎటువంటి ఎన్నికలు లేవు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సభా సమయాన్ని వృథా చేయకుండా చర్చల్లో పాల్గొనాలని కోరుతున్నాను. యువకులు నిస్వార్థంగా ఓట్లు వేశారని వారు కొనియాడడం జరిగింది. ఇక్కడ కూడా చాలా మంది యువకులున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా గురించి గవర్నర్ గారు ప్రసంగంలో పొందుపరచడంతో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు గర్వపడుతున్నారు. మహబూబ్‌నగర్ ఎత్తిపోతల పథకం అమలవుతుందని చాలా ఆశతో ఉన్నారు. అసాధ్యమనుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని సాధ్యం చేసినటువంటి మహానాయకుడు కేసీఆర్ గారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఖచ్చితంగా కేసీఆర్ గారు పూర్తి చేస్తారనే నమ్మకంతో, విశ్వాసంతో ప్రజలున్నారు. ఎటువంటి రాజకీయ అనుభవం లేకుండా, ఎటువంటి అనుభవం లేకుండా తెలంగాణా ఉద్యమంలో కేసీఆర్ గారు కీలక భూమిక పోషించి ముందుకు వెళ్లడం జరిగింది. అరవై సంవత్సరాల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడం కోసం ఎటువంటి త్యాగాలు చేశారో, ఎటువంటి పోరాటాలు చేశారో ప్రజలకు బాగా తెలుసు. ఇచ్చిన ప్రతి హామీనీ కేసీఆర్ గారు నెరవేరుస్తారనే విశ్వాసం మాకు ఉంది. ఆ విశ్వాసాన్ని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరుతున్నాను. ప్రతి ఒక్కరూ విశ్వాసాన్ని, నమ్మకాన్ని వ్యక్తపరచాలని కోరుతున్నాను. ఈరోజు నాకు చాలా గర్వంగా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లా నుండి ప్రజాప్రతినిధిగా ఎన్నికవడం, తొలి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నాను. మంత్రివర్గ విస్తరణ గురించి మాట్లాడారు. ఎవరు ఏవిధమైన సూచనలు ఇవ్వాలనుకున్నా సభా సమయాన్ని వృ థా చేయకుండా చక్కటి సలహాలు ఇవ్వొచ్చు. తొలి శాసనసభలో ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేని వాళ్లు, విద్యార్థులు సభలో కొలువుదీరడం జరిగింది కాబట్టి అన్ని వర్గాల వారికి తొలి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించాలని తెలియజేస్తూ మీకు, డిప్యూటి స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.జె. గీతారెడ్డి (జహీరాబాద్): అధ్యక్షా, ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మన ప్రజల ఆకాంక్ష మేరకు తొలి శాసనసభలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలా మంది మాట్లాడడం జరిగింది. నా వంతుగా కొన్ని విషయాలను నేను మాట్లాడాలని అనుకుంటున్నాను. దీనికి కారణమైన ఒక వ్యక్తి, ఒక మహిళ ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొంది. ఎన్నో అవమానాలకు గురయ్యింది. సీమాంధ్ర ప్రాంతంలో ఆమెని అనరాని మాటలు అన్నారు. ఆమెకి ఘోరీ కట్టి అవమానపరిచారు. అవన్నీ ఆమె సహించింది. ఢిల్లీలో ఎక్కువ సహకారం లేకపోయినా తెలంగాణా ప్రాంత ప్రజల ఆకాంక్షమేరకు ఇక్కడ బలిదానమైన యువతను దృష్టిలో పెట్టుకొని ఆమె తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం గురించి ఇక్కడ మాట్లాడకపోవడం కొంచెం ఇబ్బందిగా ఉంది. నాకు బాగా గుర్తు. అందరూ చూసే ఉంటారు. ఎలక్షన్ రిజల్ట్స్ వచ్చే ముందు కేసీఆర్ గారు, రాహుల్ గాంధీని, సోనియా గాంధీ గారిని సపోర్ట్ చేస్తామన్నారు. ఆమె మీద ఉన్న గౌరవంతో యావత్ కుటుంబాన్ని తీసుకెళ్లి ఢిల్లీలో ఆమెకి పరిచయం చేసి ఒక మంచి సాంప్రదాయాన్ని సృష్టిస్తూ ఆమెతో ఒక ఫ్యామిలీ ఫోటో తీసుకోవడం జరిగిదనే విషయాన్ని నేను ఒకసారి గుర్తుచేస్తున్నాను. అలాంటి ఆమె దీనికి కారకురాలు అని చెప్పి ఉంటే చాలా బాగుండేది. నిజంగా చూస్తే, వాళ్లుకూడా ఒప్పుకుంటారు. It is like an election pamphlet. వాళ్లమేనిఫెస్టోలో ఉంది. ఆదరాబాదరాగా గవర్నర్స్ అడ్రెస్‌ని తయారుచేసినట్లు ఉంది. సమయాభావం వల్లనేమో. May be by the next session, it will be much better. అమరవీరుల కుటుంబాల గురించి మాట్లాడుతున్నారు. ఇది అరవై సంవత్సరాల సుదీర్ఘ పోరాటం కాబట్టి అరవై సంవత్సరాల నుండి జరుగుతున్న ఈ పోరాటంలో చాలా మంది యువకులు చనిపోవడం జరిగింది. వారికి డబ్బు, ఇళ్లు, భూమి అవసరమైతే సేకరించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాంటి కుటుంబాలను అరవై సంవత్సరాల నుండి తీసుకోబోతున్నారా లేక దశాబ్దంన్నర నుండి తీసుకోబోతున్నారా అనే విషయంలో క్లారిటీ లేదు. దశాబ్దంన్నర కాకుండా అరవై సంవత్సరాల వెనుక జరుగుతున్నటువంటి బలిదానాలను గుర్తుపెట్టుకొని వారి కుటుంబాలకు సహాయసహకారాలు అందించాలని మా పార్టీ తరపున నేను కోరుతున్నాను. అది కాకుండా భూమి అంటున్నారు. ఎంత భూమి, ఎంత మందికి ఇస్తారో డీటెయిల్స్ ఇస్తే బాగుండేది. తరువాత సోషల్ వెల్ఫేర్. చాలా ముఖ్యమైన శాఖ అధ్యక్షా. బలహీన వర్గాలకు చెందవలసిన అంశం అధ్యక్షా. దానికి మేము యాభై కోట్ల రూపాయలు అయిదు సంవత్సరాలలో ఖర్చు పెడుతున్నామని చెప్పడం జరిగింది. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి చారిత్రాత్మక నిర్ణయం గురించి మాట్లాడక తప్పదు. ఎస్.సి, ఎస్.టిలకు

ఏమైనా చేశారు అంటే అది తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వమని, ఆ నిజాన్ని అందరూ ఒప్పుకోక తప్పదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావుచే అంతరాయం)

ఇది తెలంగాణా ప్రభుత్వం. తెలంగాణా సంస్కృతి గురించి తెలుసుకోవాలి. మహిళలు కొంత మంది మాట్లాడేటప్పుడు దయచేసి ఓపికగా వినాలి. అనవసరంగా మా జోలికి రాకుండా ఉంటే మంచిది. నేను constructive criticism చేస్తున్నాను. Criticismకి నేను ఇంకా రాలేదు. మేము ఒక కేబినెట్ సబ్‌కమిటీని వేశాము. దానికి డిప్యూటి సియం గారు అధ్యక్షత వహించారు. నేను ఒక సీనియర్ మెంబర్‌గా వ్యవహరించాను. ఈ సబ్‌కమిటీలో ఎస్.సి, ఎస్.టి మంత్రులతోబాటు ఆర్థిక మంత్రి గారు కూడా ఉన్నారు. మేము జిల్లాలన్నీ తిరిగి, ఎస్.సి, ఎస్.టి సమస్యలను క్రోడీకరించాము. హైదరాబాదులో కూర్చొని డ్రాఫ్ట్ చేయలేదు. ఆ డ్రాఫ్ట్‌ను మేము ఇక్కడ సబ్మిట్ చేసిన తరువాత 2012లో డ్రాఫ్ట్ బిల్ కూడా పాస్ అవడం జరిగింది.

10.20 ఉ. చరిత్రలో ఇది మొట్టమొదటిసారిగా జరిగింది. దీని వెనకున్న బ్యాక్‌గ్రౌండ్ కూడా కొంచెం చెప్పక తప్పదు. శ్రీమతి సోనియాగాంధీ గారు అప్పటి ప్రధాని మన్‌మోహన్‌సింగ్‌గారికి ఒక లేఖ రాసి ఎస్.సి, ఎస్.టి.లు ఇప్పటికి కూడా అట్టడుగుననే ఉన్నారు. సబ్-ప్లాన్ 75, 79లో ఇందిరాగాంధీ గారు ప్రవేశపెట్టిన తరువాత కూడా వారికి కేటాయించిన నిధులు మళ్లిపోతున్నాయి, కుళ్లిపోతున్నాయి, మురిగిపోతున్నాయని వాళ్లలోని ప్రతి ఒక్కరికీ every individual, every household, every colonyకి సమానంగా న్యాయం చేయాలి. వారికి కేటాయించిన నిధులు ఒక్క పైసా అటు, ఇటు పోకుండా నాన్-ల్యాప్సబుల్ పద్ధతిలో నాన్ డీవియేటబుల్ అనే రెండు అంశాలను పెట్టి ఒక ఘాటైన లేఖ ప్రధాన మంత్రి గారికి రాసిన తరువాత ఆ లేఖను పురస్కరించుకొని మా ఎస్.సి, ఎస్.టి.లకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి ముఖ్యమంత్రి గారి మీద ఒత్తిడి తీసుకొచ్చిన తరువాత బిల్లుకు నాంది పలికాం. దీనికి చట్టబద్ధత కూడా కల్పించాం. చట్టబద్ధత ఉన్నది కాబట్టి దానిని మీ ప్రభుత్వం కూడా ఫాలో అయితే మేం ప్రవేశపెట్టిన ఒక మంచి ఫౌండేషన్‌నే బలపర్చి ముందుకు తీసుకెళ్లాలని నేను తెలియపరుస్తున్నాను. దీనికి సంబంధించి ఇప్పటికే ఒక నోడల్ ఏజెన్సీ ఉన్నది. According to the Bill, Hi-tech body headed by the Chief Minister and all the concerned Minisrters అని ఉన్నది. I would like to make a mention here. Government is a continuous process. Parties may change, but Government is a continuous process. మా

ప్రభుత్వం చాలా మంచి స్కీములను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఎస్.సి, ఎస్.టి.లకు సంబంధించిన బిల్లుకు చట్టబద్ధత తెచ్చాం కాబట్టి మీరు దీనిని ఫాలో అయితే మీకు ప్రజలలో మంచి పేరు వస్తుందని తెలియపరుస్తున్నాను. సంబంధిత స్కీములను అమలు పరచడం మీ వంతుకి వచ్చింది. ఎందుకంటే బిల్లు అమలుచేసే సమయానికి తెలంగాణ ఉద్యమం తీవ్రతరం కావడం, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. కాబట్టి స్కీము అమలులో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవం. ఇది అమలుచేసే పద్ధతిని బట్టి మీకు ఎస్.సి, ఎస్.టి.ల మీద ఎంత ప్రేమ ఉందనేది తెలుస్తుంది.

మీ పార్టీ నవ సమాజంలో సోషల్ జస్టిస్ జరగాలని చెబుతున్న తరుణంలో ఈ బిల్లును తూ.చ తప్పకుండా అమలుచేస్తారని నేను భావిస్తున్నాను. అలాగే గిరిజనులకు విద్య, ఉద్యోగాలలో 12% రిజర్వేషన్ కల్పిస్తామంటున్నందున నేను దానిని స్వాగతిస్తున్నాను. అలాగే మైనారిటీలకు కూడా 12% రిజర్వేషన్‌లు కల్పిస్తామంటున్నారు. మా ప్రభుత్వం మైనారిటీలకు 5% రిజర్వేషన్‌లు కల్పిస్తామన్నప్పుడు దాని మీద చాలా దుమారం లేచి సుప్రీం కోర్టు వరకు వెళ్లగా సుప్రీం కోర్టు 5% నుంచి 4%కి తగ్గించిందనే విషయాన్ని గుర్తు చేస్తూ ఈరోజు ఆ 5% రిజర్వేషన్‌ను అమలుచేయడం సాధ్యమవుతుందా? అనవసరంగా వాళ్లకు ఆశలు రేపకండి. సాధ్యమైనవాటిని మాత్రమే చెబితే బాగుంటుంది.

పెన్షన్‌లకు సంబంధించి మీ ప్రభుత్వం రూ.1,000 నుంచి రూ.1,500లకు పెంచుతామని చెప్పడం జరిగింది. మీ పార్టీ మేనిఫెస్టోలో చాలా అంశాలను పెట్టారు. వాటన్నింటిని తూ.చ తప్పకుండా అమలుచేస్తామని నిన్న సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. నిజంగా అలాగే జరిగితే రాష్ట్రం చాలా బాగుంటుంది. పెన్షన్‌ల పెంపుదలను ఎప్పటి నుంచి అమలుచేస్తారో ఆ తేదీని ప్రకటిస్తే బాగుంటుంది.

గృహ నిర్మాణానికి సంబంధించి మా ప్రభుత్వం 2004లో అధికారంలోకి వచ్చినప్పుడే గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఒక మంచి ఆలోచనతో ముందుకెళ్లాం. శాచురేషన్ విధానంలో హౌసింగ్, రేషన్ కార్డ్స్, పెన్షన్స్ వంటి వాటన్నింటికి తీసుకొచ్చి రచ్చబండ కార్యక్రమం ద్వారా యాన్యువల్ మానిటరింగ్ కూడా జరుగుతుంది. I am speaking for the first time on this issue. I hope you will be little patient on this issue.

మిస్టర్ స్పీకర్: మేడమ్, ముఖ్యమంత్రి గారి రిప్లై తరువాత క్లారిఫికేషన్‌లు మాట్లాడండి.

డా. జె. గీతారెడ్డి: శ్యాచురేషన్ మోడ్‌లో సుమారు 25 లక్షల ఇండ్ల నిర్మాణం మా ప్రభుత్వం చేయించింది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రూ.3 లక్షలతో రెండు బెడ్‌రూంల ఇళ్లు

కట్టిస్తామంటున్నారు. ఇప్పటికే ఉన్న హౌస్‌కే ఇంకొక రెండు బెడ్‌రూంలు యాడ్ చేస్తారా, లేదంటే మళ్లీ కొత్తగా నిర్మాణం చేయిస్తారా, లేదంటే ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టాల్సినవి చాలా ఉన్నాయి కాబట్టి వాటికి నిధులు కేటాయిస్తారా అనే క్లారిఫికేషన్ కావాలి. దానితోబాటుగా అందరికీ సమానంగా ఇవ్వాలంటే దీని గురించి క్లారిటీ, మొడాలిటీ కావాలి.

ఎడ్యుకేషన్‌కు సంబంధించి కె.జి నుంచి పి.జి వరకు ఉచితంగా విద్య అన్నారు. దీంట్లో కూడా పెద్దగా క్లారిటీ లేదు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అంతే కాకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా క్లారిటీ లేదు. పిల్లలందరికీ ఉచిత విద్య అంటున్నారు అది ప్రభుత్వ పాఠశాలల్లోనా, లేదంటే ప్రైవేటు పాఠశాలల్లోనా అనేది కూడా చెప్పాలి.

మహిళలకు సంబంధించి గవర్నర్ గారి ప్రసంగంలో ఒక పేరా ఉన్నది కానీ దాంట్లో మహిళలకు ఏం చేస్తారనేది ఒక్క మాట కూడా లేదు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం బంగారు తల్లి, స్త్రీ నిధి, వడ్డీ లేని రుణాలు, అమ్మ హస్తం ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మధ్యాహ్న భోజనం కూడా అందించడం జరిగింది. ఇవన్నీ మంచి స్కీములు కాబట్టి మీ ప్రభుత్వం సంబంధిత స్కీముల పేర్లు మార్చుకుంటారా, లేదా? అవే స్కీములను అమలు చేస్తే బాగుంటుందని గుర్తుచేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి క్రాప్ లోన్స్ గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. రుణ మాఫీ కేవలం 2013-14లో తీసుకున్న పంట రుణాలకే పరిమితి పెట్టడం చాలా అన్యాయం. రైతు రుణాలకు సంబంధించి గోల్డ్ లోన్‌లు లేక ఇంకొక రకమైన లోన్‌లు మాఫీ కావని చెబుతున్నారు. మీ ప్రభుత్వం ఎటువంటి మాఫీలు చేసినా అన్‌కండీషనల్‌గా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఎన్నికలు పూర్తి కాగానే గౌరవ ముఖ్యమంత్రి గారు గజ్వేల్‌కి వెళ్లి రైతు రుణ మాఫీ విధివిధానాలను ప్రకటించగానే రాజకీయ పార్టీలు రైతులను ప్రేరేపించకుండానే వెంటనే రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. తెలంగాణలోని చాలా జిల్లాలలో పెద్దఎత్తున రైతు రుణ మాఫీ గురించి వ్యతిరేకత వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం మీ ప్రభుత్వానికి మంచిది కాదు. అందువల్ల తొందరపాటు ప్రకటనలు చేయకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే సంబంధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాల్సిన అవసరమున్నది.

ఇరిగేషన్‌కు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలు ఇరిగేట్ చేస్తామని చెప్పారు. అసలు ఆ విధంగా చేయడానికి నీటి వనరులున్నాయా? లక్ష ఎకరాల భూమి ఏ విధంగా ఇరిగేట్ చేస్తారు? తెలంగాణలో జలయజ్ఞం ద్వారా చేపట్టినవి చాలా పెండింగ్ ప్రాజెక్టులున్నాయి, వాటిని వేగవంతం చేస్తే నిజంగా తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే అవకాశం మీకు ఉంటుంది. కొత్తస్కీముల గురించి తరువాత మీరు ఆలోచన చేయగల్గుతారు. మీ ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు ప్రాజెక్టులు తెస్తామంటున్నది. అది మంచి ఆలోచన అయినప్పటికీ సెంట్రల్ వాటర్ కమీషన్ నుంచి ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి పర్మిషన్ ఉన్నదా? నీటి లభ్యత ఉన్నదా వంటివన్నీ ఆలోచించారా?

ఎస్.సి, ఎస్.టి.ల గురించి ఇందిర జలప్రభ అనే మంచి స్కీమును మా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీడు భూములను కూడా సస్యశ్యామలం చేస్తూ ఎస్.సి, ఎస్.టి.లకు చెందిన పది లక్షల ఎకరాలలో ఈ పథకం అమలుచేయాలని సారవంతమైన భూమిని చేయాలనే ఉద్దేశంతో అమలుచేస్తున్నందున దానిని మీ ప్రభుత్వం విస్మరించొద్దని కోరుతున్నాను. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు తప్పనిసరిగా జాతీయ హోదా కావాలని కోరేందుకు ప్రతిపక్షపార్టీల సభ్యులను కూడా ఢిల్లీకి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

నాకొక రూమర్ వినిపిస్తున్నది. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును కుదించి రంగారెడ్డి, మెదక్ జిల్లాలు లేకుండా చేస్తున్నారని వింటున్నాను, నిజంగా అలా జరిగితే చాలా ఘోర ప్రమాదమే అవుతుంది కాబట్టి ప్రాజెక్టును కుదించకుండా రంగారెడ్డి, మెదక్ జిల్లాలు కూడా ఉంచాలని కోరుతున్నాను. మెదక్ జిల్లాలో మొత్తం మైనర్ ఇరిగేషనే. పెద్దగా నీటి వనరులు మాకేమీ లేవు. మా జిల్లా ప్రజలు వానదేవుడిపై ఆధారపడి వ్యవసాయం చేసుకునేవారం కాబట్టి మాకు గొలుసు చెరువులు చాలా ఉన్నాయి కనుక వాటిని స్ట్రెంగ్తెన్ చేస్తూ ఇంకా కొత్తవి కూడా ఏర్పాటుచేయాలి. ముఖ్యంగా దీని మీద ఫోకస్ చేయాలి. Minister for Irrigation happens to be from Medak District. కాబట్టి వారు దీని మీద తప్పనిసరిగా దృష్టి సారించాలని కోరుకుంటున్నాను.

పవర్ ప్రాజెక్టుల గురించి చెప్పాలంటే ఈరోజు నేను శాసనసభకు వస్తుంటే నాకొక ఈ-మెయిల్ వచ్చింది. దాని కాపీ మీకు కూడా చూపిస్తాను. తెలంగాణ ప్రాంతంలో ఉండే ఇండస్ట్రియలిస్టులు ఇండస్ట్రీలకు అప్పుడే పవర్ కట్‌లు మొదలయ్యాయని బెంబేలెత్తుతున్నారు.

ఇండస్ట్రీలకు పవర్ కట్‌లు ఉంటే మేమంతా ఆంధ్రప్రదేశ్‌కి షిఫ్ట్ అవ్వాల్సి వస్తుంది కాబట్టి ఇండస్ట్రీలకు ఇరువైనాలుగు గంటల పవర్ సప్లై ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారనే విషయాన్ని మీ ద్వారా అధికారపక్ష సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు వరకు మనకు ఆరు మిలియన్ యూనిట్ల డెఫిసిట్ ఉన్నది. ఉన్న డెఫిషిట్‌ని తొందరగా పూడ్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, లేదంటే సమస్యలొస్తాయి. భూపాల్‌పల్లి, సింగరేణి, రామగుండం, సత్తుపల్లిలో మా ప్రభుత్వం మొదలుపెట్టిన పవర్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను. వీటి ద్వారా 5,400 మెగావాట్ల పవర్ వచ్చే అవకాశమున్నది. అంతే కాకుండా షార్ట్ టర్మ్ ప్రాజెక్టులను తీసుకొని, సోలార్ విద్యుదుత్పాదతనను బాగా ఎంకరేజ్ చేయమని నేను కోరుకుంటున్నాను. సోలార్ ఎనర్జీ ద్వారా మనకు ఎప్పుడూ వెలుగు ఉంటుంది. Already, we got Solar policy. దానిని మీరు చదివి బాగా ఇంప్రూవ్ చేసినచో తప్పనిసరిగా సోలార్ ఎనర్జీని మూడు, నాలుగు మాసాలలో మొదలుపెట్టవచ్చు. So, please I request the Government to go forward for more solar energies. మూడు సంవత్సరాలు నిరంతర విద్యుత్ కోసం వేచి ఉండాలంటే చాలా సమస్యలొస్తాయి.

పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. పేదవాడైనా, పెద్దవాడైనా అందరికీ ఆరోగ్యం అవసరం కాబట్టి దీని మీద ఎక్కువ దృష్టి సారించాలి. కొత్త మెడికల్ కాలేజీలు తెస్తామంటున్నారు. ఇప్పటికే 700 మెడికల్ సీట్లను తగ్గిస్తున్న పరిస్థితులలో ఉన్న వాటిని స్ట్రెంగ్తెన్ చేసి వాటికి ఆధునిక పరికరాలను అమర్చాలని కోరుతున్నాను. మీరు 104, 108 గురించి మెన్షన్ చేశారు కానీ ఆరోగ్యశ్రీ గురించి ఒక్క మాట కూడా మెన్షన్ చేయలేదు. ఆరోగ్యశ్రీలో పేదవాడికి కూడా కార్పోరేట్ వైద్యం అందే అవకాశం ఉండేది. మా ప్రభుత్వం రూ.2 లక్షల వరకు కూడా ఖర్చు పెట్టింది. 900 treatments are covered under this Arogyasree. ఇది క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్, ఈ పద్ధతి దేశంలోనే మొట్టమొదట మన రాష్ట్రంలో ప్రవేశపెట్టబడింది కాబట్టి ఈ విషయంలో మరోసారి ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ మేడమ్, తొందరగా కంక్లూడ్ చేయండి.

డా. జె. గీతారెడ్డి అధ్యక్షా, తొందరగానే కంక్లూడ్ చేస్తాను. ఇండస్ట్రీలకు సంబంధించి మంచి పాలసీ తీసుకొస్తున్నామంటున్నారు. I am very happy. కానీ మీరు తెచ్చినటువంటి పాలసీ ఆల్‌రెడీ ఉన్నది. దాని వలన ఎక్కడో ఏదో స్థానంలో ఉన్న మన రాష్ట్రం 2, 3 స్థానాలలోనికి

వచ్చింది. అంత తొందరగా రాష్ట్రం మంచి స్టేజీకి వచ్చింది. అందరు కూడా వరల్డ్ క్లాస్ పాలసీ అని చెప్పడం జరిగింది. అందరికంటే బెస్ట్ ఇన్‌సెంటివ్స్ అని చెప్పడం జరిగింది. Clearance also is very fast అని వరల్డ్ బ్యాంకు కూడా కితాబునివ్వడం జరిగింది. అలాగే సింగిల్ విండో సిస్టం ఇప్పటికే అమలులో ఉన్నది. మన రాష్ట్రంలోనే గడచిన అయిదు సంవత్సరాల నుంచి సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టం ఉన్నది.

చిన్నతరహా, పెద్దతరహా పరిశ్రమలు, మైక్రో ఇండస్ట్రీలున్నాయి. ఎక్కువగా ఉద్యోగావకాశాలు వచ్చేది చిన్న తరహా పరిశ్రమలలోనే కాబట్టి SMEs ను మన తెలంగాణలో ఎక్కువగా ఎంకరేజ్ చేసి మంచి ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలి. ఇవన్నీ ఒక్క హైదరాబాదు, మెదక్, రంగారెడ్డి జిల్లాల చుట్టూ కాకుండా ప్రతి ఒక్క జిల్లాలో ఈ క్లస్టర్ కాన్సెప్ట్‌ను తీసుకురావాలి. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా సహాయాన్నందిస్తుంది.

ఐటిఐఆర్ గురించి మెన్షన్ చేశారు. National Investment Manufacturing Zone ఇది మన దేశంలోనే ఎనిమిది రాష్ట్రాలకిస్తే మన రాష్ట్రంలోని మెదక్ జిల్లా జహీరాబాద్‌కు ఒకటి వచ్చింది. అప్పుడున్న ముఖ్యమంత్రి గారు వారి సొంత జిల్లా చిత్తూరుకు ఒకటి కేటాయించుకుంటే మన తెలంగాణకు చెందిన జహీరాబాద్‌కు ఒకటి కేటాయించబడింది. ఈ సెంట్రల్ పాలసీ చాలా మంచిది. చాలావరకు దీని గురించి ప్రాసెస్ పూర్తి అయింది. ఇన్ ప్రిన్సిపుల్ అప్రూవల్ వచ్చింది. ఫార్మల్ అప్రూవల్ కూడా వస్తుంది. Land has already been identified. మీ ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే సంబంధిత ప్రాసెస్ తొందరగా పూర్తి చేసుకుంటే కేంద్ర ప్రభుత్వ ఫండింగ్ కూడా ఉంటుంది. దీంట్లో మూడు లక్షల మందికి ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశముంటుంది. మల్టీ నేషనల్ కంపెనీలు కూడా వచ్చే అవకాశముంటుంది. అంతే కాకుండా ఎంప్లాయ్‌మెంటు గురించి మీ ప్రభుత్వం చాలా చెబుతున్నది కాబట్టి ఎంప్లాయ్‌మెంటుకు పెద్ద పీట వేయాలి. ఎంతో మంది యువత టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వస్తే వారికి నౌకరీలొస్తాయని చెప్పుకున్నారు కాబట్టి తప్పనిసరిగా వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా మంచి మంచి స్కీములు పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారూ.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్) అధ్యక్షా, మొన్న గవర్నర్ గారు ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో అనేకమైన అంశాలను పొందుపర్చడం జరిగింది.

ఇప్పుడు సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉంటే బాగుండేది. తెలంగాణ ప్రజలకు స్వయంపాలన కావాలి, ఆత్మ గౌరవం కావాలి, మా రాష్ట్రాన్ని మేమే పరిపాలించుకోవాలి, ఉద్యోగాలు, నీళ్లు, నిధులు, అనేకమైన అంశాల విషయంలో మాకు జరిగిన అన్యాయానికి తప్పనిసరిగా మాకు స్వయంపాలన కావాలనే నినాదంతోనే 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన విషయం మనకందరికీ తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలలో, వితంతువులలో, యావత్ తెలంగాణ ప్రజానీకంలో చాలా ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్న విషయం మనకందరికీ తెలుసు. ఇందులో ఒక్క టి.ఆర్.ఎస్. పార్టీ అని కాకుండా అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులం అనేకమైన అంశాలలో వారికి ఆశలు కల్పించిన విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ప్రధానంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైనే ఉంటుంది. కాంగ్రెస్, టి.ఆర్.ఎస్ రెండు ప్రధాన పార్టీల పోటీలో ప్రజలు టి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన చాలామంది శాసనసభ్యులు మొట్టమొదటిసారి గెలిచి ఈ శాసనసభకు రావడం చాలా ముఖ్యమైన ఘట్టం. మాకున్నటువంటి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని సూచనలు, సలహాలు చేయదల్చాను. నాకు తెలిసి మన గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు గతంలో కేబినెట్ మంత్రిగా, ఉప సభాపతిగా ముప్పై సంవత్సరాల సుధీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్నవారన్న సంగతి మనకందరికీ తెలిసిందే.

**10.40 ఉ.** కొత్తగా మంత్రులు వచ్చారు. నేను వారికి కూడా రిక్వెస్ట్ చేసేదేమనగా, నేను చెప్పిన విషయాలను వెంటనే అమలు చేయాలనే విషయాన్ని నేను చెప్పడంలేదు. ఇంతకు మునుపే సభ్యులు బాలరాజు గారు చెప్పినవిధంగా మేము ప్రభుత్వానికి సూచనలు చేసేందుకు మరియు సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. కానీ ప్రధానమైన అంశాలకు సంబంధించి అవి టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉన్నాయా అంటూ వేచిచూడకుండా అవి కార్యరూపం దాల్చే విధంగా ప్రభుత్వం ఉండాలని ఆశిస్తున్నాను. అదేవిధంగా అందుకు కావల్సిన సమయాన్ని కూడా నిర్దేశించుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు నిన్న సభలో చెప్పినట్లుగానే రైతులకు రుణమాఫీలు వీలైనంత త్వరగా అమలు చేయాల్సిందిగా నేను కోరుకుంటున్నాను. అదే విధంగా వందలాది మంది యువత ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ పోరాటంలో బలిదానాలు చేసుకోవడం జరిగింది. అందుకుగాను ప్రభుత్వం ఆయా కుటుంబాలలో అవసరమైన వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తామని, అవసరమైన వారికి ఇళ్లు నిర్మిస్తాం అంటున్నారు. అవసరమైన వారికే కాకుండా అందరికీ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ క్రమంలోనే అందుకు తగిన సమయాన్ని నిర్దేశించుకోవాల్సిందిగా కోరుతున్నాను.

గౌరవ సభ్యులు గీతారెడ్డిగారు చెప్పిన విధంగా ఇది గత 14 సంవత్సరాలుగానే కాకుండా అంతకు మునుపు నుండి ప్రత్యేక తెలంగాణఏర్పాటుకై జరిగిన పోరాటం కనుక గడచిన 14 సంవత్సరాలనుండే కాకుండా అంతకు మునుపు కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై అమరులైన వారి కుటుంబాలను కూడా ఆదుకోవాలని నేను కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు అవినీతి విషయమై చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. వారితోపాటు మంత్రులందరికి రెక్వెస్ట్ చేసేదేమనగా ప్రధానమైన కొన్ని అంశాలలో భాగంగా ఏదైతే హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ విభాగంలో విపరీతమైన అవినీతి ఉందన్నమాట నూటికి నూరు శాతం నిజమని తెలియపరుస్తున్నాను. హైదరాబాద్ నివాసితులకు మంజీరా నదీ జలాల సరఫరా మరియు పెరిగిన జనాభా దృష్ట్యా కృష్ణా వాటర్ సరఫరా చేయాలని గత ప్రభుత్వాలు చెప్పినప్పటికీ తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అప్పటి సమైక్యాంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కృష్ణా నదీజలాలు జంటనగరాలకు సరఫరా చేసే విషయమై మొదటి దశ, రెండవ దశగా నిర్ధారిస్తూ కృష్ణానదీ జలాలను తీసుకువచ్చే పనులు ఆనాడే ప్రారంభించి 13 నెలలు కాలంలోనే తీసుకురావడం జరిగింది. అప్పటి ప్రభుత్వంలో నేను కూడా మంత్రిగా పనిచేయడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు మూడవ దశలో నదీజలాలు తరలింపు మరియు గోదావరి జలాలు వాడకం విషయంలో గతంలో పనిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయలేకపోయింది. ఈ సందర్భంగా గౌరవ ఆర్థిక మంత్రిగారికి మనవి చేసేదేమనగా ఈ క్రమంలో సుమారు రూ.300కోట్లు చేతులు మారినట్లు తెలియజేసుకుంటున్నాను. ఆనాటి ముఖ్యమంత్రి తమ్ముడు, అంతకు మునుపున్న కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారునిగా పనిచేసిన ఇద్దరు వ్యక్తుల ద్వారా అప్పటి ప్రభుత్వ సలహాదారుని బంధువుకు పనుల తాలూకా సొమ్ము ముట్టింది. ఈ విషయమై నేను అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇందుకుగాను ఇప్పటికే సదరు విషయమై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకొంటే సరే, లేదా నేను ఈ విషయమై న్యాయాస్థానాన్ని ఆశ్రయించడానికి వెనుకాడనని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. ఇది ప్రధానమైన అంశంగా భావించాలి. కాబట్టి ఈ ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యాన్ని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. రెండో విషయమేమనగా జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాల్సిందిగా కోరుతున్నాను. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ, మరియు బీసీల కోసం సంక్షేమానికి రూ.50,000కోట్లు వెచ్చిస్తున్నట్లు ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో చెప్పి ఉన్నారు, అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. కానీ ఆ సొమ్మును ఏయే విభాగానికి ఎంతకాలానికి, ఎంతెంత కేటాయిస్తారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. మొత్తం రాష్ట్ర జనాభాలో ఎనభై శాతం వరకున్న ఈ జనాభా కూడా అందరితో సమానంగా ఎదగాలని కోరుకుంటున్నాను.

దివంగత నేత శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆనాడు ముఖ్యమంత్రి అయిన తరువాత పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి, ఆ స్థానంలో మండల వ్యవస్థను తీసుకొచ్చారు. ముఖ్యంగా బడుగు, బలహీన, హరిజన, గిరిజన వర్గాలను ముందుకు తీసుకొచ్చేందుకు అనేక కార్యాచరణ ప్రణాళికలతో పనిచేసిన విషయం మీకందరకూ తెలుసు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించిన మన ప్రజలకు మంచి పనులు చేపట్టినట్లైతే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాం అనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు కల్పించడం, మరియు తాండాలను పంచాయితీలుగా ఏర్పాటు చేస్తామనడం చాలా సంతోషం. వీలైనంత త్వరగా అమలు చేయాలని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా వారి కోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు, అదికూడా చేస్తే సంతోషిస్తాం. బీసీ సంక్షేమానికి సుమారు రూ.25000కోట్లు వెచ్చిస్తామంటున్నారు. గత ప్రభుత్వాలు మాదిరిగా కాకుండా ఇందుకు ప్రత్యేకించి ఒక కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మరియు విశ్వ విద్యాలయాలలో చాలా మంది చదువుకున్న నిరుద్యోగులు ప్రత్యేక తెలంగాణ ప్రభుత్వం ఏర్పడింది మనందరికి ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్నారు. వారందరి ఆశలను వమ్ము చేయకుండా ప్రతి జిల్లాలో ఉపాధి కల్పనా శిక్షణా కార్యాలయాల్లో నమోదై ఉన్న వారి వివరాలను సేకరించి వారందరికి ఉద్యోగావకాశాలను కల్పించే ప్రక్రియను చేపట్టాలని కోరుకుంటున్నాను. పారిశ్రామిక ఉపాధి మరియు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. మైనారిటీలకు కల్పించిన రిజర్వేషన్ విషయంలో గతంలో వారు కోర్టును ఆశ్రయించడం జరిగింది, మైనారిటీలకు వారితో అనుబంధంగా ఉన్నటువంటి ముస్లిం, క్రిష్టియన్ మైనారిటీలతో కలిపి ప్రస్తుత ప్రభుత్వం కల్పించబోతున్న రిజర్వేషన్ విధానంపై కూడా స్పష్టత ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు హైదరాబాదు నివాసితులైన ముస్లిం మైనారిటీ కుటుంబాలు ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్న పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ విషయంలో అటువంటి వారందరి సంక్షేమానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా వికలాంగులు, వృద్ధులుకు ప్రభుత్వం నుండి అందించే పింఛన్ విషయంలో పెంచిన పింఛను మొత్తాలను అర్హులైన కొత్త వారికి ఇస్తున్నారా లేదా ఇప్పటికే పింఛను పొందుతున్న వారికి ఇస్తారా అనే విషయమై రెవెన్యూ మంత్రిగారు వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అంతేకాక, పింఛను దార్లుకు మండల కార్యాలయాల్లో వారు నెల పింఛను మొత్తాన్ని

పొందేందుకు కచ్చితమైన తేదీలు ఖరారు చేసే విధంగాను, ఆ విధంగా అమలు చేయాల్సిందిగాను, పింఛనుదార్లు పలుమార్లు మండల కార్యాలయాలు పింఛను కొరకు తిరగకుండా నిర్దేశిత తేదీలను సూచించాల్సిందిగా కోరుతున్నాను.

ఎడ్యుకేషన్ అనేది కేజీ నుండి పీజీ వరకు చాలా ప్రాముఖ్యత సంతరించుకున్నదే. చదువుపై తెలంగాణ జిల్లాలలో ఇప్పుడిప్పుడే అవేర్‌నెస్ వస్తోంది. నిజంగా మన తెలంగాణ జిల్లాల్లో నిరక్షరాశ్యతను అధిగమించి ఉంటే మన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఇన్ని సంవత్సరాలు పోరాటం చేయాల్సి వచ్చి ఉండేది కాదు. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తామన్నారు కాబట్టి ఆవిషయంలో ఎప్పటినుండి అందిస్తారో స్పష్టత ఉండాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం విషయంలో జర్నలిస్ట్‌లు, న్యాయవాదులకు కార్పస్ ఫండ్ కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నందున అవి ఎప్పటినుండి అమలు చేస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. మొత్తం జనాభాలో యాభై శాతం ఉన్నటువంటి మహిళలకు భద్రత, ఉపాధి మరియు శిక్షణా, రిజర్వేషన్ విషయంలో స్పష్టత ఉండాలని కోరుకుంటున్నాను. హైదరాబాదులో మన వారితోపాటు, వివిధ ప్రాంతాలు, రాష్ట్రాలు దేశాలు నుండి వచ్చి నివశిస్తున్నారు వారందరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి (నాగార్జునసాగర్) అధ్యక్షా, గత 60 సంవత్సరాల స్వప్నం నెరవేరి 29వ రాష్ట్రంగా తెలంగాణరాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వంగా టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటై తొలి ముఖ్యమంత్రిగా శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు ఎన్నిక అయ్యారు.

11.00 ఉ. కేసీఆర్ గారు తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషం. అందుకు ఆయనకు శుభాకాంక్షలు. అధ్యక్షా, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైనటువంటి ఈ తెలంగాణ రాష్ట్రసాకారం ఎలా జరిగిందో మనందరికీ తెలుసు. కేవలం ఒకరి ద్వారా కాదు, అనేక పార్టీల ఉద్యమాలు, ప్రజా సంఘాలు, మీడియా మిత్రుల అనేక మంది ప్రజల ఘన విజయం. ఈ ఘన విజయాన్ని సాధించినటువంటి అనేక మందికి ఈ తొలి శాసన సభా సమావేశాల సందర్భంగా అభివందనాలు. ముఖ్యంగా, తెలంగాణ జె.ఎ.సి., ప్రజా సంఘాలు, మీడియా, విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాల పాత్రను మరచిపోరాదని, అది నేను ఒక బాధ్యతగా భావిస్తున్నాను. ఇదేకాక ఈ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ గారి పాత్ర చరిత్రాత్మకమైనది. ఈ చారిత్రక నిర్ణయంలో

చారిత్రక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గీతారెడ్డి గారు కొన్ని విషయాలు వివరాలతో సహా వివరించారు, ఇంకా మిత్రులు కూడా వివరించారు. సోనియా గాంధీ గారికి నా కృతజ్ఞతలు. యుపిఏ ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలు.

మనమందరం గుర్తు చేసుకోవలసిన విషయం అన్ని పక్షాల ప్రజలు, జనులు ఒకరికొకరు పరస్పరం కలసికట్టుగా 60 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరాలని తీవ్రంగా కృషి చేసిన మాట వాస్తవం. ఇది కాదనరాని సత్యం. ఇది అందరికీ తెలిసిన విషయం. ఈరోజు తెలంగాణ ఆవిర్భావ సందర్భంలో అనునిత్యం వివిధ రకాలుగా ఆరాటపడిన వాళ్లు, పోరాటం చేసిన వాళ్లు, కృషి చేసిన వాళ్లు అందు కొరకు తపన పడిన వారందరినీ స్మరించుకోవడమే కాదు, అందరి పాత్రను గుర్తు చేసుకోవాలి. ఈ సందర్భంలో అధికార, విపక్షసభ్యులందరూ పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ఏ ఒక్కరో సాధించిన విజయం కాదు, అన్ని పార్టీలు సాధించిన విజయం. అన్ని పార్టీల పాత్ర ఉంది. అయితే టిఆర్ఎస్ పార్టీకి అగ్రభాగంలో ఉండటానికి అవకాశం వచ్చింది. అంతేకానీ అంత మాత్రం చేత నవ నిర్మాణాన్ని పూర్తి చేయడం మీ ఒక్కరి సొత్తేనని అనుకోవడం సబబు కాదు. ఈ సభలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రూపంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొరకు కృషి చేసారు. తెలంగాణ ఆవిర్భావ సందర్భంలో అనేక ప్రచారాలు, అనేక వాగ్దానాలు చేసారు. తెలంగాణ నిర్మాణమవుతోందని, ఉద్యోగాలు వస్తాయని అనేక మంది యువకులు భావిస్తున్నారు. మొత్తం తెలంగాణ ప్రాంతంలో ఉన్న సకల జనుల సమగ్రాభివృద్ధి జరుగుతుందని అనేక మంది యువకుల జీవితాలు పూర్తిగా మారిపోతాయని నమ్మారు. అందుకే తెలంగాణ కొరకు జైకొట్టారు. వాళ్లఆలోచనలు, ఆకాంక్షలు తీరనప్పుడు అశాంతి చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. తీవ్రమైన అసంతృప్తి వచ్చే అవకాశం ఉంటుంది. అప్పుడు తెలంగాణ ప్రజలు ఎదురు తిరిగే పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత తెలంగాణ నిర్మాణం చేస్తామని, తెలంగాణ రాష్ట్రం కావాలని ఈ సభ యావత్తూ ప్రయత్నం చేసింది.

తెలంగాణ రాష్ట్రంలో అశాంతి తలెత్తకుండా, అసంతృప్తి చెలరేగకుండా, ఎటువంటి విద్వేషాలు చెలరేగకుండా ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి చేసి, ఆశిస్తున్న లక్ష్యాలకు చేర్చడం ప్రధానంగా మీపైన ఉన్నది, మా పైన ఉన్నదని మీ అందరికీ మనవి చేస్తున్నాను. మనమందరం ఆ ప్రయత్నంలో ఉన్నామా లేదా అన్నది ఆత్మ విమర్శ చేసుకోవాలి. తెలంగాణ సాధించడం కొరకు పరస్పరం ఏ విధంగా కృషి చేశామో అదే విధంగా పరస్పరం అవగాహనతో

అభివృద్ధిని అందించడానికి ఆ ఫలితాలు ప్రజలకు చేరడానికి, ఈ చారిత్రక సత్యాన్ని రుజువు చేయడానికి, నిజం చేయడానికి మనం కృషి చేయాల్సిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం నుంచి మీ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. మీతోపాటు విపక్షాల పైనే కాదు, కాంగ్రెస్ పక్షాన అధిక బాధ్యత ఉంది. మేమందరం కోరిన మీదట తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ, యుపిఏ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చగలిగాము. కేవలం రాష్ట్రం సాధించడమే కాదు, అభివృద్ధి సాధించవలసిన బాధ్యత కూడా మా పైన ఉందని మరచిపోరాదు. ఆవేశంతో సభ్యులు కొన్ని విషయాలు చెప్పవచ్చు. కానీ మేము ఒక్కటే కోరుతున్నాం. ఆశించిన లక్ష్యం వైపు పోవాలని మాత్రమే మిమ్మల్ని అభ్యర్థించడమే కాదు, డిమాండ్ కూడా చేస్తున్నాము. దీని కొరకు స్పష్టతతో కూడిన కాల పరిమితితో ప్రణాళికను తయారు చేసి మా ముందుంచాల్సిన బాధ్యత ఉంది. ఆ విషయాలను కూడా గవర్నర్ గారి ప్రసంగంలోనే జోడించి వుంటే బాగుండేది. కానీ సమయం తక్కువున్నందు సభ వెంటనే ఏర్పాటు అయినందున అన్నీ వివరాలతో కూడిన ప్రణాళిక అధ్యయనం చేసి, అవగాహనతో అందించడం కష్టమని మాకున్నటు వంటి రాజకీయ అనుభవం ద్వారా తెలుసు. కానీ ఇప్పుడే మిమ్మల్ని నిలదీయాలని గానీ లేక ఇప్పుడే పూర్తి చేయాలని గానీ మా అభిమతం కాదు. కానీ ఏదైనా ఒక సభ్యుడు ఆవేశంతోనో, ఆవేదనతోనో వాళ్లకున్న పరిమితమైన జ్ఞానంతో త్వరగా పనులు ప్రారంభించాలనీ, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటూ ఉండవచ్చు. మీ మేనిఫెస్టోలో ఉన్న అంశాలు త్వరగా నెరవేర్చాలని కోరుకుంటుండ వచ్చు. మీరు తగిన సమయం తీసుకుని, తగిన ప్రణాళిక ద్వారా వివిధ అంశాలను మీరు సభకు తెలియపరచాలి. ఈ సభద్వారా ప్రజలకు తెలియచేయాల్సిన అవసరాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.

అన్నీ పార్టీలు తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్దతిచ్చాయి. అందుకే మనందరి ధ్యేయం నవ తెలంగాణా నిర్మాణం. ప్రజలు ఈ బాధ్యత తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ మీద పెట్టినప్పటికీ మనమందరం కలిసి ఈ నిర్మాణం చేయాలని కోరుకుంటున్నాం. నేను ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొరకు మీరు యుపిఏ ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలి. కనీసం గవర్నర్‌గారి ప్రసంగ పాఠంలో యుపిఏ ప్రభుత్వానికి కనీసం కృతజ్ఞతలు చెప్పి, తెలంగాణ విశాల సంస్కృతికి అద్దం పట్టే విధంగా ఉండాల్సిన అవసరం ఉండేదని నేను భావిస్తున్నాను. ఇప్పుడైనా సరే మీ ప్రసంగంలో యుపిఏ ప్రభుత్వానికి అందుకు కృషి చేసిన సోనియా

గాంధీ గారికి కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరముంది. అది సంస్కారానికి సంకేతమని నేను భావిస్తున్నాను. అనేక వివరాలు మీ మేనిఫెస్టోలోనే ఉన్నాయి. నేను అవన్నీ చెప్పనవసరం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే మేనిఫెస్టో పొలిటికల్ ఎజెండా అయినప్పటికీ ప్రజలు నమ్మారు. ఆ అంశాలు అవసరమని నేను కూడా భావిస్తున్నాను. అందుచేత సాధ్యమైనంత వరకూ మీరు వాటన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజలకు అందించి నవ తెలంగాణ నిర్మాణానికి నాంది పలకమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకు మా పార్టీతో సహా విపక్షాలు అన్ని విధాలుగా మీకు సహకారం అందిస్తాయని ఆశిస్తున్నాను.

నేను అనేక విషయాలు చెప్పాలనుకున్నా సమయం తక్కువ ఉంది. ఒకటి రెండు అంశాలను నేను గుర్తు చేస్తాను. గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించిన డాక్యుమెంటు ఏదెతై ఉందో that is, legal constitutional significance document. కానీ మీ పొలిటికల్ ఎజెండాలో అనేక అంశాలు ఉండవచ్చు. కానీ అందులో కొన్ని గవర్నర్ ప్రసంగం తాలూకు డాక్యుమెంటులో పొందుపరచ లేదు. అంటే వాటిని వదిలి పెట్టదలచుకున్నారా, లేదా మరచిపోయారా? ఏదేమైనప్పటికీ ఏదెతై కానిస్టిట్యూషనల్ డాక్యుమెంటులో వివరించిన అంశాలున్నాయో వాటిని అమలు చేసే విషయానికి సంబంధించి స్పష్టత లేదు, కాల పరిమితి లేదు. అనేక చిక్కులున్నాయి. అందుకు ఒకటి రెండు ఉదాహరణలు చెప్పి నేను ముగిస్తాను.

12 శాతం మైనార్టీ రిజర్వేషన్, 12 శాతం గిరిజన రిజర్వేషన్ ఏదెతై ఉందో ఆ విషయంలో 12 శాతం మైనారిటీ రిజర్వేషన్‌తో కలిపి మొత్తం రిజర్వేషన్ 50 శాతం దాటకూడదని సుప్రీం కోర్టు సమీక్ష ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఏదెతై 5 శాతం రిజర్వేషన్‌ను మైనారిటీల కొరకు కేటాయించిందో అది కూడా 50 శాతం మించుతుందని, 4 శాతానికి తగ్గించుకోమన్నారు. అప్పుడు 4 శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అయినప్పటికీ మైనారిటీల్లో అన్ని కులాలు రాలేదు, ఒక్కటే కులం వచ్చింది, ఒక్క మతానికి ఇవ్వకూడదని అనేక రకాల చిక్కులతో కోర్టు కొట్టేసింది. సుప్రీం కోర్టులో స్టేతో కంటిన్యూ అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మీరు మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఏ విధంగా ఇస్తారో స్పష్టం చేయాలి. అడ్వకేట్ జనరల్‌తో క్లారిఫికేషన్ ఇప్పిస్తారా, లేదా న్యాయ నిపుణులతో మీరు చర్చించి అధ్యయనం చేశారా తెలియచేయ లేదు. మీరు న్యాయ నిపుణులతో అధ్యయనం చేయించి ఆ పేపర్‌ను సభ ముందు ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉంది.

గిరిజన రిజర్వేషన్‌కు 12 శాతమని చెప్పారు. అది కలిపి 50 శాతం రిజర్వేషన్ మించిపోతే ఇంతకు ముందే 25 శాతం ఉన్న బీసీలకు అదనంగా ఇవ్వమని కోరుతుంటే 4

శాతం మైనారిటీలతో కలిపి 29 శాతానికి పెంచితే 50 శాతం అయిపోయింది. ఇప్పుడు మరలా పెంచితే మా రిజర్వేషన్ పోతుందేమోనని బీసీలు ఆందోళనలో ఉన్నారు. ఆదుర్దాగా ఉన్నారు. అందుచేత బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ ఎట్టి పరిస్థితుల్లో తగ్గదనే హామీ ఇస్తూనే ఈ రిజర్వేషన్ విషయం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అంతే కాదు గిరిజన పాపులేషన్ విడిపోయిన తెలంగాణాకు 9 లేదా 10 శాతం కావచ్చు. కానీ పాపులేషన్ కంటే ఎక్కువ అంటే 12 శాతం రిజర్వేషన్ ఇస్తారా? ఒకవేళ ఇంకా కొంత మందిని కాయిత లంబాడీ లేదా కోయ లాంటి కొంత మందిని కలుపుతామన్నారు. ఈ విషయాలన్నింటిలో స్పష్టత ఉండాలి. ఇందులో చట్టపరమైన చిక్కులు చాలా ఉన్నాయి. కానీ ఎందుకు ఈ విషయం చెబుతున్నామంటే ఈ విషయం యెడల మాకు మా పార్టీకి చాలా అనుభవం ఉంది. మీరు రిజర్వేషన్‌కు సంబంధించి ఉత్తరువు ఇచ్చి ఆ తరువాత కోర్టులో స్టే ఇవ్వడం లాంటిది జరిగితే మేము ఏమి చెయ్యాలి, ఇస్తామన్నాం గానీ ఇవ్వలేకపోయామని కోర్టును అడ్డుపెట్టుకుని చెప్పే పరిస్థితి రాకూడదని చెబుతున్నాను. అందుకే అవగాహనతో అధ్యయనం చేయించి, స్పష్టమైన కాల పరిమితితో పూర్తి చేసి, ఎవ్వరికీ అన్యాయం జరగడం లేదనే విషయాన్ని తెలియచేయాల్సిన అవసరం ఉందని మీకు మనవి చేస్తున్నాను.

ఈ ప్రాంతంలో కొంత ఆదివాసీల సమస్య ఉంది. కొంత భాగం అటు రాష్ట్రంలో, కొంత భాగం ఇటు రాష్ట్రంలో ఉంది. తెలంగాణ సమస్యను పరిష్కరించడానికి గతంలో కాంగ్రెస్ పార్టీ అటూ, ఇటూ ఉన్నా, ఇక్కడ తెలంగాణ ప్రాంత సభలో అందరం కూడా పోలవరం విషయంలో ఒకటిగా ఉంటాము. పోలవరం అంశం మీరు గవర్నర్ గారి ప్రసంగంలో ప్రధానంగా పొందు పరచాల్సిన అవసరం ఉంది.

రాజకీయ అవినీతిని అంతమొందిస్తామన్నారు. రాజకీయ అవినీతే కాదూ అన్ని వర్గాల్లో అవినీతిని అంత మొందించడానికి మీరు చేసే కృషిని ఆహ్వానిస్తాం, స్వాగతిస్తాం, సమర్థిస్తాం, వెంట నడుస్తాం అందరం కలిసి దానిని పూర్తి చేద్దామని తెలియచేస్తున్నాను. ఉద్యోగ నియామకాల గురించి, ప్రధానమైన రైతుల గిట్టుబాటు ధరల విషయం గురించి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పలేదు. ఏదేమైనా మేనిఫెస్టోలో అవన్నీ ఉన్నాయి. రెండు రాష్ట్రాల పరస్పర సంబంధాల గురించి ఒకటి, రెండు మాటలు చెప్పివుంటే తెలుగు జాతి అంతా సంతోషించేది. ఏదేమైనప్పటికీ రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా తెలుగు జాతి ఒక్కటేనని రెండు ప్రభుత్వాలు పరస్పరం సంప్రదించుకుని సరిహద్దు విషయాలు, నీటి విషయాలు, ఉద్యోగ

విషయాలు అనేక విషయాలు పరస్పరం సంప్రదించుకుని పూర్తి చేసుకోవలసిన అంశాలు చాలా ఉన్నాయి. అది ఒక సంవత్సర కాలం గానీ ఇంకా ఎక్కువ గానీ పట్టవచ్చు. ఈ కాలంలో రెండు ప్రభుత్వాలు ఘర్షణ పడకుండా పరస్పరం సహకరించుకుని ఈ తెలంగాణ ప్రాంతానికి అన్ని విధాలుగా ఉపయోగపడాలి అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

తెలంగాణ విడిపోయినా, తెలుగు జాతి యావత్తూ ఒక్కటే అనే అంశాన్ని గుర్తు చేయాలి. శాంతి భద్రతల విషయంలో ఇక్కడ గానీ, అక్కడ గానీ తెలుగు తమ్ముళ్లు ఎక్కడ ఉన్నా అందరికీ శాంతి భద్రతలు కలిసే వుంటాయి. అన్ని కులాలకు, మతాలకు శాంతి భద్రతల విషయంలో భంగం వాటిల్లదనే హామీని మీరు ఇవ్వాల్సి ఉంటుంది. అందులోనూ ముఖ్యంగా హైదరాబాద్ పట్టణం విభిన్న సంస్కృతులకు, విభిన్న భాషలకు, విభిన్న మతాలకు నిలయం. అంతే కాదు, మొత్తం భారత దేశానికే ఒక సంకేతం. అలాంటి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌నే కాదు, సంస్కృతిని, సాంప్రదాయాలను, మత విద్వేషాలు రగిలిపోకుండా ఇక్కడుండే హిందూ, ముస్లిమ్‌లు ఐకమత్యంగా సోదరభావంతో భిన్న మతాల వాళ్లను, భిన్న జాతుల వాళ్లను కలుపుకుని, ఐక్యతకు మత సామరస్యానికి, శాంతికి చిహ్నంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతారనే విషయానికి సంబంధించి కొద్దిపాటి వివరాలు ఈ ప్రసంగ పాఠంలో ఉన్నప్పటికీ వివరంగా చెప్పవలసిన అవసరం ఉంది.

**11.20 ఉ.** అందుకు మీరు చేసే కృషికి మా పక్షాన కాంగ్రెస్ పార్టీ రోల్, సహకారం ఉంటుంది. అంతేగాకుండా కొత్తగా ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ విషయంలో గానీ తదితర అంశాల్లో నూతన ప్రభుత్వం కొన్ని రాయితీలను ఇవ్వాల్సిన అవసరముంది. సమయాభావం వల్ల కొంత సమయమే తీసుకుని ఆ అంశాలను సభాముఖంగా నేను ప్రస్తావించదలచాను. విద్యుత్ కొరత వల్ల అనేక చిన్న, మధ్య తరహా, కొన్ని భారీ పరిశ్రమలు గతంలోనే మూతపడినాయి. ప్రస్తుతం మూతపడిన పరిశ్రమలేగాకుండా మరి కొన్ని పరిశ్రమలు విద్యుత్ కొరత వల్ల కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది. కాబట్టి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కనుమరుగుకాకముందే ప్రోత్సాహకాలను, రాయితీలను ఆలస్యం చేయకుండా సత్వరమే ప్రకటించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. లేకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటిస్తున్న, ఇస్తున్న రాయితీల వల్ల గానీ, అక్కడ ఉన్నటువంటి కొన్ని వసతులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు తరలిపోవడమో, కొత్త పరిశ్రమల ఏర్పాటు త్వరితగతిన ఏర్పాటు కాకపోవడం వల్ల గానీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కల్గుతుంది. అందువల్ల చిన్న పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ సరఫరాలో గానీ,

ఇతర ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావల్సిన అవసరముంది. రాయితీల ప్రకటన విషయంలో ఎటువంటి జాప్యం చేయడానికి వీలులేదు. ఇదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో కొన్ని రాయితీలను సాధించుకోవడానికి అవసరమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోవాల్సిన అవసరముంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరు ఢిల్లీ పర్యటన ముగించారు. ఆ సందర్భంలో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వుంటారని, మీరు కృషి చేసివుంటారని మేము భావిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే ప్రతి అంశంలో ప్రభుత్వానికి అన్ని రాజకీయ పక్షాలు వెన్నుదన్నుగా ఉంటాయని నేను సభాముఖంగా మీకు హామీ ఇస్తున్నాను. ప్రత్యేకించి ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, నవ తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రభుత్వంతో సమాంతరంగా మేం కృషి చేస్తామని చెబుతున్నాను. అదే విధంగా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గానీ, విద్యుత్ ఉత్పాదన విషయంలో గానీ, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ అజెండాలోని అన్ని అంశాలకు ప్రభుత్వానికి అండదండలందిస్తామని మరొకసారి సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సంక్షేమం విషయంలో గానీ, విద్యా వైద్య రంగంలో గానీ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎటువంటి కాలయాపన చేయకుండా ముందుకుపోవాల్సిన అవసరం ఉంది. కాలపరిమితితో కూడుకున్న కార్యక్రమలను వేగవంతం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయవల్సిందిగా సభాముఖంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అన్ని విషయాల్లో ప్రతిపక్షాల తోడ్పాటు కచ్చితంగా ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి జాప్యం జరిగినా ప్రజల్లో ఆందోళన వస్తుంది. తద్వారా అభివృద్ధి కుంటుపడే ప్రమాదం పొంచి ఉంటుంది.

అధ్యక్షా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. తెలంగాణ ఇచ్చినందుకు మర్యాద కోసమైనా గవర్నర్ ప్రసంగంలో యు.పి.ఎ. ప్రభుత్వ ప్రస్తావన చేయలేదు. తెలంగాణ రాష్ట్రం ఒక్క టి.ఆర్.యస్. పార్టీ వల్లే రాలేదు. అందరి సహకారంతోనే సాధ్యపడిందనే విషయాన్ని గుర్తించాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకపోతే వారు ఎదురుతిరిగే పరిస్థితి వస్తుంది. వారిలో అసంతృప్తి రగలకుండా అభివృద్ధి ప్రణాళిక ఉండాలి. రిజర్వేషన్లు పెంచుతామని అన్నారు. గతంలో రిజర్వేషన్ల పైన ఎదురైన ఇబ్బందులను పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నాను. విభజన నేపథ్యంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం గురించి కూడా ప్రయత్నించాలి. పరిశ్రమలకు ఎలాంటి రాయితీలు ఇస్తారో స్పష్టం చేయాలి. స్పష్టం చేయని పక్షంలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాను.

అధ్యక్షా, పంట రుణాల మాఫీ విషయంలో కూడా సత్వరమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని రైతు రుణ మాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరముంది. ఆ విషయంలో ఎటువంటి ఇబ్బందులు ప్రభుత్వానికి ఎదురైనా అందుకు ప్రతిపక్షపార్టీగా కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు అందిస్తుంది. రైతులు ఆందోళనకు, అశాంతికి గురికాక ముందే, ప్రజలు ప్రభుత్వంపైన ఛీత్కరించుకోకముందే ప్రభుత్వం ప్రయత్నాలను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాను. ఎన్నికల్లో టి.ఆర్.యస్. పార్టీ మేనిఫెస్టోని సత్వరమే అమలుపర్చే దిశగా ప్రభుత్వం పయనించాలని కోరుతున్నాను. విద్యుత్ పాలసీలతో పాటు అన్ని పాలసీలను అమలుపర్చే దిశగా ప్రభుత్వం పయనించాలని కూడా నేను కోరుతున్నాను. నూతన రాష్ట్రాభివృద్ధికిగాను నూతన ప్రణాళికను రూపొందించుకుని వచ్చే బడ్జెట్ నాటికి కేటాయింపులు జరిపి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలను రూపొందించుకోవాలని కోరుతున్నాను. కేటాయింపుల ప్రకారం కాల పరిమితితో ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయండి. ప్రతిపక్షాల సహకారం ఎప్పుడూ ప్రభుత్వానికి ఉంటుంది. అందులో ఎటువంటి సందేహం పెట్టుకోవద్దు. గతంలో మాదిరిగా అధికారంలో ఉన్న వాళ్లు మా ఇష్టం అన్నట్టుగా, ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు మీ లెక్కేంటి అనే ధోరణిలో ఉండకుండా, పరస్పరం అన్ని పార్టీలు సహకరించుకుంటూ రాష్ట్రాభివృద్ధికి తమ వంతు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను భావిస్తున్నాను. ప్రజలకిచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ కృషిలో నిర్లక్ష్యం వహిస్తే అందుకు ప్రతిపక్షం బాధ్యతతో వ్యవహరించి హామీల సత్వర అమలుకు కృషి చేస్తుంది. ప్రజలిచ్చిన అధికారాన్ని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి ఫలాలు పేదలకు అందే వరకు ప్రభుత్వం ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదు. ప్రభుత్వం ప్రతిపక్షాలు ఒకరిమీద మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటే ప్రజల్లో చులకన భావం ఏర్పడే ప్రమాదం ఉంది. ఆ పరిణామం రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కల్గించేదిగా ఉంటుందనేదే నా భావన. తద్వారా మనమే దుస్సాంప్రదాయానికి తెరతీసినవారమౌతాం. అందుకే ప్రభుత్వం ప్రతిపక్షాలు పరస్పర అవగాహనతో, సహకారంతో ముందుకుసాగి నవ తెలంగాణ నిర్మాణానికి పాటుపడాలి. అందుకు కాంగ్రెస్ పార్టీ సహకారం ఎల్లవేళలా ఉంటుంది. ఈ సందర్భంగా మరొకసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి గుర్తుచేసేదేమిటంటే యు.పి.ఎ. ప్రభుత్వం చేసిన కృషికి మీరు నిర్వహించే బాధ్యత సంస్కారవంతంగా ఉంటుందని, రాష్ట్రాభివృద్ధికి దోహదకారిగా ఉంటుందనే విషయాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానంపై చర్చ
## (ముఖ్యమంత్రిగారి సమాధానం)

MADAM DEPUTY SPEAKER: Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు(ముఖ్యమంత్రి): అధ్యక్షా, అందరికీ మాట్లాడే అవకాశం కల్పించారు. అందరూ ఆ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మాట్లాడే అవకాశం కల్గనటువంటి గౌరవ సభ్యులకు కూడా క్లారిఫికేషన్ రూపంలో అవకాశం రావచ్చు. అన్ని అంశాలకు నేను సమాధానం చెబుతాను. శాసనసభలో మరియు శాసనమండలిలో ఈరోజే ప్రభుత్వం రిప్లై ఇవ్వాల్సి ఉంది. కాబట్టి గౌరవ సభ్యులు సహకరించవల్సిందిగా నేను మీద్వారా అందరినీ కోరుతున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి గాను చాలా మంది పెద్దలు మాట్లాడారు. పెద్దలు శ్రీ కె.జానారెడ్డి గారితో కలిపి సుమారుగా పది హేను మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అన్ని పార్టీల శాసనసభా పక్షనేతలతో పాటు చాలా మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ముఖ్యంగా శ్రీమతి కొండా సురేఖ గారు, శ్రీ సోమారపు సత్యనారాయణ గారు, శ్రీ రెడ్యానాయక్ గారు, శ్రీమతి డి.కె. అరుణ గారు, శ్రీ ఇ.దయాకర్ రావు గారు, శ్రీ అహ్మద్ పాషా ఖాద్రీ గారు, బి.జె.పి. నేత డా.కె. లక్ష్మణ్ గారు, శ్రీ తాటి వెంకటేశ్వర్లు గారు, సి.పి.ఐ. నాయకులు శ్రీ రవీంద్ర కుమార్ గారు, సి.పి.ఐ(యం) నాయకులు శ్రీ సున్నం రాజయ్య గారు, శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ గారు, శ్రీ మూల బాలరాజ్ గారు, శ్రీమతి డా.జె.గీతారెడ్డి గారు, శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో పాటు పెద్దలు ప్రతిపక్షనాయకులు శ్రీ కె.జానారెడ్డి గారు చర్చలో పాల్గొన్నారు. వారందరికీ ప్రభుత్వ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పెద్దలు శ్రీ జానారెడ్డి గారు చక్కటి నిర్మాణాత్మకమైన సూచనలను ప్రభుత్వానికిచ్చారు. మంచి సలహాలిచ్చారు. అన్నింటినీ ప్రభుత్వపరంగా స్వాగతిస్తున్నాను. వారు సీనియర్ నాయకులు. మేమంతా కూడా సహచరులమే. కాకపోతే వారు నాకంటే కచ్చితంగా ఒక టర్మ్ సీనియర్‌గా ఉన్నారు. వారిచ్చిన సూచనల్లో మంచి సూచనలున్నాయి. నిర్మాణాత్మకమైనవి కూడా ఉన్నాయి. అన్నింటిని మేం సహృదయంతో స్వీకరిస్తామని పెద్దలు శ్రీ జానారెడ్డి గారికి సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షం వైపు నుంచి సభలో చప్పట్లు)

అధ్యక్షా, పెద్దలు శ్రీ జానారెడ్డి గారు ఒక విషయం గురించి చెప్పారు. ఆ విషయంలో I am already on record sir. ఎందుకంటే అది తెలంగాణ సమాజానికి ఉండాల్సిన సంస్కారం. ప్రపంచంలోనే తెలంగాణ సమాజానికి ఉన్నటువంటి సంస్కారం ఎంత గొప్పగా ఉంటుందో చెప్పుకోవాల్సిన బాధ్యత మనకుంది. ఎన్నికలు జరుగుతున్న దగ్గర్నుంచి కాంగ్రెస్ పార్టీతో మేం పోటీలో ఉన్నాం. ఇటీవలి శాసనసభకు, పార్లమెంట్‌కు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉభయ పార్టీలు పోటీలో ఉన్నాయి. అయినప్పటికీ రెట్టించిన ఉత్సాహంతో ప్రజలు మా పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారు. ఎన్నికల ప్రచార సభలో భాగంగా వరంగల్ జిల్లా జనగాంలో జరిగిన బహిరంగ సభలో నేను బహిరంగంగానే చెప్పడం జరిగింది. అప్పటికీ ఇంకా చాలా రాష్ట్రాల్లో దశల వారీగా ఎన్నికలు జరుగుతున్నాయి. మంచి చేసిన వారిని ఎప్పటికీ మరచిపోని సంస్కారం మనకు ఉందని మరొకసారి తెలియజేస్తున్నాను. శ్రీమతి సోనియా గాంధీ చొరవ వల్లనే, వారి initiative వల్లనే ఈరోజున తెలంగాణ రాష్ట్ర సాకారం జరిగింది.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

అందులో ఎటువంటి సందేహం ఎవరికీ ఉండాల్సిన అవసరం లేదు. I am on record అనే మాటను కుండ బద్దలు కొట్టినట్టుగా ఓపెన్‌గా యన్.డి.టి.వి. వాళ్లకు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈరోజున కొత్తగా కొలువుదీరిన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో తెలంగాణ రాష్ట్ర శాసనసభా నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీమతి సోనియా గాంధీ గారికి నేను హృదయపూర్వకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

వారి యొక్క చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అందులో ఎవరూ సందేహపడనక్కర్లేదు. I am once again placing my thanks on record officially in the first session of the Telangana Assembly అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దానితో పాటు నేను నా కర్తవ్యాన్ని విస్మరించలేను. వాస్తవంగా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ తరఫున యు.పి.ఎ. చెర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు ఏదైతే చొరవ తీసుకున్నారో వారితో పాటు బి.జె.పి. అధ్యక్షులు, ప్రస్తుతం ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో హోం శాఖామాత్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారు కూడా ఒకరు. వ్యక్తిగతంగా వారు నాకు మంచి మిత్రుడు. వారు కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో చాలా చొరవ చూపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చే క్రమంలో నేను ప్రధాన ప్రతిపక్షపార్టీ అయిన బి.జె.పి.ని కలిసి పరిస్థితులను విన్నవించగా వారు ఆలకించి రాష్ట్ర ఏర్పాటుకు ఆ పార్టీ కూడా సంపూర్ణ

సహకారాన్ని అందించింది. రాష్ట్ర ఏర్పాటు విషయంలో బి.జె.పి. పాత్రను కూడా నేను విస్మరించలేను. ఈ సందర్భంగా చొరవ చూపిన వారిలో మొదటి వ్యక్తిగా శ్రీమతి సోనియాగాంధీ గారైతే, రెండవ వ్యక్తిగా మరో జాతీయ పార్టీ అయిన బి.జె.పి. అధ్యక్షుడైన శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారికి కూడా నేను సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

మనమంతా సంస్కారవంతులమే. అందరికీ సంస్కారం ఉంది. అట్లాగే తెలంగాణ రాష్ట్రం కూడా. సంస్కారంతో కూడుకున్న సమాజం, ఎంతో ఔదార్యం కల్గినటువంటి సమాజం మనది. సి.పి.ఐ.తో పాటు ఇంకా అనేక జాతీయ పార్టీలు, కుమారి మాయావతి గారు అధ్యక్షత వహిస్తున్న బి.ఎస్పీతో సహా దాదాపు 33 రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్రఏర్పాటుకు కేంద్రంతో సహకరించాయి. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందే సమయంలో కూడా కొంత మంది సభ్యులు గోల చేస్తుంటే కూడా పట్టించుకోకుండా బేఖాతర్ చేస్తూ పార్టీలన్నీ మనకు అండదండగా నిల్చాయి. ఆయా రాజకీయ పార్టీలకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షానా, నా పక్షానా, రాష్ట్ర శాసనసభ పక్షానా కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

రాష్ట్ర ఏర్పాటుకు తోడ్పాటు అందించిన ఇతర పార్టీలకు కూడా సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొన్న నేతలకు, ప్రతిపక్ష నేతలకు, గౌరవ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూనే కొన్ని విషయాలను స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగాలను గత 40 యేళ్లుగా నేను ప్రజాజీవితంలో ఉంటూ, శాసనసభ్యుడిగా, మంత్రిగా కూడా చూడటం జరిగింది. అదే విధంగా పార్లమెంట్‌లో కూడా గౌరవ రాష్ట్రపతి గారి ప్రసంగాన్ని చూసే అవకాశం నాకు కల్గింది. చర్చల్లో పాల్గొనే అవకాశం కూడా నాకు లభించింది. ఎప్పుడైనా గవర్నర్ ప్రసంగం గానీ, రాష్ట్రపతి ప్రసంగం గానీ ఒక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత broad outlone of the party, broad policy outlone of the Government అని చెప్పడం జరుగుతుంది. చర్చ అనంతరం ప్రణాళికల రూపంలో మిగతా కార్యక్రమం జరుగుతుంది. ఆ తదుపరి వచ్చే మొదటి బడ్జెట్ సమావేశాల వరకు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది. ఎందుకంటే policy fixationలో చాలా సమయం తీసుకోవాల్సిన అవసరముంటుందనేది మొదటి అంశమైతే,

పూర్తి స్థాయిలో నూతన ప్రభుత్వ ఏర్పాటు జరగలేదనేది రెండవ అంశం. పూర్తి స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి. అదేమి పెద్ద సమస్య కాదు. త్వరలోనే అధిగమిస్తాం. కొన్ని పాలసీల గురించి నేను నా ప్రసంగాన్ని మొదలుపెడతాను.

అధ్యక్షా, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. వాగ్దానాల అమలులో ఏ మాత్రం మడమ తిప్పేది లేదు. ప్రజలు కలలుగన్న బంగారు తెలంగాణను సాకారం చేసేందుకు దృఢ సంకల్పంతో కృషి చేయడం జరుగుతుంది. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడటం జరుగుతుంది.

అధ్యక్షా, శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి రాజకీయ పార్టీలను సంప్రదించకుండా, మాట్లాడకుండా ప్రజా సంక్షేమంపైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మాది కాబట్టి ఒంటెద్దు పోకడలకు పోవాలనే ఉద్దేశం లేదనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

మాకు ఆ స్టెబిలిటి, సత్తా ఉంది. అన్ని పక్షాల వారిని కలుపుకుపోయే సత్తా, సలహాలు, సహకారాన్ని స్వీకరించే ధీమా ప్రభుత్వానికుంది. అందరి సహకారంతో నిర్ణయాలు చేయాల్సిన బాధ్యత మాపైన ఉంది. సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్వహించే డే టుడే నేను జరపబోయే సమీక్షల్లో గానీ, నా దృష్టికి తెలియవచ్చిన అంశాల విషయంలో గానీ ఆచరణలో చాలా కఠినమైన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందనే విషయాన్ని మరొకసారి తెలియజేస్తున్నాను. ప్రజలు మాపైన పెనుభారం, పెద్ద బాధ్యతను అప్పగించారు. రాష్ట్రాభివృద్ధికి అందరం దోహదపడాల్సిన అవసరముంది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వివిధ పథకాలకు సంబంధించిన కార్యాచరణను త్వరలో ప్రకటించడం జరుగుతుంది. ఎప్పుడెప్పుడు ఏమి చేయాలన్నది నిర్ణయిస్తాం. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ల వ్యవహారం భారమైనప్పటికీ ఇవ్వాలని నిర్ణయించాం. అందుకు సంబంధించి పది నుంచి పదిహేను రోజుల్లో కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తాం. అదే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కార్యాచరణను సిద్ధంచేసుకుని ముందుకుపోవడం జరుగుతుంది.

అధ్యక్షా, పెద్దలు శ్రీ జానా రెడ్డి గారు కొన్ని విషయాలను మా దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఏ ఒక్కరో సాధించారనే భావన ఉండకూడదని వారు చెప్పడం జరిగింది. వారి భావనతో నేను ఏకీభవిస్తున్నాను. 100% I agreed for it. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఒకరి పాత్ర ఉంది, మరొకరి పాత్ర లేదని గానీ, ఒకరు పాల్గొన్నారు, ఒకరు పాల్గొనలేదని కాని చెప్పే పరిస్థితి లేదు. 14 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర సాధన అంశంలో నేను సృష్టికర్తను. ఆ విషయం నాకు తెలుసు.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

నాకంటే ముందు కొంత వరకు ప్రయత్నం జరిగిన మాట వాస్తవమే. అందరూ ఏకీభవించాల్సిందే. కానీ ఒక బలమైన వ్యూహాత్మకమైన, రాజకీయ నేపథ్యంతో కూడుకున్న, ఉద్యమ పంథాతో కూడుకున్న రాజకీయ పార్టీని నేను స్థాపించి ఆ పార్టీకి నేను నేతృత్వం వహించాను. ఆ ఉద్యమంలో అందరూ పాల్గొన్నారు. ఆ ఉద్యమ ఫలితమే రాష్ట్ర సాధన. తెలంగాణ ప్రజల కలలు సాకారమైనాయి. కాబట్టి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలకు, అందుకు దోహద పడిన ప్రతి శక్తికి, ప్రతి తల్లికి, ప్రతి చెల్లికి, ప్రతి వ్యక్తికి, ప్రతి అన్న, తమ్ముడికి ఈ తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు చేతుల జోడించి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విజయం ఏ ఒక్కరిది కాదు.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

ఈ విజయం తెలంగాణ ప్రజలది. నాతో పాటు ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరిది. ఎప్పటికప్పుడు ఉద్యమంలో మమ్మల్ని అగ్రభాగాన నిల్పినటువంటి, దోహదపడినటువంటి, ప్రేరణ కల్గించినటువంటి యావన్మంది తెలంగాణ సమాజానికి తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ నిండు సభలో రెండు చేతులు జోడించి, శిరస్సు వంచి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

అధ్యక్షా, చర్చలో పెద్దలు శ్రీ జానారెడ్డితో పాటు చాలా మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. కొన్ని అంశాలకు సంబంధించి నేను ప్రసంగిస్తాను. ఇంకా ఏమైనా సందేహాలుంటే వాటిని రాబోయే సమావేశాల్లో నివృత్తి చేస్తాను. తెలంగాణ ప్రజల ఆశలు వమ్ము కాకుండా చూడాలనే విషయాన్ని శ్రీ జానారెడ్డి గారు తెలియజేశారు. కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలున్నారనే విషయం మాకు తెలుసు. ఆ ప్రజల కలలు సాకారం చేసే బాధ్యత మాపైన

ఉంది. ఉద్యమ నేపథ్యంలో పాల్గొన్న అనేక సమస్యలను, అంశాలను నేను కళ్లారా చూడటం జరిగింది. తెలంగాణ రాష్ట్రం రాకుంటే ఫలానా విధంగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఫలానా విధంగా ఉంటుందనే విషయాన్ని ఉద్యమ కాలంలోనే ప్రజలకు తెలియజెప్పడం జరిగింది. కానీ ప్రజల ఆశలు వమ్ము కావు. ప్రజాభీష్టం మేరకే అద్భుతమైన, బంగారు తెలంగాణ సాధ్యం అవుతుంది. అందులో ఎటువంటి సందేహం ఉండనక్కర్లేదు.

(సభలో అధికార, ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడమే తెలంగాణ సమాజానికి ఉన్న గొప్ప లాభం. ఇక్కడ పుట్టేటటువంటివారికే వంద శాతం ఉద్యోగాలు దక్కుతాయి. అంటే ఇక్కడి ఉద్యోగాలు తెలంగాణ రాష్ట్రానికే దక్కుతాయి తప్ప గతంలోలా ఇతరులు తన్నుకుపోయే పరిస్థితి ఉండదు. అదొక మంచి లాభం. తెలంగాణకు లభించాల్సిన నీటి వాటా విషయంలో కూడా వెనకడుగు వేసే ప్రసక్తేలేదు. గతంలో తెలంగాణ ప్రాంతాన్ని పోరంబోకు ప్రాంతంగా పాలకులు తీర్చిదిద్దారు. ఆ విషయం అందరికీ తెలుసు. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను కచ్చితంగా సాధించుకు తీరుతాం. తెలంగాణ రాష్ట్ర నీటి వాటాకు సరితూగేట్టుగా ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో పంట పొలాలు సస్యశ్యామలమయ్యేందుకు బాటలు పడతాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అదే విధంగా time bound implementation of the programme గురించి గానీ ముఖ్యంగా శ్రీమతి గీతారెడ్డి గారు, శ్రీ దయాకర్ రావు గారు, శ్రీ శ్రీనివాసయాదవ్ గారు ఇతర మిత్రులు కూడా వారి యొక్క అభిప్రాయాలను వెలిబుచ్చారు. కొన్ని ప్రభుత్వ కార్యక్రమాలను కాలపరిమితిలో పూర్తి చేయాలని చెప్పారు. అది వాస్తవమే. కానీ కాలపరిమితి గురించి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడానికి వీలు పడదు. సాధ్యపడదు కూడా. అందుకు కారణం కూడా నేను చెబుతాను. ఇంతకు ముందే నేను చెప్పినట్టుగా కొన్ని అంశాల్లో గానీ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లోగానీ మా ప్రభుత్వం ఒంటెద్దు పోకడలకు పోదలచుకోలేదు. అందరి సలహాలు, సూచనలు స్వీకరించి ముందుకు పోవడం జరుగుతుంది. ఒక విషయాన్ని నిన్న, ఈ రోజు కూడా నేను సభలో చెప్పడం జరిగింది. తెలంగాణ సాధన ప్రజల కల అని నాకు తెలుసు. ఎందుకంటే ప్రత్యేక రాష్ట్రం వస్తే ఎలా ఉంటుందన్న అంశాన్ని కొన్ని వేల సభల్లో నేనే ఆవిష్కరించాను. బంగారు తెలంగాణను ఎలా తయారుచేయాలో కూడా వ్యూహం ఉంది. అన్ని విషయాల్లోనూ కొత్త ఒరవడిని సృష్టిస్తాం. పాత విధానాలు తెలంగాణకు సరిపడవు. ఒక తప్పు చేస్తే నాలుగు తరాలు దెబ్బతింటాయి. అందుకనే అలా చేయకూడదని నిర్ణయించుకున్నాం. తెలంగాణ సాధనతో వచ్చిన కీర్తి వెయ్యి జన్మలకు తృప్తినిచ్చింది. సంపాదించిన తెలంగాణను అభివృద్ధి చేసే అదృష్టం కూడా వచ్చింది.

అందరినీ కలుపుకొని వెళతాం. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. అన్ని విషయాలు ప్రతిపక్ష పార్టీ నేతలకు ముందస్తుగా వివరిస్తున్నాను. వారి సలహాలు సూచనలు తీసుకుంటాం. ఇక్కడి ఉద్యోగాలన్నీ తెలంగాణ వారికే. గతంలో మాదిరిగా ఇక జరగదు. ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తాం. యావత్తు దేశం ఔరా అనిపించేలా చేస్తాం. మరొకసారి చెప్పదలచుకున్నదేమిటంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాబట్టి రాష్ట్రం ఏర్పడిన తదనంతరం రాజ్యాంగబద్ధంగా మర్యాదలు, డ్యూటీలు కొన్ని పద్ధతులు పాటించాల్సి ఉంటుంది. అందులో తెలంగాణ రాష్ట్ర ఫ్ సెక్రటరీం‌‌ నేను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాడు, నన్ను ప్రమాణస్వీకారానికి ఆహ్వానించాల్సిన ఫ్ సెక్రటరీ జూన్ ఒకటవ తేదీన అపాయింట్‌మెంట్ అయ్యారు. నాతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించాల్సింది ఇన్‌ఛార్జ్ గవర్నర్ గారెనైప్పటికీ, వారు జూన్ రెండవ తేదీ ఉదయం గం.6.15 ని.లకు తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. నేను తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అదే రోజు ఉదయం గం.8.15 ని.లకు ప్రమాణ స్వీకారం చేశాను.

**11.40 ఉ.** ఈ విధంగా కొత్త రాష్ట్రం కాబట్టి సిస్టం ఇన్‌ప్లేస్ లేదు కాబట్టి తాత్కాలికంగా మనం అప్పటికప్పుడు ఏర్పాట్లు చేసుకుంటూ దేశం ముందు జారిపడ్డట్లు కాకుండా హుందాగా ఉండాలని కన్సెంట్ ఇచ్చి చాలా హుందాగా పూర్తి చేసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు గుంటూరులో పదవీ ప్రమాణస్వీకారం చేస్తున్నందున గవర్నర్ గారు అక్కడకు వెళ్లాల్సి వచ్చింది. అందువలన ఆ కార్యక్రమం పూర్తి కాగానే వారు రాత్రికి రాత్రే ప్రయాణం చేసి తిరిగి హైదరాబాదు చేరుకున్నారు. శాసనసభలో అందరికన్నా సీనియర్ అయిన శ్రీ జానారెడ్డి గారికి నేను ఫోన్ చేసి మీరే అందరి కన్నా సీనియర్ కాబట్టి మీరే ప్రోటెం స్పీకర్‌గా ఉండాలని కోరినందున వారు అందుకు అంగీకరించారు. ఉదయం 9.30 గంటలకు రాజ్‌భవన్‌లో జానారెడ్డి గారు ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణస్వీకారం చేయడం, వెంటనే అందరం ఇక్కడకు పరుగెత్తుకు రావడం, శాసనసభ్యుల ప్రమాణం తరవాత సభాపతి, ఉపసభాపతి ఎన్నిక రాజ్యాంగబద్ధంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ తొలి శాసనసభ ఏర్పడిన తరవాత రాజ్యాంగబద్ధంగా కొలువు తీరి, రాజ్యాంగబద్ధ పదవులకు ఎన్నికలు నిర్వహించడంతో మొదటి తెలంగాణ శాసనసభ ఏర్పడింది. తరువాత బి.ఎ.సి. సమావేశం కూడా జరిగింది. Now the Telangana Legislature is a Constitutional Body and it has come into force. ఇవన్నీ చేయాల్సి ఉన్న దృష్ట్యా వీటి మీదనే నేను ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాను. ఈ మధ్య కాలంలోనే కట్టెసీ డిమాండ్ కాబట్టి, ఒక రాష్ట్రంగా అవతరించాం కాబట్టి కచ్చితంగా ఢిల్లీ వెళ్లాల్సి ఉంది. ఢిల్లీ వెళ్లి దేశ రాష్ట్రపతి గారిని, ప్రధాన మంత్రి గారిని కలవడం కూడా

నూతన ముఖ్యమంత్రికి ఒక బాధ్యతగా ఉంది. అక్కడకు వెళ్లకపోవడాన్ని కూడా విమర్శిస్తున్నారు. ఎందుకు వెళ్లలేదు, ముడుచుకొని కూర్చున్నారని అంటున్నారు. అందువలనే నేను ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతి గారిని, ప్రధాన మంత్రి గారిని కలవడం జరిగింది. ఆ సమయంలో ప్రధానమంత్రి గారికి నేను చాలా విషయాలు మనవిచేశాను. ఆ విషయాలను పత్రికల్లో చూశానని జానారెడ్డి గారు చెప్పారు. ఆ విషయాలన్నింటినీ నేను నా ఉపన్యాసంలో తెలియజేస్తాను. ఆ విధంగా ఫార్మాలిటీస్ అన్ని పూర్తయ్యాయి.

తరవాత అన్ని రాజకీయా పక్షాల నాయకులందరినీ పిలిచి చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించింది. మేం ఒంటెద్దు పోకడగా వెళ్లాలని అనుకోవడం లేదు. జానారెడ్డిగారు నూరు శాతం కరెక్ట్‌గా చెప్పారు. తెలంగాణ రాష్ట్రపునర్నిర్మాణంలో మీరొక్కరే చేస్తున్నారని అనుకోవద్దని జానారెడ్డి గారు చెప్పారు. నేను అందుకు పూర్తిగా అంగీకరిస్తున్నాను. పార్టీలు, రాజకీయాలు, రాజకీయ విబేధాలు అన్నింటినీ పక్కకుపెట్టి కోటి ఆశలతో ఎదురుచూస్తున్న తెలంగాణ సమాజానికి న్యాయం చేయాలి కాబట్టి మాకు ఆ విధమైన సంస్కారం ఉంది. మాకు ఎటువంటి గర్వం లేదు. అధికారిక లెక్కలు మీకు అందించి, అన్ని పక్షాల నాయకులను విశ్వాసంలోకి తీసుకొని, అధికారుల సమక్షంలో చర్చించి అందరి ఆమోదంతోనే అభివృద్ధి పథకాలను రూపొందిస్తామని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని గౌరవసభ్యులందరికీ మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను సభలో లేకపోయినా, నేను శాసనసభలోని ఛాంబర్‌లో ఉన్నా, సచివాలయంలోని ఛాంబర్‌లో ఉన్నా సభలో జరుగుతున్న చర్చను నేను పూర్తిగా తెలుసుకుంటున్నాను. అన్ని సూచనలను నేను నోట్‌చేసుకుంటున్నాను. సహచర మంత్రులు కూడా నోట్ చేసుకుంటున్నారు. చాలా మంది సభ్యులు లేవనెత్తిన అంశం రిజర్వేషన్లకు సంబంధించినది. చాలా మంది మంచి సందేహాలు వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు దేశరాజ్యాంగానికి లోబడి ఉండాలని, పరిమితికి మించి పెంచడానికి ఎలా సాధ్యమవుతుందని సందేహాలు వ్యక్తం చేశారు. నేను ఆ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినపుడు ముస్లింలకు, గిరిజనులకు **12** శాతం చొప్పున రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పాం. గిరిజనుల జనాభా 10 శాతానికి పైగా ఉంది. అలాగే వాల్మీకి బోయలను, కాగిత లంబాడీల నుంచి తమకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించమని చాలా కాలంగా డిమాండ్ ఉంది. వారిని కూడా ఎస్టీలలో కలిపితే వారి జనాభా సుమారు **11.6** శాతం వరకు అవుతుంది కాబట్టి వారిని కూడా ఎస్టీలలో కలుపుతామని మేం హామీ

ఇచ్చాం. కానీ వెంటనే వారిని ఎస్టీలలో కలపాలంటే కొన్ని పద్ధతులు పాటించాలి కాబట్టి సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జి అధ్యక్షునిగా కమీషన్ నియమించి మూడు నెలల వ్యవధిలో రిపోర్టు ఇవ్వమని కోరుతాం. సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జిలకు చట్టాలపట్ల అవగాహన ఉన్నందున ఏ విధంగా రిజర్వేషన్స్ కల్పించవచ్చో వారు జస్టిఫికేషన్‌తో రిపోర్టు ఇస్తారు. కావున ఆ రిపోర్టు అందిన తర్వాత కేబినెట్‌లో చర్చించి, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తరవాత పార్లమెంటుకు పంపించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. హామీ ఇచ్చాం కాబట్టి తెల్లారేసరికి అమలు కాదు. అందుకు కొన్ని పద్ధతులు, విధివిధానాలు ఉంటాయి. దేశంలో ఏ విధంగా జరిగిందో మన రాష్ట్రంలో కూడా ఆ విధంగానే జరుగుతుంది తప్ప అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో జరగదు. దానికి మన రాష్ట్రమేమీ అతీతం కాదు. ముందుగా అఖిలపక్షంలో చర్చించి కమీషన్ వేయడానికి నిర్ణయం తీసుకోవాలి. ఆ విధంగా చర్యలు తీసుకొంటే మూడు నాలుగు నెలల్లో చేయవచ్చు.

రిజర్వేషన్ల పెంపు గురించి ప్రకటించే ముందు నేను తరచి తరచి తెలుసుకున్నాను. ఈ హామీని ప్రకటించాలా, వద్దా అని చాలా తీవ్రంగా ఆలోచించాం. మనకు వచ్చిన ఆలోచనను వెంటనే అమలుచేయడానికి వీలుపడదు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి సాధ్యమే అని నిర్ణయించుకున్న తరవాతనే ప్రకటన చేయడం జరిగింది. నూరు శాతం ఇది సాధ్యమే. ఎందుకంటే ఈ దేశంలో అత్యధిక రిజర్వేషన్లు అమలుచేస్తున్నది తమిళనాడు రాష్ట్రం. వారు ఆ రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు. That is exceeding 50% reservation stipulated by the Constitution of India. ఆ తరవాత స్థానంలో కర్ణాటక కూడా అత్యధికంగా రిజర్వేషన్లు అమలుచేస్తున్నది. I would like to place on record of the House. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో నేను బహిరంగసభల్లో చేసిన వేల వేల ఉపన్యాసాల్లో ఒకటికి వంద సార్లు చెప్పాను. కచ్చితంగా దానిని అమలుచేయడానికి చర్యలు తీసుకొంటాను. తెలంగాణ రాష్ట్రంలో అగ్రకులాల సంఖ్య 15 శాతానికి లోపే ఉంటుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు 85 శాతం వరకు ఉన్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన వర్గాల రాష్ట్రమని మేం పూర్తిగా అర్థం చేసుకున్నాం. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల మొహాలు వెలిగినపుడే, వారి కళ్లల్లో ఆనందం వెల్లివిరిచినపుడే ఈ రాష్ట్రం ఏర్పడినందుకు సార్థకత ఉంటుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు 85 శాతం వరకు ఉన్నారు కాబట్టి వారికి న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల పరిమితి 50 శాతం మాత్రమే ఉంది కాబట్టి ఈ రాష్ట్రానికి సరిపడదు. అదే పంథాను తమిళనాడు రాష్ట్రం అనుకరించింది. రామస్వామి నాయకర్ నాయకత్వంలో తమిళనాడులో చాలా పెద్ద ఉద్యమం జరిగింది. అన్నాదొరైగారు కూడా వారి

శిష్యులు. ఉద్యమం బాగా ఉధృతంగా జరుగుతున్నప్పుడు తదుపరి చర్యలు ఏమి తీసుకోవాలని అనుకొన్నప్పుడు రాజకీయ పంథా పట్టాలని, సాంఘీకంగా అన్యాయం జరుగుతుందని చెప్పిన ప్రజలకు న్యాయం జరగాలంటే రాజకీయ పార్టీ స్థాపించాలని నిర్ణయించి ద్రవిడ కజగం పార్టీని స్థాపించారు. తరవాత జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. సామాజిక పరిస్థితులు తెలిసిన ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి వారు దేశంలోనే అత్యధికంగా రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు. అందుకు వారు అవలంభించిన పంథా మన ముందు ఉంది. యాక్ట్ నంబరు **45** ఆఫ్ **1994**ను తమిళనాడు నుంచి తెప్పించాను, ఆ కాపీ నా దగ్గరుంది. యాక్ట్ నంబరు **45** ఆఫ్ **1994**ను తమిళనాడు రాష్ట్రం చట్టం ఆమోదించింది. ఆ ఆమోదాన్ని వారు కేంద్రం ముందుకు తీసుకెళ్లి కేంద్రం విధించిన యాభై శాతం రిజర్వేషన్ల పరిమితి మా రాష్ట్రానికి, మా రాష్ట్రంలో విద్యా ఉద్యోగావకాశాలకు సరిపోవడం లేదు, మీరిచ్చే కేంద్ర ప్రభుత్వంలో రిజర్వేషన్లు ఇచ్చేదానితో సంబంధం లేకుండా రాష్ట్ర పరిధిలో విద్యా, ఉద్యోగావకాశాలలో రిజర్వేషన్ల పెంపు కావాలని వారు కేంద్రంతో మొరపెట్టుకున్నారు. ఆ రాష్ట్ర అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి తొమ్మిదో షెడ్యూలులో చేర్చింది. అందువలన తమిళనాడు రాష్ట్రంలో ఎటువంటి స్టే లేకుండా నిరాఘాటంగా రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కర్ణాటకలో కూడా అదే పంథాలో రిజర్వేషన్లు అమలవుతున్నాయి.

(డా.కె.లక్ష్మణ్‌చే అంతరాయం)

దయచేసి నన్ను డిస్టర్బ్ చేయవద్దు. కావాలంటే రాసి పెట్టుకోండి. లక్ష్మణ్ గారూ, మీరు చాలా సీనియర్ నాయకులు. ఇది అంతులేకుండా అవుతుంది.

మిస్టర్ స్పీకర్: తరవాత క్లారిఫికేషన్లు ఉంటాయి. క్లారిఫికేషన్ల సమయంలో మీరు అడగవచ్చు.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: మీరు చాలా సీనియర్ నాయకులు. క్లారిఫికేషన్లకు పూర్తి స్థాయిలో అవకాశం ఉంటుంది. లేకుంటే అన్‌లిమిటెడ్ అయిపోతుంది. నా సమాధానం పూర్తి కానివ్వండి. మేమెక్కడికీ పారిపోవడంలేదు. సంతృప్తికరంగా క్లారిఫికేషన్ చెప్పుకుందాం. నేను కేంద్రంలోని నాయకులతో, అధికారులతో కూడా మాట్లాడాను. When it is possible to be implemented in Tamilnadu, why it will not be possible in Telangana State? ఈ దేశంలో ఒక రాష్ట్రంలో రాజ్యాంగబద్ధంగా పరిమితికి మించి రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు, రాజ్యాంగంలోని షెడ్యూలులో చేర్చినపుడు మనకు కూడా ఆ విధమైన హక్కు ఉంటుంది. రాబోయే రోజుల్లో కమీషన్లు నియమించి వెంటనే రిపోర్టు తెప్పించి

గిరిజనులకు కావచ్చు, మైనారిటీలకు కావచ్చు ఎందుకు ఇస్తున్నామో జస్టిఫై చేసి ఇదే శాసనసభలో చర్చించి తమిళనాడు రాష్ట్రం చేసిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా చట్టం చేయబోతున్నాం. ఆ చట్టం విషయంలో పెద్దలు జానారెడ్డి గారు, ఇతర నాయకులు చెప్పినట్లు మనం అఖిలపక్షంగా ఢిల్లీకి వెళ్లి రాష్ట్రంలో ఉండే బడుగు బలహీన వర్గాలకు, గిరిజనులకు, మైనారిటీలకు రిజర్వేషన్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో పాటిస్తున్న విధానాన్నే మన రాష్ట్రంలో కూడా పాటిద్దాం. ఈ విషయంలో పూర్తి విజయం సాధిస్తామన్న నమ్మకం నాకుంది. ఒక బి.సి వ్యక్తి దేశ ప్రధానిగా ఉన్నారు కాబట్టి ఆయన మన అభ్యర్థనను మన్నిస్తారని నాకు నమ్మకముంది. అందరం కలిసివెళ్లి సాధించుకొద్దామని మనవిచేస్తున్నాను. ఈ రిజర్వేషన్ల విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అక్కరలేదు. అందరి సహకారంతో ఈ విషయంలో నూరు శాతం సాధించుకుని తీరతాం. బలహీనవర్గాలకు, మైనారిటీ వర్గాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేద్దామనే పూర్తి విశ్వాసంతో ఉన్నాను. బీసీల రిజర్వేషన్ తగ్గకూడదని పెద్దలు జానారెడ్డి గారు చెప్పారు. ఒకరికి తగ్గించి మరొక పెంచడం తెలివితక్కువ పని అవుతుంది. ఇక్కడ అగ్రకులాలకు చెందినవారు 15 శాతంలోపే ఉన్నారు, బలహీనవర్గాలకు రిజర్వేషన్ పెరిగినా ఇబ్బంది లేదు కాబట్టి బీసీల రిజర్వేషన్‌కు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా దీనిని అమలుపరచుకుందామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మరొక అంశంగా రాజకీయ అవినీతిని నిర్మూలించాలని పెద్దలు జానారెడ్డి గారు చెబుతున్నారు. ఒక్క రాజకీయ అవినీతినే కాదు, అవినీతి ఎక్కడున్నా సమూలంగా నిర్మూలించాలి. అందుకు వారికి ధన్యవాదాలు. రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడకుండా స్వచ్ఛంగా ఉంటే అధికార క్రమంలో కింది స్థాయిలో దానంతటఅదే చక్కబడుతుంది. పొలిటికల్ కరప్షన్ పూర్తిగా నిర్మూలిస్తే ఉన్నతాధికారులు, అధికారులు కూడా దారిలోకి వస్తారు. మన రాష్ట్రంలో జరిగిన వికృతమైన అవినీతిని చూశాం, బాధ పడ్డాం, మంత్రులు, ఉన్నతాధికారులు నెలల తరబడి కూడా జైలుకు వెళ్లారు. భవిష్యత్తులో కేబినెట్ సెక్రటరీ కావల్సిన వారు కూడా జైలులో మగ్గవలసి వచ్చింది. ఆ అంశాలన్నీ దృష్టిలో పెట్టుకొని తెలంగాణ కొత్త రాష్ట్రం కాబట్టి గతంలో జరిగిన అవినీతి, అరాచకం ఇక్కడ జరగదని బిగ్గరగా తెలియజేయాలనే ఇక్కడ ప్రకటించాను. ఈ శాసనసభలో పెద్దలందరి ముందు తూ.చ తప్పకుండా హామీ ఇస్తున్నాను. ఇక్కడ రాజకీయ అవినీతిరహితంగానే పరిపాలన ఉంటుంది. నేను ఎన్నికల సమయంలో ఉపన్యాసాలలో ఎంత ఆవేశంగా చెప్పానో అంతే స్థాయిలో మరలా చెబుతున్నాను.

రాజకీయ అవినీతికి పాల్పడేవారు నా కుటుంబసభ్యులైనా సరే జైలుకు పంపిస్తాను తప్ప క్షమించనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. భగవంతుడు నాకిచ్చిన శక్తిని సంపూర్ణంగా అందుకోసం వినియోగిస్తాను తప్ప రాజకీయంగా ఎట్టి పరిస్థితులలోనూ రాజీపడే ప్రసక్తి లేదు. ఇక్కడ రాష్ట్రం బాగుపడాలి, ప్రజలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా నిక్కచ్చిగా ఉండాల్సిందే, అవి కావాల్సిందే. నేను చూడదలచుకున్న తెలంగాణను కళ్లతో చూడాల్సిందే. నాకు తెలంగాణను మించిన తృప్తి ఇంకొకటి లేదని మనవి చేస్తున్నాను.

ఇక అమరవీరుల గురించి చెప్పాల్సి వస్తే వారి కుటుంబాలకు మనం ఎంత ఇచ్చినా తక్కువే అవుతుంది. వారి బిడ్డలను మనం తిరిగి ఇవ్వలేం. ఆ కుటుంబాలకు జరిగిన క్షోభను మనం కొంత పంచుకోగలం తప్ప మనం మానవమాత్రులం కాబట్టి వారి అమూల్యమైన ప్రాణాలను మనం తిరిగి తీసుకురాలేం. కానీ చంద్రునికో నూలుపోగు అన్నట్లుగా అంత గొప్ప త్యాగం చేసినవారి కుటుంబాలు వీధిన పడవద్దనే మానవతా దృక్పథంతోనే మనం ఈ పథకాన్ని ప్రతిపాదించుకున్నాం. వారికి ఎంత చేసిన తక్కువే కాబట్టి ఇంకా కావాలంటే పెంచడానికి సిద్ధంగా ఉన్నాం. అందుకోసం ఏమైనా సలహాలు ఇవ్వమని కూడా కోరుతున్నాను. వారికి ఎంతైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. డా.గీతారెడ్డి గారు మాట్లాడుతూ 1969లో అమరులైనవారికి కూడా ఇవ్వాలని కోరారు. తప్పకుండా చేస్తాం. ఆ విషయంలో వెనక్కి వెళ్లాల్సిన అవసరం లేదు. Because this phase movement is certainly resurruction of 1969 movement. ఈ దఫా వచ్చిన ఉద్యమానికి మూలమే 1969 ఉద్యమం. చాలా కాలం గడచిపోయింది కాబట్టి ఆ ఉద్యమంలో అమరులైనవారి గురించి వివరాలకోసం చాలా ప్రయత్నం చేశాను. కొంత మంది మిత్రులు అప్పుడు అమరులైనవారి 298 మంది ఫోటోలు ముద్రించిన పుస్తకాలు అందించారు. తెలంగాణ భవన్‌లో మేము సేకరించినవాటిలో వారికి చెందిన ఫోటోలు ఉన్నాయి. తమరు (అధ్యక్షస్థానాన్ని ఉద్దేశించి) కూడా ఆ సేకరణలో భాగం పంచుకున్నారు కాబట్టి ఆ విషయం తమరికి కూడా తెలుసు. వారు ఎక్కడెక్కడ ఉన్నారో వారి చిరునామాలు దొరికినచో శాసనసభ్యులందరూ ప్రభుత్వ దృష్టికి తీసుకుని రండి. తప్పకుండా ఆ కుటుంబాలను కూడా ఇప్పటి అమరవీరులతో సమానంగా ఆదుకుందాం. ఆ విషయంలో ఎటువంటి భేషజాలు ప్రభుత్వానికి లేవని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సభ్యులు చాలా విషయాలు తెలియజేశారు. దానిలో గవర్నర్ గారి ప్రసంగం గురించి మాట్లాడుతూ టిఆర్ఎస్ కరపత్రంలాగా ఉందని, కెసిఆర్ బహిరంగ సభల్లో ఇచ్చే

ప్రసంగం లాగా ఉందని చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో అలా ఉంటేనే కరెక్ట్. అలా లేకపోతే అరాచకం, అప్రజాస్వామికం. ఎందుకంటే ప్రజలు ఎన్నుకున్నది టిఆర్ఎస్ పార్టీని. ప్రజలు రాజకీయ పార్టీకే అధికారమిస్తారు. మా ఎన్నికల ప్రణాళిక, మా ఉపన్యాసాలు, మా హామీలు నచ్చితేనే మాకు అధికారమిచ్చారు. అందుకే గవర్నర్ గారి ప్రసంగం కేసిఆర్ ఉపన్యాసం లాగే ఉంటుంది. అలా ఉండడమే ప్రజాస్వామ్యం, అలా ఉండకపోతే అప్రజాస్వామికం. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో, ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికను చూసే ఓటు వేస్తారు కాబట్టి ఆ పార్టీ ఆ ఎన్నికల ప్రణాళికను అమలుచేయాలి, చేశామని చెప్పాలి. అదే ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఉండాల్సిన మౌలికసూత్రం. నేనూ ఎమ్.ఏ., పొలిటికల్ సైన్స్ చదివినవాడినే. ప్లేటో చెప్పినా, బ్లెంటామ్ చెప్పినా, హెగ్గెల్ చెప్పినా, ఎంత మంది సిద్ధాంతకర్తలు చెప్పినా దీనిని మౌలిక సిద్ధాంతంగా చెప్పారు. ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఏవిధమైన మాటలు చెప్పామో వాటిని తు.చ. తప్పకుండా అమలుచేస్తాం. దానిని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచాం. Governor’s speech is in the right line. దానిలో కూడా ఏమీ తప్పులేదని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రెండోది, మేం సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పాం. భగవంతుడిచ్చిన సర్వశక్తులూ ఒడ్డి ఏ బలహీనవర్గాలకు చెందినవారైతే 85 శాతం ఉన్నారని తమరి ద్వారా సభ్యులకు మనవి చేశామో, లక్షకోట్ల రూపాయలు వారి సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పాం. మనం సొంతగా ఎంత వనరులు సమీకరించగలుగుతాం, కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత సాధించగలుగుతాం, ఇప్పటికే అమలులో ఉన్న పథకాల ద్వారా ఎంత మొత్తంలో నిధులు వస్తాయి, అదనంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత సాధించగలుగుతామో లెక్క వేసిన తరవాతే ఆ మొత్తం కేటాయించాలని నిర్ణయించాం. అల్లాటప్పాగా, ఆషామాషీగా చెప్పలేదు. పకడ్బందీగా మాకు ఒక విజన్ ఉంది. ఆ విజన్‌ను అఖిలపక్ష సమావేశంలో ఆవిష్కరిస్తాను. ఇంకా వివరాల సేకరణలో ఉన్నాం. Once that is completed within the Government, మిమ్మల్నందరినీ పిలిచి ఆ వివరాలు మీ ముందు పెట్టి నిర్ణయం తీసుకుంటాం. మేం ముందుగా చెప్పినట్లుగా లక్షకోట్ల రూపాయలు వారి సంక్షేమానికి ఖర్చు చేస్తాం.

ఎంతో ప్రచారం జరిగినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా దళితులు ఇంకా సమాజంలో దిగువనే ఉన్నారు. ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి మీ గ్రామంలో ఉన్న నిరుపేదలు ఎవరని అడిగితే దళితులని చెబుతారు. భారతదేశంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు

చూసినా అదే పరిస్థితి ఉంది. మన తెలంగాణ రాష్ట్రం దానికి అతీతమేమీ కాదు. ఏ గ్రామానికి వెళ్లినా అదే పరిస్థితి ఉంటుంది కాబట్టి దళితులపట్ల కాస్త ఎంఫసిస్ ఉంటుంది. దళితుల సంక్షేమానికి రాబోయే 5 సంవత్సరాలలో యాభైవేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాం. మిత్రులు దయాకర్ రావు గారు మాట్లాడుతూ మీరు వారికి మూడెకరాల భూమి ఇస్తామన్నారు, ఏ విధంగా ఇస్తారని వారు ప్రశ్నించడం జరిగింది. నూరు శాతం వారికి కేటాయిస్తామన్న విధంగా కేటాయిస్తాం, ఏ విధంగా ఇస్తామన్న దానికి సంబంధించి ప్రభుత్వం దగ్గర కొంత వివరాలున్నాయి, ఇంకా కొంత వివరాలు సేకరించమని నేను అధికారులను ఆదేశించాను. తొందరలోనే ఆ వివరాలు ప్రభుత్వానికి అందనున్నాయి. ఎస్సీలకు కేటాయించనున్న రూ.50వేల కోట్ల రూపాయలలో వారి నియోజకవర్గానికి కేటాయించిన నిధులను ఆయా శాసనసభ్యులే పర్యవేక్షించాల్సి ఉంటుంది. మా పార్టీకి సంబంధించి నామినేటెడ్ సభ్యులతో కలిసి 63, 64 మంది సభ్యులు ఈ సభలో ఉన్నా మిగిలిన నియోజకవర్గాలలో సమానంగా అభివృద్ధి జరగాలి. ఆ విధంగా చేస్తేనే తెలంగాణా రాష్ట్రం సాధించినందుకు ఒక అర్థం పర్థం ఉంటుంది. సమాంతరమైన అభివృద్ధి రాష్ట్రమంతటా జరగాలి కాబట్టి, యాభైవేల కోట్ల రూపాయలు ప్రతి నియోజకవర్గంలో వినియోగించబడాలి కాబట్టి సభ్యులందరి సహకారం లేకుండా అది జరగదు.

12.00 మ. ఈ విషయమై అధికార్లు , మేధావులు, మరియు అఖిలపక్షాలతో సమావేశం ఏర్పాటు చేసుకొని అందరి అభిప్రాయాలకు అనుగుణంగా స్కీమ్స్ రూపకల్పన చేసుకుందాం. నిధులు సద్వినియోగం చేసుకుంటూ మైనారిటీలు, దళితులు, అభివృద్ధికి ఎంతెంత వెచ్చించాల్సి ఉంటుందో తెలుసుకొని ముందుకు వెళదామనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. ఆ ప్రకారం ముందుకుపోదామని మనవిచేస్తున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచబడిన ఫించన్ల పెంపుదలపై ఎన్నికలకు ముందు తెలంగాణ భవనంలో ఫించన్లు ఇవ్వడం ఉద్దేశ్యమేమిటనే దానిపై ఒక రోజంతా చర్చించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా నాకు తెలిసి అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఫించన్లు ఇస్తున్నారు. వితంతువులు, అనాథలు, మరియు విధివంచితులైనటువంటి వారికి ఆలనా, పాలనా ఉండవచ్చు లేకపోవచ్చు అటువంటి వారందరి ఆదరణకు ప్రభుత్వం ఫించన్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అటువంటి వారందరికి నానాటికీ పెరుగుతూ వస్తోన్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం నుండి వారికి ఇప్పటికే అందుతున్న ఫింఛన్ మొత్తాల్ని మరికొంత పెంచాలనే సదుద్దేశ్యంతో వృద్ధులకు వికలాంగులకు ఇచ్చే ఫించన్‌ను రూ.1000/-లకు పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిని తు.చ. తప్పకుండా అమలు చేస్తాం. ఈ పెంచిన మొత్తాల్ని ఎప్పటినుండి అమలు చేస్తారనే విషయాన్ని

గౌరవ సభ్యులు ప్రశ్నించారు. ఈ విషయమై ప్రభుత్వం అధికారుల నుండి ఆర్థిక స్థితిగతులపై గణాంకాల వివరాలు సేకరిస్తున్నాం, పరిశీలిస్తున్నాం, రానున్న కొద్ది రోజుల్లోనే అమలు చేస్తాం. అది ఎప్పటి నుండి అమలు చేస్తామనే విషయాన్ని కూడా ముందుగా తెలియపరుస్తామని తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ విషయంపై అనుమానం ఉంచుకోకూడదని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా వికలాంగులకు ఇచ్చే పింఛన్ మొత్తాన్ని రూ.1500/- కు పెంచుతామని మనవి చేస్తున్నాను. బీడీ కార్మికుల గురించి నాకు చాలా సాన్నిహిత్యం, వారి గురించి అవగాహన ఉంది. వ్యక్తిగతంగా నాకు వారందరి కష్టాలు తెలుసు. చాలీ చాలని కూలీతో బీడీ కార్మికులు అర్ధాకలితో ఉంటూ వారి పిల్లలను కూడా చదివించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. అందుకోసమే బీడీ కార్మికులకు రూ.1000/-భృతి కల్పించాలని నిర్ణయించాము. కానీ ఇందుకు కొంత సమయం కావాల్సి ఉంది. దాదాపు 7లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నట్లున్నారు. ఇంకా వారి సంఖ్య లెక్కించాల్సి ఉంది. అందుకు గాను జిల్లా కలెక్టర్స్‌తోనో లేదా కార్మికశాఖ తోగాని ఒక పద్ధతి ప్రకారం బీడీ కార్మికుల వివరాలు సేకరించి అమలు పర్చాల్సి ఉంటుంది. వారికిచ్చే ప్రజాధనాన్ని సద్వినియోగమయ్యేట్లు ఆ మేరకు బాధ్యత కలిగిన ప్రభుత్వంగా ఒక కచ్చితమైన సమాచారం తెలిసికొని అమలుచేయడం జరుగుతుంది, వీటిపై త్వరలోనే ప్రకటన చేయగలం.

ఇవన్నీ సంక్షేమానికి సంబంధించినవి కాగా, అనంతరం మరికొన్ని విషయాలను పరిశీలిస్తే రైతు రుణాల మాఫీకి సంబంధించి, దేశ చరిత్రలోనే చాలా అరుదుగా రైతు రుణాలు మాఫీ చేశారు తప్ప, ఎక్కడా వీరిని పట్టించుకోరు. కాబట్టి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైన శుభ సందర్భంలో రైతులు తీసుకొన్న రుణాలు మాఫీచేయాలనే నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. అందుకుగాను రుణాలు పొందిన రైతుల్లో వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలు పొందిన రైతుల వివరాలు, బంగారం తాకట్టు ఉంచి పొందిన రుణాల వివరాలు వివరాలు కావాల్సి ఉంది. ఇప్పటికే కొన్ని వివరాలు అందగా, మరికొన్ని వివరాలు అందాల్సి ఉంది. రాగల నాలుగైదు రోజుల్లో పూర్తిస్థాయి వివరాలు సేకరించగలం. మేము చెప్పిన విధంగా రైతులు పొందిన వ్యవసాయపు పంట రుణాలను కచ్చితంగా మాఫీ చేస్తాం. వ్యవసాయం కోసం రైతులు వారి బంగారాన్ని తాకట్టు ఉంచడం ద్వారా పొందిన రుణాలను కూడా మాఫీ చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముందుగా ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో అమలు చేస్తాం. బ్యాంకు వారు మాకిచ్చిన వివరాలు ఆధారంగా రాష్ట్రంలో 26లక్షల కుటుంబాలకు దీని ద్వారా లాభం చేకూర్చబడుతుంది. రాబోయే కొద్ది రోజుల్లో అమలు చేస్తామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం రైతులకు సరఫరా చేయాల్సిన విత్తనాలకు సంబంధించి మిత్రులు దయాకర రావుగారు మాట్లాడుతూ, రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే వర్షాలు రావాల్సి ఉండగా ఇంకా రాలేదు, వర్షాలు వచ్చి విత్తేందుకు విత్తనాలు అందక రైతులు ఇబ్బందిపడుతున్న సందర్భం రాలేదు. రైతులకు అవసరమైన మేరకు సకాలంలో విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(సభ్యులు ఎ.దయాకరరావు మైకు లేకుండా గతంలో రైతులు విత్తనాలు కొరత కారణంగా ఇబ్బందులు పడ్డారు, ఇకముందు జరగకూడదు అని అన్నారు. )

మంచిది, అటువంటి పరిస్థితి రాదు. గతంలో నేను స్వయంగా ఇటువంటి పరిస్థితులను చక్కదిద్దడం జరిగింది. మెదక్ జిల్లానుండి పండిస్తోన్న సోయాబిన్స్ పంటకు ఇతర ప్రాంతాల్లో మంచి గిరాకి ఏర్పడింది. సోయాబిన్ విత్తనాలు పొందేందుకు 33శాతం మేరకు అడ్వాన్స్ చెల్లించాల్సిన పరిస్థితి గతంలో ఉండేది, నేడు ఆ పరిస్థితి ఉండదు. రద్దుచేశాం, ఆమేరకు అధికారులతో, సమీక్షించడం కూడా జరిగింది. కాబట్టి ఆ సమస్యలు ఉండవు. నల్గొండ, మరియు మెదక్ జిల్లాలకు రైతులకు అందించే వరివిత్తనాల సరఫరాలో చెల్లించాల్సిన సబ్సిడీని కేంద్రప్రభుత్వం రద్దుచేసింది, చాలా సంతోషం. అలా కాకుంటే విత్తనాలు పొందేందుకు రైతులు చెల్లించాల్సిన సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా ఉత్తర్వులు జారీచేస్తుంది.

ఇక సాగునీటి సరఫరాలో తెలంగాణకు జరిగిన వివక్ష ఘోష అంతా ఇంతా కాదు, విశాలమైనది. దీనిపై అందరితో పాటుగా ఒకరిగా నేనుకూడా కొన్ని పాటలు వ్రాశాను (గోదావరి కృష్ణమ్మ మనబీళ్లకు మళ్లాలి, పచ్చటి మాగాణుల్లో పసిడి సిరులు పండాల్లి ( సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలి ( స్వరాష్ట్రంలో తెలంగాణ స్వర్ణయుగం కావాలి. ( మా సర్వ శక్తులు ఉపయోగించైనా సరే తెలంగాణ స్వర్ణయుగం కచ్చితంగా కావాలి. ఇది చేసి చూపుతాం, పసుపు పచ్చ తెలంగాణను చూపుతాం. ఆ మేరకు ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను.

(ఆకుపచ్చ, పసుపు పచ్చ అంటూ సభలో నవ్వులు )

తెలంగాణలో పసుపుకూడా పండుతోంది.

మనందరం కలిసి పోరాటం చేయడం వల్లనే తెలంగాణ వచ్చింది, భవిష్యత్తులో కూడా మనందరం కలిసి పనిచేసి తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలి. గోదావరి జలాలను అధికారికంగా చేసిన కేటాయింపు, ఉత్తర్వుల పూర్వకంగా ఉన్న కేటాయింపులు చూస్తే, చిన్న, మధ్య, మరియు భారీ కేటాయింపుల ద్వారా సమైక్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపించిన గణాంకాలు ప్రకారం 900 టిఎంసీల జలాలు. ఇది అధికారిక లెక్క. ఆ లెక్క ప్రకారం సమైక్యాంధ్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన నీటి వివరాలు. కానీ నీటి పంపకంతో తెలంగాణ ప్రజలుకు ఏ మేరకు బాధ ఉంటుందో చూడండి. ఇదంతా మన దురదృష్టం అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కృష్ణానది నుండి నికర జలాల కేటాయింపుకు వస్తే అధికారిక లెక్కల ప్రకారం 300టిఎంసీల నీరు మనం తీసుకున్నాం.

మిగులు జలాలవిషయానికొస్తే కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎస్ఎల్‌బిసీకి 75 టిఎంసీల నీటిని మాత్రమే వాడుకునే వెసులుబాటు ఉండేది. అధికారిక సమైక్యాంధ్ర లెక్కల ప్రకారం మొత్తం 975 టిఎంసీల నీటిని మనం వినియోగించుకునే పరిస్థితి ఉండి ఉండగా నేడా పరిస్థితి ఉండదు. ఎందుకంటే మన రాష్ట్రం ఏర్పడింది కనుక మన అవసరాలకనుగుణంగా ఇంకా ఎక్కువ నీరు వాడుకోవాల్సి ఉంటోంది. దానికోసం ప్రయత్నిస్తాం, మనం వదులుకోం., అందుకోసం మనందరం ప్రయత్నిద్దాం. 1275 టిఎంసీల నీరు మన తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఉంటే 1కోటి 30 లక్షల ఎకరాల భూమి సస్యశ్యామలం కావాల్సి ఉంటుంది. కానీ అటువంటిది జరగలేదు. దానికి ఎవరు కారకులో చరిత్ర ఉంది. ఆ విషయాన్ని నేను వక్రీకరించుకోతలచుకోలేదు. ప్రస్తుత మన కర్తవ్యం ఏమనగా అనుభవజ్ఞులు, మేధావులు, నీటిపారుదల శాఖ పదవీ విరమణ అధికార్లు సలహాలు తీసుకోండి, మరియు ప్రభుత్వానికి గౌరవ సభ్యులు నుండి చక్కటి సలహాలివ్వండి వాటన్నింటినీ ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

ఎస్ఆర్ఎస్‌పికి దిగువున ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో కలిసే ప్రాంతంలో నదిపై నిర్మించే ప్రాజెక్టు చాలా ప్రాముఖ్యత ఉంది ఆచోట ఎన్నడైనా నీరు ప్రవహించకుండా ఉండి ఉండిన దాఖలాలు చరిత్రలో లేదు. అటువంటి జీవనది కాళేశ్వరంలో కలిసే ప్రాంతం నుండి ఎగువనున్న తెలంగాణ ప్రాంతం గురించి మనం ఆలోచించాలి. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, ఇవి నాలుగు గోదావరి నది పారివాహక ప్రాంతంలో నూరు శాతం ఉన్నాయి. అక్కడ కురిసే ప్రతి వర్షపు బొట్టు గోదావరి నదిలోకి వెళ్తుంటుంది. హైదరాబాద్, రంగారెడ్డి,

నల్గొండ, మహాబూబ్‌నగర్ జిల్లాల్లో పడిన వర్షపు నీరు కృష్ణానదిలోకి వెళ్తాయి. వీటికి మధ్యలో ఉన్న వరంగల్, ఖమ్మం జిల్లాలోని వర్షపు నీరు సగభాగం కృష్ణా మరియు సగభాగం గోదావరి నదుల్లో కలుస్తుంటాయి. జాతీయ, అంతర్జాతీయ సూచికల ప్రకారంగా చూస్తే ఖమ్మం మరియు వరంగల్ జిల్లాలకు కృష్ణా మరియు గోదావరి జలాలు పొందే హక్కు ఉంటుంది. సభ్యులు జానారెడ్డిగారు గతంలో చెప్పిన విధంగా ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలి. అది నూరు శాతం నిజం. అట్లానే వారనట్లు గతంలో సృష్టించబడిన ఏ ఒరవడి కూడా తెలంగాణకు సరిపడదు. Now Telangana needs to be re-invented and reoriented. తెలంగాణకు కొత్త ఆలోచనలు కనిపెట్టాలి. కొత్త వరవడితో, క్రొంగొత్త కాంక్ష, ఆలోచనలతో తెలంగాణ కళ్లతో తెలంగాణ ఆవిష్కారం కావాలి. అది తెలంగాణలో నీటిపారుదల విషయమే కావచ్చు, విద్యుత్‌చ్ఛక్తి ప్రాజెక్టు కావచ్చు మరేదైనా కావచ్చు కచ్చితంగా Telangana needs to be re-invented. Telangana should be re-oriented. It should be relevant to Telangana. It should be in the context of Telangana. It cannot be other than the context of Telangana. ఆ నేపథ్యంలో తెలంగాణ అన్నీ పాలసీలకు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాల్సి ఉంది ఒక్క అధికారంతోనే కాదు నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్నవాడిని కొత్త ఒరవడిని రచించే పద్ధతుల గరించి నేను ప్రతిపక్షాలన్నింటినీ అందరిసభ్యులను కోరేదేమనగా వారి వారి సహకారాన్ని అర్థిస్తున్నాను. ఎందుకంటే ఒక్క తప్పు జరిగితే ఆ తప్పు తరతరాలకు పోదు. ఆ తప్పు నేను చేయదలచుకోలేదు. కచ్చితంగా భవిష్యత్తు తెలంగాణకై అడుగువేసే సమయంలో మనందరం కూడా మన అభిప్రాయాలను కలబోసుకోవాలి. ఏకీకృతంగా పనిచేయాల్సి ఉంటుంది.

తెలంగాణ బాగుపడడమే మాకు తృప్తి తప్ప మరొకటి లేదు. ఒక వ్యక్తిగా తెలంగాణ సాధించామన్న కీర్తే వెయ్యి జన్మల పుణ్యంగా భావిస్తున్నాను. సంపాదించుకున్న తెలంగాణను చక్కదిద్దుకునే అవకాశం కల్గడమనే భాగ్యం కన్నా నా జీవితానికి మరేంకావాలి. తెలంగాణ అభివృద్ధి జరగాలి, తప్ప మరోఆలోచన లేదు. ఆవిధంగా ముందుకు పోదాం.

12.20 మ. అందుకే మాకు గర్వం లేదు. మాకు ఇగోస్ లేవు. ఎటువంటి భేషజాలు లేవు. పిచ్చి పిచ్చి ఆలోచనలు అంతకన్నా లేవు. We are with an open mind. తెలంగాణా ప్రతి విషయంలో సృష్టించబోయే కొత్త ఒరవడిలో మనమందరం భాగస్వాములమౌదాం. మనమందరం పాత్ర వహిద్దాం. మనమందరం పాత్రదారులవౌదాం. అందరం సూత్రదారులమౌదాం. రాబోయే వారం, పది రోజుల్లోనే... బహుశా నాలుగైదు సార్లు మీకు ట్రబులిస్తాను కావొచ్చు. రాబోయే నాలుగైదు రోజుల్లోనే.. ఎందుకంటే లక్ష్మణ్‌గారు చెప్పారు.

ఇరిగేషన్ నుండి కొద్దిగా డీవియేట్ చేస్తున్నాను. I will come back. ఈ మాట ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే - కొన్ని అర్జంటుగా తీసుకోవాల్సిన నిర్ణయాలున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో తెలంగాణా విద్యార్థులు మెడికల్ సీట్లు కోల్పోయే ప్రమాదముంది. అలాగే, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయముంది. చాలా మంది సభ్యులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. దాని విషయంలో ఇమ్మీడియట్‌గా స్పందించాలి. అడ్మినిస్ట్రేషన్ లేదు. అయినా కూడా సమయస్ఫూర్తి కావాలి. ఆఫీసర్లు లేరని ఊరుకుంటే కాదు. ఉన్న ఆఫీసర్లందరూ కలిసి కొన్ని సత్వర నిర్ణయాలు చేయాలి. లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు పోతుంది. ఆ భయం మాక్కూడా ఉంది. కాబట్టి, నిన్న బిఏసీలో అనుకున్న ప్రకారం రేపటికి శాసన సభ, శాసన మండలి కార్యక్రమాలు ముగించుకుంటాము. ఇమ్మీడియట్‌గా 15, 16 తేదీల్లో ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టాల్సిందే. అధికారులను మీటింగ్‌కు పిలవాల్సిందే. లెక్కలన్నీ మన ముందు పెట్టుకోవాల్సిందే. ఏది ఏం చేస్తామో సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలి. ఎవర్నో నిర్ణయం తీసుకోమని, ఎవర్నో బ్లేం చేద్దామనే విధానం పనికి రాదు. అది రాజకీయం అవుతుంది. అది పనికిరాదు. అలాంటి రాజకీయాలకు చాలా టైముంది. ఆ బ్రిక్ బ్యాటింగ్‌కు చాలా టైముంది. ఎందుకంటే భగవంతుని దయవల్ల.. మనమందరం చాలా కష్టపడ్డాం. మీకందరికీ తెలుసు. వరుస ఎన్నికలొచ్చి రాజకీయ పార్టీలకు ఇబ్బందులయ్యాయి. కానీ, భగవంతుని దయవల్ల మనకు లభించిన గొప్ప అవకాశమేమంటే మధ్యలో ఈ ఒక్క జీహెచ్ఎంసీ ఎన్నిక తప్ప, ఏవో కొన్ని టిట్ బిట్స్ అక్కడక్కడ మిగిలిపోయిన పంచాయతీలు, మున్సిపాలిటీలు తప్ప, ఐదు సంవత్సరాల వరకు రాజకీయ వ్యవస్థ పరిశుభ్రంగా ఉంది. ఏ ఎలక్షన్ లేదు. కాబట్టి, మంచిగా ఉన్నాం. శుభ్రంగా ఉన్నాం. ఏ రాజకీయ వత్తిళ్లు లేవు. కాబట్టి, ఐదు సంవత్సరాల దాకా క్లీన్‌గా, అద్భుతంగా మనం పని చేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి, అందరం కలిసి చివరి సంవత్సరంలో రాజకీయాలు చేసుకుందాం. మేం తప్పులు చేస్తే, మా వల్ల మంచి జరగకపోతే, మేం పథకాలను ఇంప్లిమెంట్ చేయలేకపోతే, ఆ బ్లేం గేమ్ అంతా ఫోర్త్ ఇయర్‌లో పెట్టుకుందాం. అప్పుడు ప్రజలు జడ్జిమెంట్ చెబుతారు. ప్రజా కోర్టులోకి పోతాం. కానీ, ఈ నాలుగు, నాలుగున్నర సంవత్సరాలు అద్భుతంగా ప్రజల కొరకు పని చేద్దాం. కొత్త రాష్ట్రం కోసం గొప్ప బాటలు వేద్దాం. దాన్లో మనందరి శక్తిని, మనందరి మేధా సంపత్తిని వాడుకుందామని మనవి చేస్తున్నాను.

కాళేశ్వరం మరియు అప్‌లో ఉండే ఏరియాల్లో కొద్దిగా సిస్టం మనకు క్రియేట్ ఉంది. సరే, పాత ప్రాజెక్టు అబాండన్ అయ్యింది. ఇచ్చంపల్లి పెండింగ్‌లో ఉంది. గోదావరి మల్టీ పర్పస్ ప్రాజెక్టు రూపు దాల్చలేదు. దేవనూరు రద్దు చేయబడింది. కానీ ఆ బాధంతా మనకుంది. ఇప్పుడందుబాటులో ఉన్నది.. తలపోతలు, వలపోతలు ఇప్పుడు లాభం లేదు. కర్తవ్యం మన

ముందుంది. ఏం చేద్దామన్నది ఆలోచించుకోవాలి. గోదావరి, కాళేశ్వరం అప్ ఉండే సిస్టంలో మనకు ఆల్‌రెడీ నిజాం సాగర్ ఉంది. దానికి సప్లిమెంటేషన్ కట్టేటటువంటి సింగూరు డ్యాం ఉంది. దాని తరువాత నిజాంసాగరుతోబాటు, ఎస్సారెస్పీ ప్రాజెక్టు ఉంది. దాని క్రింద మిడ్ మానేరు డ్యాం ఉంది. తరువాత లోయర్ మానేరు డ్యాం ఉంది. అప్పర్ మానేరు ప్రాజెక్టు ఉంది.

అట్లాగే, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి సదర్‌మాచ్ ప్రాజెక్టు ఉంది. అట్లాగే, ఆదిలాబాద్‌కు నీళ్లిచ్చే సరస్వతి కెనాల్ ఎస్సారెస్పీ నుండి ఉంది. అదిలాబాద్‌లో కడెం ప్రాజెక్టు ఉంది. ఆదిలాబాద్‌లో నిర్మాణమైనటువంటి కొన్ని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులున్నాయి. సాత్‌నాలా ఉంది. నిజామాబాద్‌లో కౌలాస్‌నాలా ఉంది. ఇట్లా కొంత సిస్టం క్రియేటైఉంది. ఎల్లంపల్లి బ్యారేజీ ఇప్పుడు వచ్చింది. అది కూడా కొంత నిర్మాణంలో ఉంది, కంప్లీట్ కావాల్సిన అవసరముంది. ఈ సిస్టం కాళేశ్వరం అండ్ అప్ క్రియేట్ అయ్యి ఉంది. దీని ద్వారా ఆ నాలుగు జిల్లాలకు నీళ్లివ్వడానికి ప్రయత్నం జరుగుతోంది.

ఆదిలాబాద్‌కు సంబంధించి, I would like to place it on record. సభ్యులక్కూడా తెలవాల్సిన అవసరముంది. ఆదిలాబాద్, ఖమ్మం రెండు జిల్లాల్లో దాదాపు 48 నుండి 49 పర్సంట్ occupied by forest. అటవీ భూములుంటాయి. మిగిలిన 50 శాతంలో, ప్రత్యేకించి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ కంటాలు, పట్టణాలు, కమ్యూనిటీ అవసరాలకు, రోడ్లు వగైరా అవసరాలకు పోగా, ఆదిలాబాద్‌లో సాగుకు నికరంగా మిగిలేది మాత్రం ఖచ్చితంగా 40 శాతానికి లోపే ఉంటుంది. అక్కడ అస్సాంలోని చిరపుంజి తర్వాత, భారతదేశంలోనే అత్యధికంగా 12 ఇంచ్‌ల వర్షపాతం కురిసే జిల్లా ఆదిలాబాద్ జిల్లా. అది తెలంగాణాకు కాశ్మీర్‌లా ఉంటుంది. గత ప్రభుత్వాలు చేసిన తప్పుల వల్ల అక్కడే ఇవాళ కరువుతో చస్తున్నాం. అక్కడికి ఎక్కడినుంచో అంటే గోదావరి నుండో, ప్రాణహిత నుండో నీళ్లు ఎత్తిపోయాల్సిన అవసరం అక్కడ లేదు. అది మొత్తం వాగుల మయం. భైంసా నుండి కాగజ్‌నగర్ వరకు సలివాగు, పట్టివాగు, సుద్దవాగు, స్వర్ణవాగు అట్లా వాగుల పేర్లు చదువుతుంటే దాదాపు 20, 30 వాగులుంటాయి. వాటికి అడ్డుకట్టలు వేసి, అక్కడ కురిసేటటువంటి వర్షాన్ని నిల్వ చేయడానికి పూనుకోవాలి. అక్కడ కట్టినటువంటి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా చాలా దుస్థితిలో ఉంది. ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నప్పుడు అక్కడున్న మిత్రులు నాకు చెప్పారు. ప్రాజెక్టులు కట్టినా కాలువలు లేవు. కాలువలున్నచోట్ల ప్రాజెక్టులు లేవు. పోలం అనే

ప్రాజెక్టు ఉంది. ఆ కట్టిన వాటిని సెటర్‌రైట్ చేసి లెన్‌లోకి తేవడం, ఇంకో ఏడో, ఎనిమిదో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తే, ఒక్క ఇంచ్ కూడా మిగలకుండా సత్వరం టొట్ట gestation serial listలో ఆదిలాబాద్ జిల్లా వస్తుంది. ఆ టార్గెట్ సాధించుకోవచ్చు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి అక్కడికి ఇరిగేషన్ వ్యవస్థను పరిపూర్ణం చేసుకోవచ్చు. అదంతా కూడా రెండు, మూడు వేల కోట్ల రూపాయల వ్యయంతో పూర్తవుతాయి. దానికి మా ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. మీ సలహాలు కూడా స్వీకరిస్తాము. ఆ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ కూడా జరుగుతుంది.

అదే పద్ధతిలో ఉన్నటువంటి సిస్టంకు అదనంగా ఇంకా ఏమేం చేయాలి? ఎస్సారెస్పీ నుండి వచ్చే మెయిన్ కెనాల్ దాని కెపాసిటీ సరిపోవడం లేదు. ఎస్సారెస్పీ స్టేజ్-2లో నిన్న మిత్రులు దయాకర్‌రావు గారు కూడా చెప్పారు. తమరి కాన్‌స్టిట్యూయెన్సీ భూపాలపల్లిలో కూడా కాల్వలున్నాయి. అక్కడ తుమ్మచెట్లు మొలిచాయి గానీ, నీళ్లు రావడం లేదు. కాల్వలు తవ్వి ఇరవై ఇరవైదు నెల్ల పొద్దయిపోయింది గానీ నీళ్లు రాలేదు. వస్తాయన్న ఆశ లేదు. అది అశాస్త్రీయంగా ఉంది. నిజానికి వరంగల్ జిల్లాకు నీళ్లు రావా అంటే ఒకటి కాకతీయ కాలువ సామర్థ్యం సరిపోదు. రెండవది, వరంగల్ జిల్లా ప్రారంభంలో ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ఉండాలి. అది లేదు. కానీ, ఇప్పటికి కూడా ఎస్సారెస్పీలో వచ్చే వాటర్ కంటే, గోదావరిలో మనకు కేటాయింపులున్నాయి కాబట్టి, నిజంగా వరంగల్ జిల్లా సస్యశ్యామలం కావాలంటే, మేం ప్రజలకిచ్చిన వాగ్దానం మేరకు వరంగల్‌లో two constituenciesలో రెండు అర్బన్ సెగ్మెంట్లు ఉన్నాయి. Warangal East, Warangal గ్విట్ట పది నియోజకవర్గాలను మనం కలలు కంటున్న ప్రకారం, పార్టీ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం పది లక్షల ఎకరాలకు వరంగల్ జిల్లాలో నీళ్లురావాలి. దానికి కాంతానపల్లి, దేవాదుల ప్రాజెక్టులు రెండింటినీ ఇప్పుడున్నటువంటి పద్ధతిని కొంత వరకు మార్చి, మనమనుకున్నట్లుగా నూతన ఒరవడిలోకి తీసుకువచ్చి, దాన్లో ఫిటింగ్ చేసి, పెట్టిన పెట్టుబడులు వృథా కాకుండా ఎట్లా ఇంటిగ్రేట్ చేసుకోవాలో ప్లాన్ చేసుకుని, మనకు రెండు పెద్ద ప్రాజెక్టులు వరంగల్ జిల్లాలో రావాలి. ఒకటి నేను చెప్పిన 50 శాతం గోదావరి బేసిన్ నుండి పారేటట్లుగా, ఇంకొకటి కృష్ణా బేసిన్ నుండి పారేటట్లుగా 50, 50 టిఎంసిలు నిల్వ ఉండేటట్లు మనం ప్రాజెక్టులు కట్టుకున్నట్లయితే, ఆ జిల్లాలు శాశ్వతంగా సస్యశ్యామలమయ్యే అవకాశం ఉంటుంది. నేను త్వరలోనే వరంగల్ జిల్లా గౌరవ శాసన సభ్యులను, అక్కడున్న మంత్రులను, ఎంపీలందర్నీ పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేస్తాను. ఆ సమావేశంలో అందరం కలిసి ఆ ప్లాన్స్, ఆ కాంటూర్స్, లెవల్స్ విషయంలో

ఇరిగేషన్ నిపుణులిచ్చే సలహాలను తీసుకుని మీరే దానిపై ఒక నిర్ణయం చేయండి. మీరిచ్చే ఆదేశాల ప్రకారమే ప్రభుత్వం అమలు చేస్తుందని గౌరవ శాసన సభ్యులకు, ముఖ్యంగా వరంగల్ జిల్లా శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇట్లా చేసుకుంటే అధ్యక్షా..ఎస్సారెస్పీ, కాళహస్త, ప్రాణహిత కలిసిన తర్వాత ఉండే కాళేశ్వరం, ఆ పైన ఉండే అప్‌లో ఉన్నటువంటి సిస్టంని ఎట్లా ఇండికేట్ చేయాలి, కొత్తవి ఎట్లా తేవాలి అనే విషయంలో కొన్ని ప్లాన్లున్నాయి. కొంచెం విస్తీర్ణం పెద్దగా చేసుకుంటే, మరొక 14, 15 వేల ఎకరాలకు కౌలాస్‌నాలాను విస్తరించే అవకాశముంది. నిజాంసాగర్ ప్రాంతంలో వేంపల్లి మత్త ఉంది. దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఇంకో పది వేల ఎకరాలకు నీరొచ్చే ఆస్కారముంది. లెండి కెనాల్ మనకూ, మహారాష్ట్రకు మధ్య పెండింగులో ఉన్నాయి. మహారాష్ట్రతో ఎంటరై దాన్ని కంప్లీట్ చేసుకుంటే బాగుంటుంది. అది గత ప్రభుత్వాలు చేయలేదు. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వం, తెలంగాణా రాష్ట్రం కాబట్టి, దాన్ని పూర్తి చేసుకుంటే, నిజామాబాద్ జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో 20, 30 వేల ఎకరాలకు నీరొచ్చే ఆస్కారముంది. దాన్ని మనమందరం కూర్చుని చర్చించే ఆస్కారముంది.

అట్లాగే ఆదిలాబాద్ జిల్లాలో సదర్‌మాట్ పెద్దది చేసుకుంటే, ఇంకో 20 వేల ఎకరాలకు నీరొచ్చే ఆస్కారముంది. అదేవిధంగా కడెం యొక్క సామర్థ్యం పెంచుకోవాలి. ఉన్నంతవరకు కడెంను పెద్దగా చేయలేము. కానీ, కడెం ప్రాజెక్టు కెనాల్ ఫ్లడ్ పైన వచ్చే రివర్. ఆదిలాబాద్ జిల్లాలో రెండు నదులున్నాయి. పెన్‌గంగ కావొచ్చు, అదేవిధంగా కడెం కావొచ్చు. అది కూడా 25, 30 టిఎంసిల నీళ్లు భళ్లున సర్ప్లస్ అయిపోతుంది. సీదా ధవళేశ్వరం పోతుందే తప్ప, మధ్యలో 500 కిలోమీటర్ల మేర ఎక్కడా ఒక్క ఆనకట్ట కూడా లేదు. కాబట్టి, కడెం మీద ఫారెస్టు డిపార్టుమెంటు వాళ్లు కూడా ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ below 5 TMC వుంటే వాళ్లు పర్మిషన్ ఇస్తారు. Wild Life Protection దృష్ట్యా వాళ్లకు కూడా ఇంట్రస్ట్ ఉంటుంది కాబట్టి, ఈ కడెం అండ్ అప్ రెండు, మూడు రిజర్వాయర్లు కట్టుకున్నట్లయితే..... 5 టిఎంసిల లోపు మూడుకు బదులు నాలుగు రిజర్వాయర్లు కట్టుకున్నట్లయితే ఆ నీళ్లు సేవ్ అయితే, కడెం క్రింద ఉండే ఆయకట్టు స్టెబిలైజ్ అవుతుంది.

వెల్లంపల్లి బస్టాండ్‌లో ఎన్టీ రామారావు గారు వేసిన ఫౌండేషన్ స్టోన్ ఇప్పటికి కూడా మన తెలంగాణా ప్రజలను, రైతులను వికృతంగా వెక్కిరిస్తూ ఉంటోంది. చెన్నూరు

నియోజకవర్గంలో మందాకిని కాలువకు పునాది రాయి వేస్తే అది పునాది కాడనే ఉంది. ఈ రోజు ఆ మందాకిని కాలువ మళ్లా మందాకిని లాగా పోయే ఆస్కారం కూడా ఈ కడెం దాకా మీద మనం ఇంకో 20 టిఎంసిలు ఎక్కువ స్టోర్ చేస్తే, చెన్నూరు నియోజకవర్గానికి కూడా నీళ్ళొచ్చే అవకాశముంది.

దాని తరువాత, లోయర్ పెన్‌గంగా.. దీని విషయంలో ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నాం. ఉద్యమకారులు కూడా మొత్తుకుంటున్నారు. మహారాష్ట్ర శాసన సభ్యుడు ఆమరణ నిరాహార దీక్ష చేస్తే, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర అసెంబ్లీలో స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఆ వార్త హిందూలో ప్రచురితమైంది. ఇదే శాసన సభలో నేను ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అక్కడి నుండి చూపించడమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. వాళ్ల వాటా డిపాజిట్ చేయడం లేదు. అందువల్ల ఈ ప్రాజెక్టు ముందుకు పోవడం లేదు అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇప్పుడు మనం తెలంగాణా రాష్ట్రంగా ఏర్పడ్డాం కాబట్టి, ఆ దుస్థితి మనకుండదు కాబట్టి, ఖచ్చితంగా మనం మహారాష్ట్ర ప్రభుత్వంతో వెంటనే సంప్రదించి, లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు సత్వరం వచ్చేటట్టు చేసుకుంటాము. ఎందుకంటే ఆదిలాబాద్ మిత్రులు కూడా ఇక్కడున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో తాంసీ, బేలత్, జైనా అనేటటువంటి మూడు మండలాల్లో ప్రతి సంవత్సరం.. అద్భుతమైన భూములు అక్కడ ఉంటాయి. నేను కూడా వరదలొచ్చినప్పుడు అక్కడికి పోవడం జరిగింది. పెరుగులా ఉంటుంది. పెరుగు కలుపుకుని తినొచ్చా అన్నట్టు ఉంటుంది అక్కడి నల్ల నేల, రేగడి మన్ను. చూస్తూనే చాలు మనకు అద్భుతమనే పద్ధతిలో ఉంటుంది. మంచి పంటలు పండుతాయి. ఆ మూడు మండలాల్లో సోయాబీన్, కాటన్, మిర్చి లాంటి కాస్ట్‌లీ పంటలు వేస్తారు. ప్రతి సంవత్సరం పెన్ గంగ పొంగి రావడం, వరదల్లో పంటలు కొట్టుకునిపోవడం జరుగుతోంది. ఒక్కసారి లోయర్ పెన్‌గంగ పూర్తయితే, ఆ వరదల బాధ తప్పుతుంది. అట్లాగే ఈ మూడు మండలాల్లో దాదాపు 60, 70 వేల ఎకరాలకు నీళ్లొస్తాయి. ఆ విధంగా దాన్ని కూడా పూర్తి చేసుకుంటాము. ఏవైతే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టబడివున్నాయో, వాటిని కూడా పూర్తి చేసుకుంటాము. అట్లా ఆదిలాబాద్ సమస్య పరిష్కారమౌతుంది.

ఈస్ట్ మెదక్‌కు మిడ్ మానేరు ప్రాజెక్టు నుండి నీళ్ల తీసుకువచ్చే ఆస్కారముంది. నల్గొండ జిల్లాలోని ఆలేరు, భువనగిరి, సిద్దిపేట, దుబ్బాక, మెదక్, గజ్వేల్ ప్రాంతాలకు కొంత వరకు నీళ్ల తీసుకునేందుకు మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా మనకు ఆస్కారముంది. ఉత్తర

తెలంగాణా జిల్లాలో ఉన్నటువంటి వెస్ట్ మెదక్‌లో నల్లవాగు ప్రాజెక్టు చిన్నది ఒకటి ఉంది. అట్లాగే సింగూరు ప్రాజెక్టు ఫ్రీ కావాల్సిన అవసరముంది. ఒక్కసారి హైదరాబాదుకు నీరు కృష్ణా నుండి వస్తే, సింగూరు ఫ్రీ అయిపోతే, అది నిజామాబాద్ ప్రజలకు, మెదక్ జిల్లా ప్రజలకు అంకితమైపోతుంది. ఆ కల త్వరలోనే నెరవేరాలి. కృష్ణా నుండి ఆదిలాబాద్‌కు నీళ్లు రావాలి. ముందు నేను సౌత్ తెలంగాణాలోని ప్రాజెక్టుల గురించి చెబుతాను. ఆ విధంగా సింగూరు ప్రాజెక్టు ఫ్రీ అయితే, వెస్ట్ మెదక్, నిజామాబాద్, ఎరస్ట్‌వెల్ నిజాంసాగర్ ఆయకట్టు సంపూర్ణమౌతుంది కాబట్టి, దాన్ని ఆ విధంగా చేసుకోవాలి. అట్లాగే నిజామాబాద్ జిల్లాలోని ఇతర ప్రాంతాలు గానీ, కరీంనగర్ జిల్లాలో కాంటూర్ లెవల్లో కాలువ పోతోంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్, కాకతీయ మెయిన్ కెనాల్‌ను ఇప్పుడున్న సామర్థ్యం కన్నా రెండింతలు పెంచుకోవాల్సిన అవసరముంది. దాని మీద వార్ ఫుటింగ్‌తో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది. నేను అఖిల పక్ష సమావేశానికి పిలిచి, ఎంత తీసుకుందా, ఏం తీసుకుందామనేది చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకుందాం. మీరందరి సూచనల మేరకే పెద్దగా కూడా చేసుకుందాం. కరీంనగర్ జిల్లా Rice Bowl of Telangana అయ్యే అవకాశముంటుంది. అన్ని జిల్లాలకు ఆ ఆస్కారం తక్కువ ఉంటుంది. కానీ, గ్రావిటీ విషయంలో కాలువ పెద్ద దూరం వస్తుంది కాబట్టి, చిన్న చిన్న లిఫ్టులు ఏర్పాటు చేస్తే, కరీంనగర్ జిల్లా 100 పర్సంట్ ఇరిగేట్ అయ్యే ఆస్కారముంది. కాబట్టి, ఆ జిల్లాలో ఆ విధమైన ఇరిగేషన్ వచ్చేటటు వంటి ఆస్కారముంటుంది. ఈ విధంగా గోదావరిలో మనకు కేటాయించిన 900 కేటాయింపులు కాకుండా, గోదావరిలో అపారమైన మిగులు జలాలున్నాయి. ఇంకో రెండు, మూడు వందల టిఎంసీల నీళ్లు మనం తీసుకోవాలన్నా పెద్ద సమస్య లేదక్కడ. పొరుగురాష్ట్రం నుండి కూడా ఆ సమస్య మనకు రాదు. అధ్యక్షా, కృష్ణా నదికి సంబంధించి 377 టిఎంసీల నికర జలాల కేటాయింపు మనకుంది. దీని మీద అన్నీ మోకాళ్లడ్డుయ్యాయి. అప్పర్ కృష్ణా ఆగమైపోయింది. భీమా అబాండాన్ అయిపోయింది. నందికొండ ప్రాజెక్టుపై నాగార్జున సాగర్ ......... నాగార్జున సాగర్ కట్టవలసిన ప్రదేశమది కాదు. ఇప్పుడున్న ప్రదేశం నుండి 19 కిలోమీటర్ల ఎగువన ఏలేశ్వరం అనే విలేజ్ దగ్గర కట్టాలి. కానీ, అప్పుడు మన పెద్దలు ఎందుకు ఒప్పుకున్నారో అప్పటికది జరిగింది. ఒరిజినల్‌గా అధ్యక్షా.. because I want to place it on record in the First Session of the Telangana Assembly. అధ్యక్షా, నిజాం గవర్నమెంట్ ఉన్నప్పుడు, బ్రిటీష్ పాలిత మద్రాసు రాష్ట్రం ఉన్నప్పుడు తొలినాళ్లలో ఈ నందికొండ ప్రాజెక్టు మీద కమిటీ వేస్తే 60 టిఎంసీలు మద్రాసు రాష్ట్రానికి అంటే మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్న ఆనాటి ఆంధ్రా ప్రాంతానికి, 180 టిఎంసీలు తెలంగాణా ప్రాంతానికి కేటాయించాలన్నారు.

ఆ తదనంతరం అది మారి 180 నుండి 160 అయ్యి, ఆంధ్రాకి 80 టిఎంసీలకు మారింది. 1954 నాటి ఫొటోలు నా దగ్గర ఉన్నాయి. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఆనాడు దేశ ప్రధానమంత్రి గారు నాగార్జునసాగర్‌కు ఫౌండేషన్ స్టోన్ వేయడానికి వస్తే అది 132 TMC, 132 TMCలు అయ్యింది. అంటే ఎడమ కాలువకు 132 TMCలు, కుడి కాలువకు 132 TMCలు అంటే, మళ్లీ ఎడమ కాలువలో ఉన్న 132 టిఎంసీల్లో మళ్లీ 25 టిఎంసీలు దెబ్బకొట్టింది. ఆ 25 టిఎంసీలు జగ్గయ్యపేట, నందిగామ తదితర ప్రాంతాలకని చెప్పి మళ్లీ 25 టిఎంసీలు కట్ చేశారు. పాలేరు మీదుగా ఇంకా 10 కిలోమీటర్లు పోవాల్సిన కాలువ ఇల్లెందు, గార్ల వరకు పోవాల్సిన కాలువ అలైన్‌మెంట్ మార్చారు అక్కడ కూడా మోసం జరిగింది. నాగార్జున సాగర్ ఎడమ కాలువలో 132 టిఎంసీలు ఇస్తామని చెప్పి .. I wanted it to be on record. అందుకోసమే నొక్కి నొక్కి చెబుతున్నాను. ఖచ్చితంగా తెలంగాణాకు అన్యాయం జరిగింది. రేపు ట్రిబ్యునల్ ముందు మనమంతా వాదించబోతాం. ఇవాళ 50, 55 టిఎంసీలకు మించి రావడం లేదు. జానారెడ్డి గారి నియోజకవర్గం కూడా ఇప్పుడు అందులోనే ఉంది. టెయిల్ ఎండ్‌కు నీళ్లు రావు. నల్గొండ జిల్లాలో వచ్చేది మహా ఎక్కువ అంటే, చాలా గొప్ప పంట పండితే నాలుగు, నాలుగున్నర లక్షల ఎకరాలు దాటదు. ఖమ్మం జిల్లాలో ఒకటిన్నర లక్షల ఎకరాలు. మహా వస్తే రెండు లక్షల ఎకరాలు దాటదు. అంతకు మించి రాదు. మరి ఈ నీళ్లన్నీ ఎక్కడికి పోతున్నాయి? ఎడమ కాల్వలో రావాల్సిన 132 టిఎంసీలు పోయె, 25 టిఎంసీలు పోయె. ఆ 132 టిఎంసీల్లో 25 టిఎంసీలు పోను, 117 టిఎంసీలన్నా వచ్చిందా అంటే అదీ లేదు. పది నుండి పన్నెండు లక్షల ఎకరాలు పారాలి. దాని ప్లేసులో కూడా ఆల్‌మోస్ట్ సగమే వస్తోంది. ఆ నీళ్లు ఎక్కడికి పోయాయి? ఎవరెత్తుకు పోయారు? ఎక్కడికి పోతున్నాయి? దాని విషయంలో ఖచ్చితంగా మనమందరం కలిసి పోరాటం చేయాల్సిందే. శాసన సభలో అవసరమైన పద్ధతుల్లో, అవసరమైనప్పుడు తీర్మానాలు చేయాల్సిందే. ట్రిబ్యునళ్ల ముందు ఎఫెక్టివ్‌గా వాదించాల్సిందే, దాన్ని రిస్టోర్ చేయాల్సిందే. దాని తరువాత, ఎస్ఎల్‌బిసి విషయం తమకు తెలియంది కాదు. అదో పెద్ద జోక్. ఇప్పటికీ 25 కిలోమీటర్ల కాలువలు తవ్వాలి. 32 ఏళ్ల నుండి పెండింగులో ఉంది. ఫ్లోరైడ్‌తో నల్గొండ నాశనమైపోయింది. ఎన్నో గవర్నమెంట్‌లు మారిపోయాయి. ఎంతోమంది పర్యటనలు చేశారు. అంతర్జాతీయ సంస్థలు వచ్చాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వచ్చింది. నల్గొండ జిల్లా బాధల గురించి చెప్పాలంటే వర్ణనాతీతం. చివరికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇచ్చిన రిపోర్టు ఏమిటి అధ్యక్షా? దిక్కులేక, గతిలేక, struggle for existence కాబట్టి, వస్తాయనుకున్న ప్రాజెక్టులు రాలేదు. నల్గొండ ప్రజలు మూసంపల్లి అనే ఒక గ్రామం ఉంది. వెర్రా రామిరెడ్డి అనే ఒక రైతు ఉన్నాడు. ఒక్కడే రైతు 54 బోర్‌వెల్స్

వేశాడు. దానివల్ల ఆ రైతు పేరు వెర్రా రామిరెడ్డి పోయి, బోర్‌వెల్ రామిరెడ్డి అయిపోయింది. నల్గొండ జిల్లాలో ప్రసిద్ధం అది. అట్లా వెర్రా రామిరెడ్డి గారిలాగా అనేకమంది రైతులు బోర్లు వేసి, వేసి వేల, లక్షల బోర్లు అయిపోతే, ఆ ఫ్లోరైడ్ నీటిని లాగి, లాగి బత్తాయి తోటలకో, జామ తోటలకో పంట చేలకో పెట్టారు. దానివల్ల జరిగిందేమిటి అధ్యక్షా? ఇది నా సోది కాదు. డబ్ల్యూహెచ్ఓ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) ఇచ్చిన రిపోర్టు. ఆ రిపోర్టు మన ప్రభుత్వం దగ్గర ఉంది. వాళ్లు ఏం చెప్పారంటే, నల్గొండ జిల్లా వ్యవసాయ భూమిలో అప్పర్ స్ట్రాటా భూమిలో ఉండే పెపైర ఆరేడు ఇంచ్‌లు ఏదెతై ఉంటుందో, అదంతా కూడా ఫ్లోరైడ్‌తో ఫిక్స్ అయిపోయింది. ఇక్కడ ఇన్ని రోజులూ నీరు తాగితేనే ఫ్లోరోసిస్ వస్తుందనుకున్నాము. కానీ, ఇక్కడ పంటల ద్వారా, పాల ద్వారా ఈ రోజు నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ కమ్యూనికేట్ అవుతూ ఉంది. ఒకవేళ దీన్ని ఇట్లాగే నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం. దీనికి నివారణ మార్గం అంటే వ్యవసాయానికిగాని, త్రాగునీటికిగాని only surface water Ðéyél. Otherwise, this District is bound to become NO MAN ZONE. ఇది డబ్ల్యూహెచ్ఓ వారిచ్చిన రిపోర్టు. అయినా కూడా మన ఆంధ్ర ప్రదేశ్ సర్కారుకు దయ రాలేదు అధ్యక్షా. భారత రాష్ట్రపతి దగ్గరకు అక్కడ పనిచేసినటువంటి ఒక వ్యక్తి దుశ్చర్ల సత్యనారాయణ అనే ఒక ఉద్యమకారుడు, జన సాధన సమితి తరఫున పోరాటం చేసి, ఫ్లోరైడ్‌తో ఎఫెక్ట్ అయిన బిడ్డను తీసుకుపోయి భారత ప్రధానమంత్రి టేబుల్ మీద పండబెట్టి మరీ మొరపెట్టుకున్నాడు. అయినా కేంద్రానికి మన మీద దయరాలేదు. సరే, జరిగిందేదో జరిగిపోయింది. ఈ రోజు మనం తెలంగాణా రాష్ట్రంగా ఏర్పడ్డాము. ఖచ్చితంగా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధ తీరాలి. లేకపోతే తెలంగాణా రాష్ట్రం వచ్చిన దానికి సార్థకత లేదు, అర్థమే లేదు. నల్గొండ జిల్లాలో అర్బన్ కాన్స్టిట్యూయెన్సీలు లేవు కాబట్టి, టాప్ ప్రయారిటీలో, ఆఘమేఘాల మీద ఎస్ఎల్‌బిసిని పూర్తి చేసి, మొత్తం నల్గొండ జిల్లాకు ఎన్ని అప్పులు తెచ్చైనా సరే పరిశుభ్రమైన త్రాగునీరు వార్ ఫుటింగ్ బేసిస్‌లో అందించాలి. అది ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఉంది. నేను మీరందరితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాను. ప్రతిపక్షాలన్నింటితో సంప్రదిస్తాను.

రెండవది, 12 లక్షల ఎకరాలకు ఆరు నూరైనా సరే సర్ఫేస్ వాటర్ వచ్చి తీరాలి. అలా వస్తేనే, ఆ ఫ్లోరైడ్ కొంతవరకు భూమిలోకి ఇంకిపోతుంది, కొంత వరకు కొట్టుకుపోతుంది. తద్వారా నల్గొండ భూములు కడిగినట్టు ప్రక్షాళన అయితేనే, ఈ దరిద్రమైన ఫ్లోరోసిస్ బారి నుండి నల్గొండ జిల్లా రక్షించబడుతుంది. ఆ విధంగా నల్గొండ జిల్లాకు ప్లాన్ చేసుకుందామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తమరికి తెలియంది కాదు. పాలమూరు జిల్లా. ప్రల్లె పల్లెలో పల్లేరులు మొలిచే పాలమూర్లు అని కవి పాటలు వ్రాసే దుస్థితి వచ్చింది. ఆర్డీఎస్ ఎట్లా ఆగమైందో, అక్కడ బాంబులు పెట్టి ఆ షట్టర్లు పగులగొట్టారో, ఎట్లాపోరాటం చేశామో! 2001 లో ఆలంపూర్ నుండి గద్వాల్ వరకు నేను పాదయాత్ర ఎట్లా చేశానో మీకందరికీ కూడా తెలుసు. అధ్యక్షా, గౌరవ డెప్యుటీ స్పీకర్ గారు నాతో కలిసి నల్గొండ జిల్లాలో కోదాడ నుండి హాలియా వరకు, ఆలంపూర్ నుండి గద్వాల్ వరకు చేసిన పాదయాత్రల్లో పాల్గొన్నారు. ప్రత్యక్షంగా నేను అక్కడ చూశాను. పరిస్థితి బాగా లేదు. ఆ విధంగా ఆర్డీఎస్ అట్లా ఆగమైపోయింది. అదే పద్దతిలో జూరాల. నిన్న, ఇవాళ ఉద్యమం వచ్చిందన్న దానికి కొన్ని డబ్బులు పెట్టిస్తే, మన తెలంగాణా నాయకులు కొట్లాడితే టిడిపి నుండి కాంగ్రెస్ వరకు చీఫ్ మినిస్టర్లు కొట్లాడితే ఇప్పుడిప్పుడు తెలంగాణా తేరుకుంటోంది. ఆ ప్రాజెక్టు సంబంధించి కూడా ఇంకా కొన్ని పనులు జరగాల్సిన అవసరముంది. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల గురించి రాసుకుంటే కూడా రామాయణమంత పెద్ద కథ. కోయిల్‌సాగర్.. ఏమైద్దో, ఏం కాదో భగవంతునికి కూడా తెలియని పరిస్థితి. తెలంగాణా అనగానే లిఫ్ట్..

12.40 మ. శ్రీమతి డి.కె.అరుణ గారు సభలో ఒక సందేహాన్ని వ్యక్తపరిచారు. జూరాల ప్రాజెక్టు, పాకాల కాలువ గురించి, గుర్రంపేట పాకాల గురించి, నడికట్ట మూస్తారా అనే సందేహాలను వారు వ్యక్తపర్చడం జరిగింది. కానీ ఎటువంటి సందేహాలు పెట్టుకోనవసరం లేదు. నేను వారికి ఒకటే స్పష్టం చేయదలిచాను. తెలంగాణ రాష్ట్రంలో కేవలం లిఫ్ట్ పనులే కాదు. గ్రావిటీ కాలువ ద్వారా సుమారు 400 కిలోమీటర్ల దూరం వరకు ఒక యూనిట్ విద్యుత్‌చ్ఛక్తి అవసరం లేకుండా ఒక లిఫ్ట్ అవసరం కూడా లేకుండా మహబూబ్‌నగర్ జిల్లాను నిట్ట నిలువున ।లుస్తూ మొత్తం నల్లగొండ జిల్లాను నిట్ట నిలువున ।లుస్తూ తద్వారా మొత్తం వరంగల్ జిల్లాకు తూర్పు భాగాన ఉన్నటువంటి పాకాల చెరువు వరకు కాలువ పోతుంది. అందుకే జూరాలపాకాల చెరువు వరకు డైవర్షన్ కాలువను త్రవ్వాల్సిన అవసరముందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షం వైపు నుంచి సభలో చప్పట్లు)

అధ్యక్షా, ఇప్పటికే సర్వే పనులు పూర్తి చేయడం జరిగింది. పూర్తి రికార్డ్ సిద్ధంగా ఉంది. కచ్చితంగా జూరాల పాకాల చెరువు వరకు కాలువ త్రవ్వి తీరుతాం. కాలువ నిర్మించి మహబూబ్‌నగర్, నల్లగొండ మరియు వరంగల్ మూడు జిల్లాలకు ఆ కాలువ వరప్రదాయినిగా ఉండబోతోందనే విషయాన్ని సభాముఖంగా మనవి చేస్తున్నాను.

(అధికారపక్షం వైపు నుంచి సభలో చప్పట్లు)

అది కేవలం డైవర్షన్ ఆనకట్ట మాత్రమే. అదేమి పెద్ద ప్రాజెక్టు గానీ, ఆనకట్ట గానీ కాదు. మహబూబ్‌నగర్ జిల్లాలోని నడికట్ట భూములు గానీ, ఏ భూములకు కాని ఇబ్బంది కల్గకుండా ఒక డైవర్షన్ ఆనకట్టను నిర్మించినట్లైతే సరిపోతుంది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా శాసనసభ్యులందరికీ సభాముఖంగా తెలియజేస్తున్నాను. కేవలం డైవర్షన్ ఆనకట్టను అర టి.యం.సి.తో గానీ లేదా ఒక టి.యం.సి.తో గానీ జూరాల పాకాల కాలువను త్రవ్వినట్లైతే సరిపోతుంది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు సామాన్యులు, అమాయకులు. కానీ జూరాల పాకాల కాలువ వల్ల ఏ విధంగా కూడా నష్టపోవడమంటూ జరగదు. ప్రజలకు సంబంధించిన భూములు నష్టపోవడమంటూ జరగదు. భూములు నష్టపోకుండా నివారించాలంటే జూరాల ప్రాజెక్టు దిగువన పది కిలోమీటర్ల దూరంలో గుర్రంతండా అనే ఒక గ్రామం ఉంది. ఆ గ్రామం మహబూబ్‌నగర్ జిల్లా క్రిందకు వస్తుంది. అక్కడే కృష్ణా నది రెండు పాయలుగా చీలుతుంది. అక్కడి నుంచి ఒక ఎత్తిపోతల పథకంతో నీటిని 52 కిలోమీటర్ల దూరంలోని షాద్‌నగర్ సమీప లక్ష్మీదేవిపేటకు తీసుకువస్తే అక్కడి నుంచి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు, హైదరాబాద్‌కు కూడా గ్రావిటీతో అందించవచ్చు. అదే విధంగా జూరాల పాకాల పథకం కూడా గ్రావిటీ పథకమే. గోదావరిపై కాళేశ్వరం ఎగువన ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టి సారించాల్సి ఉంది. గోదావరిపై 50 టి.యం.సి.ల సామర్థ్యంలో రెండు కొత్త ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతుంది. కాంతనపల్లి, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేయడం కూడా జరుగుతుంది. హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలను తీసుకువచ్చి సింగూరు ప్రాజెక్టు నీటిని మెదక్ జిల్లాకే ఉపయోగించడం జరుగుతుంది. తాగునీటికే తొలి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు కరీంనగర్ జిల్లాలో వరద కాలువ, కాకతీయ కాలువ సామర్థ్యం పెంచి సాగునీటిని అందిస్తే ఆ జిల్లా తెలంగాణ ధాన్యాగారంగా మారుతుంది. 377 టి.యం.సి.ల కృష్ణా జలాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నుంచి నీటి విడుదల వరకూ అన్ని విధాల తెలంగాణ దగా పడింది.

అధ్యక్షా, జూరాల పాకాల పథకానికి జూరాల ప్రాజెక్టుకు దిగువన ఉన్న గుర్రంతండా గ్రామం దగ్గర అటు వైపున ఇటు వైపున, ఒక్కో కట్ట నిర్మించినట్లైతే గ్రామ వాసులకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా ఉంటుంది. అక్కడే డైవర్షన్ ఆనకట్టను కూడా నిర్మించుకోవడానికి అవకాశం ఉంది. అది దేవైచ్ఛ. నాది కాదు. అదేమి పెద్ద కార్యం కాదని నేను భావిస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులకందరికీ ఆ విషయం తెలుసు. జిల్లాలో నడికట్ట భూములున్నాయి. అక్కడే రెల్వేలైన్ కూడా ఉంది. కానీ

రెల్వే లెన్స్‌ను ముట్టుకోకుండానే అతి తక్కువ ఎత్తులో డైవర్షన్ ఆనకట్టను నిర్మించడం జరుగుతుంది. తద్వారా మూడు జిల్లాలకు సమృద్ధిగా నీరు అందుతుంది.

అధ్యక్షా, ఆ పని సాధ్యమౌతుంది. ఆనాడు కూడా నేను తెలంగాణ రాష్ట్ర సాధన పేరుతో జిల్లాకు వెళ్లిన సందర్భంగా ఆ అంశాన్ని ప్రస్తావించగా చాలా మంది ఆ పని జరిగేదా, పోయేదా అనే అనుమానాలు వ్యక్తపరిచారు. కానీ చిత్తశుద్ధి ఉంటే కచ్చితంగా జరిగితీరుతుందనే విషయాన్ని మరొకసారి తెలియజేస్తున్నాను. చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే కానిదేది లేదు.

(అధికారపక్షం వైపు నుంచి సభలో చప్పట్లు)

కృష్ణా ట్రిబ్యునల్ ముందు మనమంతా కలిసికట్టుగా వాదించి మన వాటా నీటిని మనం కచ్చితంగా సాధించుకోవాలి. జల పంపిణీ విషయంలో పొరుగు రాష్ట్రాలతో మనం వాదించి మన తెలంగాణ రాష్ట్ర వాటాను కచ్చితంగా సాధించుకుంటాం. కృష్ణా బోర్డ్‌లో కూడా జల వివాదం సమసిపోలేదు. గతం గత అని అంటున్నారు. కానీ గతించిన గతం కాదు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నల్లగొండ జిల్లాలో ఉంది. నాగార్జున సాగర్ కెనాల్ నుంచి నీరు జిల్లాలో ప్రవహిస్తోంది. అదే విధంగా ఆర్డీయస్‌కు కేటాయింపులు బచావత్ ట్రిబ్యునల్ నుండే జరుగుతున్నాయి. జూరాల ప్రాజెక్టుకు న్యాయబద్ధంగా రావాల్సిన నీటి కేటాయింపులు ఏమిటి? మన రాష్ట్రానికి వస్తున్న వాటా 93 టి.యం.సి.లు. మన రాష్ట్రంలో ఒక చెరువు కూడా లేదు. అప్పటికే నిర్మాణమైనటువంటి చెరువుల్లో, కుంటల్లో 93 టి.యం.సి.ల నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని కల్గి ఉన్నాయి కాబట్టి 1974లో బచావత్ ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు జరిగాయి. ఈనాడు ఆ చెరువులన్నీ నాశనమయ్యాయి. మైనర్ ఇరిగేషన్ పేరుతో సరైన కేటాయింపులు జరగకపోవడం వల్ల మొత్తం చెరువులన్నీ సర్వనాశనం అయ్యాయి. వర్షం వల్ల వచ్చిన నీరు ఒక చుక్క కూడా మిగలకుండా కృష్ణా నదిలోకి పోతోంది. లెక్కల్లోకి వెళ్లితే కృష్ణా బేసిన్ ద్వారా మైనర్ ఇరిగేషన్ క్రింద జరిగిన 93 టి.యం.సి. నీటికి గాను 33 టి.యం.సి. నీరు కూడా ఉండటం లేదు. ఆ మధ్య వ్యత్యాసంగా ఉన్న 60 టి.యం.సి.ల నీటిని కృష్ణా బేసిన్ ద్వారా తీసుకునే హక్కు మన రాష్ట్రానికి ఉంది. ఆ హక్కు బచావత్ ట్రిబ్యునల్ ద్వారా మనకు సంక్రమించింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్మానించింది కాబట్టి 60 టి.యం.సి.ల నీటిని కృష్ణా నది నుంచి తీసుకునే హక్కు మనకుంది. పాలమూరు ఎత్తిపోతల పథకానికి గానీ తదితర పథకాలకు గానీ అద్భుతమైన నీటి కేటాయింపులు చేసుకోగల్గుతామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. నాకు ఆ విశ్వాసం ఉంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ద్వారా మనకు కేటాయించిన నీటి కేటాయింపు చాలా విచిత్రంగా ఉంది. ఎన్నిమార్లు మొరపెట్టుకున్నప్పటికీ

అప్పటి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణం పెన్న దృష్టిసారించింది తప్ప తెలంగాణా ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదు. హంద్రీ నీవా, గాలేరు నగరి సుజల స్రవంతి, వెలుగోడు తదితర ప్రాజెక్టులు బేసిక్‌గా కృష్ణా బేసిన్‌లో లేని ప్రాజెక్టులు. ఆ భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు జరుగుతూనే ఉన్నాయి. ఆ విషయాన్ని నేను చెప్పడం కాదు. బ్రిజేష్ కుమార్ గారే స్వయంగా వెలిబుచ్చిన అభిప్రాయం. చివరకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇరురాష్ట్రాల మధ్యన నీటిని ఎట్లా కేటాయించాలో తెలియక అయోమయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు మళ్లించడం జరిగింది. ఆ విషయం గత యు.పి.ఎ. ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ, ఆనాటి ప్రధానమంత్రి గారైన డా.మన్మోహన్‌సింగ్ గారి చొరవతో మేం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదించడం జరిగింది. ఆనాడు నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున కోర్టుకు వెళ్లడం జరిగింది. తద్వారా ట్రిబ్యునల్ తీర్పు వెలువడింది. కానీ అమలు జరగలేదు. సుప్రీమ్ కోర్టు స్టే ఇవ్వడం వల్ల ట్రిబ్యునల్ తీర్పు అమలు జరగలేదు. ట్రిబ్యునల్ నుంచి ఫైనల్ ఆర్డర్ వెలువడక ముందే మనం కొత్త రాష్ట్రాన్ని సాధించుకోవడం నిజంగానే మన అదృష్టం. కొత్తగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది. ఇప్పుడు మన సత్తా ఏమిటో తెలియజేస్తాం. కృష్ణా జలాలను పంచుకునేటటువంటి నాలుగవ రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రం ఉంటుంది. అధికారికంగా, రాజ్యాంగబద్ధంగా తెలంగాణ రాష్ట్రం దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది కాబట్టి మనం నూతనంగా నియమించుకున్న అడ్వకేట్ జనరల్ గారు సమర్ధవంతంగా మన వాదనలు వినిపిస్తారు. మన రాష్ట్ర వాటా నీటిని కచ్చితంగా సాధించుకుందాం. చివరకు ఒక మాట చెబుతున్నాను. అవసరమైతే భారత దేశ చరిత్రలోనే ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రిగా నేను స్వయంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. నీటి వాటాను కచ్చితంగా సాధించి తీరుతామని కూడా నేను తెలియజేస్తున్నాను.

(అధికారపక్షం వైపు నుంచి సభలో చప్పట్లు)

కచ్చితంగా జూరాల పాకాల కాలువను నిర్మించుకుందాం. అందరి సహకారం అందుకు అవసరం. అదే విధంగా పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించుకుందాం. ఇది నాలుగు జిల్లాలకు సంబంధించిన ఎత్తిపోతల పథకం.

అధ్యక్షా, కృష్ణా, గోదావరి జలాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం. భారమైనా, వ్యయమైనా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో వెనుకడుగు వేసేదిలేదు. రాష్ట్రానికి

1277 టి.యం.సి.ల గోదావరి, కృష్ణా జలాల వాటా ఉంది. దీన్ని పూర్తిగా వినియోగించుకుంటాం. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణ రాష్ట్రం వాటా జలాలను హక్కుగా సాధించుకుందాం. కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకుందాం. ట్రిబ్యునల్ ముందు నేనే స్వయంగా వాదనలు వినిపిస్తానని మరొకసారి స్పష్టం చేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో బలమైన నాయకత్వం ఉంది. మన వాటా నీరు ఎందుకు రావడం లేదనే విధంగా ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించడం జరుగుతుంది. భేషజాలకు పోకుండా అందరం కలిసికట్టుగా మన వాదనలు ట్రిబ్యునల్ ముందు వినిపించి మన వాటాను సాధించి ప్రజల నమ్మకాన్ని నిలబెడదామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు చెప్పిన అంశం ముఖ్యమైనదే. నేను వారితో ఏకీభవిస్తున్నాను. హైదరాబాద్ నగరానికి కూడా మంచి నీటిని తీసుకురావల్సిన అవసరముంది. కృష్ణా బేసిన్ నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కేటాయింపులు జరగాల్సిందే. కృష్ణా బేసిన్‌లో లేని చెన్నై నగరానికి తాగు నీటి కోసం కేటాయింపులు జరిగాయి. దీనిని మనం తప్పు పట్టడం లేదు. అయితే హైదరాబాద్‌కు ఎందుకు కేటయింపులు ఉండవు? కచ్చితంగా ఉండాల్సిందే. 5055 టి.యం.సి.ల నీటిని కేటాయించాలని ట్రిబ్యునల్ ముందు వాదిద్దాం. న్యాయమైన హక్కుగా మనం అడుగుదాం. అలాగే అద్భుతమైన అవకాశాలు మనకున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు నుండి షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల పరిధిలో లక్ష్మీదేవిపల్లి అనే గ్రామం ఉంది. కేవలం హైదరాబాద్ నగరానికి 52 కిలో మీటర్ల దూరంలోని షాద్‌నగర్ సమీపంలోని లక్ష్మీదేవిపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించి గ్రావిటీ ద్వారా హైదరాబాద్ నగరానికి నీళ్లు తీసుకువస్తాం. అక్కడి నుంచే గ్రావిటీ ద్వారా రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, చేవెళ్ల, పరిగితో పాటు నల్లగొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు కాలువల ద్వారా నీటిని సరఫరా చేయవచ్చనే విషయాన్ని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్ దగ్గర కూడా ఒక లిఫ్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. 25 కిలోమీటర్ల దూరంలో ఒక్కో లిఫ్ట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. పాలమూరు ఎత్తిపోతల పథకం త్వరతగతిన పూర్తిచేసుకోగల్గితే జిల్లాలో సాగునీటికి, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండకపోగా పొరుగు జిల్లాలైన హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు కూడా నీటిపారుదల సౌకర్యం కల్గుతుంది. ముఖ్యంగా నేను చెప్పే పాలమూరు ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తిచేసుకోగల్గినట్లైతే పాలమూరు జిల్లాకు నెత్తి మీద కుండ ఉన్నట్లుగానే భావించవచ్చు. తద్వారా జిల్లా అంతటా సాగునీటికి, తాగునీటి ఇబ్బందులు ఉండవని తప్పక చెప్పవచ్చు.

అధ్యక్షా, ఆ అంశంపైన ఇప్పటికే సీనియర్ రిటైర్డ్ ఇంజనీర్ గారైన శ్రీ విద్యాసాగర్ రావు తదితరులతో ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టు పూర్తయితే షాద్‌నగర్ నుంచి కాలువ పారే నీళ్లు రంగారెడ్డి జిల్లాలో ప్రవహించడానికి అవకాశం ఉంది. కేవలం నగరానికి 52 కిలోమీటర్ల దూరంలో షాద్‌నగర్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి వద్ద ఏర్పాటుచేసుకునే లిఫ్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి నీళ్లు వచ్చేటటువంటి పరిస్థితి కల్గుతుంది. మరీ ముఖ్యంగా వెస్ట్ రంగారెడ్డి జిల్లాలోని పరిగి, తాండూరు, వికారాబాద్, చేవెళ్ల వంటి పట్టణాలకు కాలువ ద్వారా తాగునీరు అందుతుంది. అందువల్ల దీనిని ఒక గొప్ప ప్రాజెక్టుగా అభివర్ణించక తప్పదు. అదే విధంగా మునుగోడు, దేవరకొండ వంటి మండలాలున్న దక్షిణ నల్లగొండ జిల్లాకు తాగునీరు, సాగునీరు కాలువ ద్వారా అందడానికి అవకాశం ఉంటుంది. పాలమూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సర్వే ఇప్పటికే పూర్తయింది. ఆరు నూరైనా సరే బడ్జెట్‌లో కేటాయింపులు చేసుకుని ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తీసుకుపోవడం జరుగుతుందనే విషయాన్ని మరొకసారి తెలియజేస్తున్నాను. పాలమూరు ఎత్తిపోతల పథకం ఒక వరప్రదాయిని. అవసరమైతే బీమా ప్రాజెక్టుకు కేటాయించిన నిధులను పాలమూరు ఎత్తిపోతల పథకానికి కేటాయించి త్వరితగతిన నిర్మాణం చేపట్టాల్సిన అవసరముంది. తద్వారా పాలమూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి నీరు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది తద్వారా జిల్లాలోని 14 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు అవకాశం ఉంటుంది. అందరి సహకారం అవసరముంది. ఎటువంటి భేషజాలకు పోకుండా అందరం కలిసికట్టుగా కృషి చేసి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. వలసలతో పాలమూరు, ఫ్లోరైడ్‌తో నల్లగొండ జిల్లాలు తల్లడిల్లుతున్నాయి. ఆ రెండు జిల్లాల పైన ప్రధాన దృష్టి సారించి ప్రజలకు సాగు, తాగునీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. కచ్చితంగా టాప్ ప్రయారిటీతో ఆ పథకాన్ని తీసుకోవడం జరుగుతుంది. త్వరలో అన్ని పార్టీల నాయకులతో ఒక సమావేశాన్ని ఆ అంశం పైన ఏర్పాటు చేసి అందరి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా ప్రత్యామ్నాయాలు కూడా చూపించవచ్చు. ప్రతిపక్షాలిచ్చే సూచనలు, సలహాలు స్వీకరించడానికి అధికార పక్షం సిద్ధంగా ఉందని నేను మీద్వారా మనవి చేస్తున్నాను. జంట నగరాల తాగునీటి సమస్య కూడా శాశ్వతంగా పరిష్కారించాల్సి ఉంది. ఎందుకంటే హైదరాబాద్ నగరం కృష్ణా బేసిన్‌లో ఉంది. Hyderabad City deserves water from Krishna River. హైదరాబాద్ నగరానికి నీళ్లు కావాలని అడగ్గానే గోదావరి నది నుంచి గానీ, ఎల్లంపల్లి నుంచి గానీ తెచ్చుకోండని అంటారు.

అవసరమైతే తెచ్చుకోవాల్సిందే. కానీ ఎక్కువ వ్యయంతో కూడుకున్న వ్యవహారం. వందల కిలోమీటర్ల దూరం నుంచి నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. Hyderabad deserve water from Krishna basin because the City itself is in the Krishna basin. ఉదాహరణకు మద్రాస్ నగరం మనది కాదు. కృష్ణా బేసిన్‌లో లేదు. ఆనాడు స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు మద్రాస్ నగరం తాగునీటికి కటకటలాడుతోందనే విషయాన్ని గ్రహించి మద్రాస్ నగరానికి తాగునీటిని అందించేందుకు ముందుకు వచ్చి తెలుగుగంగ ద్వారా నీటిని ఇచ్చారు. నేటికీ మద్రాసు నగరానికి నీరు అందించడం జరుగుతోంది. తెలంగాణ ప్రాంతంలోని కృష్ణా నది నుంచి కూడా 1.5 టి.యం.సి.ల నీరు మన వాటాగా మద్రాస్ నగరానికి వెళ్తోంది. అలాగే కర్ణాటక మరియు మహారాష్ట్ర రాష్ట్రాలు కూడా 5.00 టి.యం.సి.ల చొప్పున మద్రాస్ నగరానికి తాగునీటిని అందిస్తున్నాయి. దాన్ని ఎవరూ తప్పుపట్టడం లేదు అదే విధంగా ఎవరూ వ్యతిరేకించడం లేదు. దేశంలో చెన్నై పట్టణం కూడా ఒక చారిత్రక నగరమే. అక్కడ ప్రజల దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత పొరుగు రాష్ట్రాల మీద ఉంది. ఆ హుందాతనాన్ని మనం కూడా పాటిద్దాం. At the same time హైదరాబాద్ నగరానికి కూడా కృష్ణా నీళ్లు అందాల్సిందే. కృష్ణా ట్రిబ్యునల్‌లో మనమందరం చేసే వాదన అదే. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే వాదన అదే.

అధ్యక్షా, జంటనగరాల దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కృష్ణా ట్రిబ్యునల్‌లో మనమందరం చేసే వాదన అదే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే వాదన అదే. జంట నగరాలకు 5055 టి.యం.సి.ల నీటిని కేటాయించాక మిగతా వాటా విషయాన్ని తేల్చాలి. మన హక్కు logic, lawful, legitimate rightful కాబట్టి తప్పకుండా ఆ వాదన ఉంటుంది. తప్పకుండా ట్రిబ్యునల్ ముందు వాదించడం జరుగుతుంది. అనుకున్నది సాధిస్తాం.

ఒకప్పటి మాట తెలంగాణ ప్రాంతంలో 15 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదన్నది. తెలంగాణ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులైన నిజాం సాగర్ క్రింద అధికారికంగా 2.75 లక్షల ఎకరాలు కానీ మూడు లక్షల ఎకరాల్లో రైతులు పంటను పండించుకుంటున్నారు. నా వద్ద పూర్తి లెక్కలున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిజాం సాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్ద సాగునీటి ప్రాజెక్టు. వంద సంవత్సరాల క్రితం నాటి ప్రాజెక్టు. కానీ ఈనాడు ఆ ప్రాజక్టు పూర్తిగా దెబ్బతింది. సుమారు 58 టి.యం.సి.ల నీటితో ఉండాల్సిన నిజాం సాగర్ ప్రాజెక్టు ఈనాడు కేవలం 1718 టి.యం.సి.ల నీటి సామర్థ్యం కూడా లేని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. అది కేవలం నిర్లక్ష్యం కాక మరొకటి కాదు. ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించకపోవడం

వల్ల ఆ దుస్థితి నెలకొంది. ఆ నిజాం సాగర్ ప్రాజెక్టు క్రింద అలీసాగర్, గుత్ప తదితర లిఫ్టులను ఏర్పాటు చేశారు. తద్వారా పంటలకు సాగునీరు అందుతుందనే విధంగా అధికారులు చెప్పడం జరిగింది. నేను ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. నిజాం సాగర్ ప్రాజెక్టు కాకతీయుల నాటి కాలంలో నిర్మించిన ప్రాజెక్టు. "వాటర్‌షెడ్" అనే పదం ఇంగ్లీష్ భాషగా కనిపిస్తుంది. కానీ వాటర్‌షెడ్ అనే పదాన్ని వెలుగులోకి తెచ్చింది ఆనాటి కాకతీయులే. తద్వారా గొలుసుకట్టు చెరువుల నిర్మాణం జరిగింది. మళ్లీ ఆ గొలుసుకట్టు చెరువులను మనం పునరుద్ధరించడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలోని ఏ చెరువులు, నీటి కుంటలను చూసినా ఆనాటి శిలాశాసనాలే కనబడతాయి. ఆనాడు కాకతీయుల కాలంలో, రెడ్డి రాజుల కాలంలో నిర్మితమైన గొలుసుకట్టు చెరువుల నిర్మాణం "కులీకుతుబ్‌షా" కాలం వరకు నడిచింది. చివరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని "సరళా సాగర్" ప్రాజెక్టు వరకు ఆనాటి వనపర్తి రాజులు, కొల్లాపూర్ రాజులు, గద్వాల రాజులు కొనసాగించడం ద్వారా ఆ గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ పరంపర కొనసాగింది. తద్వారా రాష్ట్రం మొత్తం 15 లక్షల ఎకరాలకు నీళ్లు అందడం జరిగింది. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 15 లక్షల ఎకరాలకు నీళ్లు అందే పరిస్థితి ఉంటే కేవలం నిజాం సాగర్ ప్రాజెక్టు ద్వారానే 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి ఆనాడు ఉండేది. కానీ ఈనాడు మైనర్ ఇరిగేషన్ కేవలం పాలకుల నిర్లక్ష్యం వల్లే నిర్వీర్యమైందనే సత్యాన్ని ఒప్పుకోక తప్పడం లేదు. మనం మైనర్ ఇరిగేషన్‌ను పునరుజ్జీవింపచేయాల్సిన అవసరముంది. అందుకే నేను మరోకసారి చెబుతున్నాను. బచావత్ ట్రిబ్యునల్ తీర్పులో 112 టి.యం.సి.ల నీరు గోదావరి బేసిన్ నుంచి తెలంగాణకు కేటాయించాల్సి ఉందనే విషయం ఉంది. అట్లాగే 93 టి.యం.సి.ల నీరు కృష్ణా బేసిన్ నుంచి కేటాయింపులు జరిగాయి. 1974వ సంవత్సరంలోనే బచావత్ కేటాయింపులు జరిగాయి. వెరసి 200 పైచిలుకు టి.యం.సి.ల నీటి నిలువ సామర్థ్యం కల్గిన మైనర్ ఇరిగేషన్ క్రింద ఉన్న నీటి కుంటలు, చెరువులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. కానీ నీటి కేటాయింపుల్లో వ్యత్యాసం జరుగుతోంది. న్యాయబద్ధంగా రావల్సిన నీటి వాటా మనకు అందడం లేదు. అందుకే మనమంతా కలిసి పోరాడుదాం. వాదనలు వినిపిద్దాం. గ్రావిటీ, లిఫ్ట్, గ్రావిటీ కం లిఫ్ట్ ద్వారా మైనర్ ఇరిగేషన్ ద్వారా నీటి సామర్థ్యాన్ని పెంచుకుందాం. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరింపజేసుకుందాం. రెండు పంటలు పుష్కలంగా పండేట్లుగా చూద్దాం. మహారాష్ట్ర లో కురిసే వర్షాల వల్ల గోదావరికి నీరు, కర్ణాటక రాష్ట్రంలో కురిసే వర్షానికి కృష్ణా నదికి నీరు వచ్చే అవకాశాలున్నాయి. వచ్చే ఫ్లడ్ సీజన్ నాటికి నీరు వృధా కాకుండా చెరువులు, కుంటలను నీటితో నింపుకుందాం. రెండు పంటలు పండించుకుందాం. తద్వారా తెలంగాణ రాష్ట్రం

కచ్చితంగా సస్యశ్యామలమవుతుంది. ఈ ఒరవడికి రచన, రూపకల్పన చేయాల్సి ఉంది. అందుకే నేను ప్రతి ఒక్కరిని, ప్రతి రాజకీయ పార్టీని అర్థిస్తున్నాను. దయచేసి రూపకల్పనలో భాగస్వామ్యులు కండి. అందరం కలిసి ముందుకు పోదాం. మీరు ఏమైనా ప్రత్యామ్నాయాలుంటే తెలియజేయండి అందరి సహాయ సహకారాలు అవసరమనే విషయాన్ని మరొకసారి మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సాగునీటి విషయంలో ఆ విధంగా ముందుకుపోదామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, విద్యుత్ విషయం గురించి చెప్పదలిచాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ కొరత ఏర్పడిందని చెప్పక తప్పదు. ఆనాటి డా.మన్మోహన్‌సింగ్ గారి యు.పి.ఎ. ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ కొరత ఉందని గ్రహించి థర్మల్‌పవర్‌ను, హైడల్ పవర్‌ను పంపిణీ చేసేందుకు దోహదపడ్డారనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలి. మూడేళ్లలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ విషయంలో స్వయం సమృద్ధిని సాధించి మిగులు సాధిస్తుంది. మూడేళ్లలో ఇరవై వేల మెగావాట్ల విద్యుత్ రాష్ట్రంలో అందుబాటులో ఉంటుంది. ఎన్.టి.పి.సి. ద్వారా **4,400** మెగావాట్ల హైడల్ పవర్‌ప్లాంట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయాలనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమే. ఈ సీలేరు ప్రాజెక్టు మనకున్నటువంటి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్. **460** మెగావాట్స్ విద్యుచ్ఛక్తి **11** నెలలు వస్తుంది. కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ పరిస్థితులు వేరుగా ఉన్నాయి. మన దగ్గర హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్స్ ద్వారా విద్యుత్ కేవలం వర్షాకాలంలోనే వస్తుంది. దిగువ సీలేరు ద్వారా మాత్రం తప్పకుండా **11** నెలలు విద్యుచ్ఛక్తి వస్తుంది.

**1.00 మ.** అటువంటిది ఎలా గుంజుకుంటారని నేను అడిగితే గౌరవ ప్రధానమంత్రి మోదీ గారు కూడా ఏమన్నారంటే చంద్రశేఖర్‌రావు గారు మీరెందుకు తొందరపడతారు, ఆర్డినెన్స్ మాత్రమే వచ్చింది, ఇంకా చట్టం కావాలి కదా! ఉస్‌కే బార్‌మే జరూర్ సోంచా జాసక్‌తా, సోంచేంగే.. అప్పుడు ఆ ప్రాజెక్టు కూడా మీకే వచ్చే ప్రయత్నం చేస్తామని₹₹ కూడా వారు చెప్పారు. అఖిలపక్షసమావేశానికి అందరం వెళదాం, నేను భారతీయ జనతా పార్టీ నాయకులను వారి పలుకుబడిని ఉపయోగించే ప్రయత్నం చేయాలని కూడా మనవి చేస్తున్నాను. అఖిలపక్ష డెలిగేషన్‌కు అందరం వెళ్లి ప్రధానమంత్రి గారిని, సంబంధిత అధికారులను కలిసి ఆ ప్రాజెక్టు మనకే దక్కించుకునే ప్రయత్నం చేసుకుందాం, దానికి సంబంధించి మున్ముందు నేను తమరికి మనవి చేస్తాను, తమరి ద్వారా సభకు మనవి చేస్తాను. మొత్తానికి పవర్ తక్కువ కావడానికి కారణం గత కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను.

గతించిన ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు రంగంలోను, కేంద్రం రంగం, జల విద్యుత్, థర్మల్ విద్యుత్ మొత్తం వెరసి ఆంధ్రప్రదేశ్ స్థాపిత విద్యుచ్ఛక్తి విలువ 16,700 మెగావాట్లు. ఇందులో గత అయిదు సంవత్సరాల నుండి ఎవరెంత ఉపయోగించారు అనే గణాంకాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ రంగ నిపుణులు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ చట్టంలోనే ఇరు రాష్ట్రాలకు కేటాయింపులను పొందుపరిచారు. దాని ఆధారంగా తెలంగాణా రాష్ట్రానికి 53.89 శాతం కేటాయించి, మిగిలినదాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. 53.89 శాతం ప్రకారం 8,999 మెగావాట్లు మన రాష్ట్రానికి వస్తుందని లెక్క. అలాగే థర్మల్ విద్యుత్‌లో 7,097 మెగావాట్లు, జల విద్యుత్తు 1902 మెగావాట్లు. ఇందులో మోసం ఉంది. అదేమిటంటే.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు వారు ప్రభుత్వ, ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో విద్యుత్తును ఉత్పత్తి చేసేవారు. ఒప్పందం ప్రకారం అధికారిక లెక్కల ప్రకారం 4000 మెగావాట్లు ఉత్పత్తి వస్తుందని అంచనా. అప్పటి పిపిఎలు ఎంత గొప్పవో, అప్పటి ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎంత గొప్పవారో తెలియదు కానీ.. అందులో మనకు రావాల్సిందేమో 4000 మెగావాట్లు. కానీ వాస్తవంగా మనకు వస్తున్నది 1600 మెగావాట్లు. కానీ బిల్లులను మాత్రం 4000 మెగావాట్లకు చెల్లిస్తున్నాం. ప్రపంచంలో ఇలాంటి అగ్రిమెంటు ఎక్కడైనా ఉంటుందా? వాస్తవంగా మనకు సరఫరా చేయాల్సిన విద్యుత్తు 4000 మెగావాట్లు. నిజానికి మనకు సరఫరా అవుతున్నది 1600 మెగా వాట్లు. But we are paying bills for 4000 MWs. కానీ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ బిల్లులో ఆ పొరపాటుకు మాకు సంబంధం లేదు, మీరు 4000 మెగావాట్లకు చెల్లించాల్సిందే, పిపిఏలను కొనసాగించాల్సిందే అని చెపుతున్నారు. రాని విద్యుత్తుకు కూడా.. సరే మన రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా చెల్లించాల్సిందే. ఆ కర్మ మనం అనుభవించాలి. 4000 మెగావాట్లలో 2,200 మెగావాట్లు అసలు ఉత్పత్తే జరుగదు. ఇదంతా సభ్యులకు తెలియాలని చెపుతున్నాను. మిగిలిన 1800 మెగావాట్లలో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ అంటే నిజమైన ఉత్పత్తి ఎంత అని పరిశీలిస్తే, మనకు వచ్చే నికర ఉత్పత్తి కేవలం 1600 మెగావాట్లు మాత్రమే.

ఇంతకు ముందు నేను పిపిఏలో 1902 మెగావాట్లు వస్తుందని చెబితే, అందులో తెలంగాణకు నికరంగా 53.89 శాతంగా 1293.36 మెగావాట్లు మాత్రమే మన రాష్ట్రానికి వస్తున్నది. థర్మల్ విద్యుత్ నికరంగా 5,804 మెగావాట్లు వస్తోంది, జలవిద్యుత్ మరియు థర్మల్ విద్యుత్తు కలిసి నికరంగా 7,706 మెగా వాట్లు మాత్రమే మనకు ప్రసుతం లభ్యత ఉంది. జల విద్యుత్ ఉత్పత్తి సీజన్‌ను బట్టి ఉంటుందనేది మీకు తెలియని కాదు. 4500,

5000 మెగావాట్లు మాత్రమే నికరంగా తెలంగాణకు లభ్యత ఉంది. పంపిణీ ప్రకారంగా ఇది శాశ్వతం కాదు, రెండు రాష్ట్రాల ఒప్పందాలను బట్టి ఉంటుంది. కొత్త ప్రాజెక్టులొస్తే ప్రత్యేకంగా ఎరికి వారివే ఉంటాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు కూడా దీని తరహాలోనే వస్తాయి. అవి ముద్దనూరు ప్రాజెక్టు క్రింద రాబోయే సంవత్సరంలో 600 మెగావాట్ల విద్యుత్తు వస్తుందని అంచనా. జూరాల ప్రాజెక్టు క్రింద జల విద్యుత్తు 240 మెగావాట్లు. సింగరేణి సంస్థ చేపట్టిన 1200 మెగావాట్లు, పులిచింతల క్రింద 120 మెగావాట్లు, ఇంకా భూపాలపల్లి ప్రాజెక్టు క్రింద విద్యుత్తు వచ్చే అవకాశం ఉంది. వీటన్నింటి ద్వారా సుమారు 2000 మెగవాట్ల విద్యుత్తు రాబోయే సంవత్సంలో వచ్చే అవకాశం ఉంది, ఇదంతా ఇప్పుడే రాదు. కాబట్టి అది వచ్చిన తరువాత కార్యాచరణ ఆరోజు ఆలోచిద్దాం. కేవలం సభ దృష్టిలో ఉండాలని ఇదంతా చెప్పడం జరిగింది.

పెద్దలు జానా రెడ్డిగారు మాట్లాడుతూ చాలా మంచి విషయం చెప్పారు. ఉన్న పరిశ్రమ పోవద్దన్నా.. కొత్త పరిశ్రమ రావాలన్నా.. విద్యుచ్ఛక్తి చాలా ప్రధానమైన అంశం. ఈ పరిస్థితిని అధిగమించాలి. ఇది ఒక్క రోజుతో వచ్చింది కాదు చాలా మంది ముఖ్యమంత్రులు, గతించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల తప్పుల పరంపర మన మెడకు శనిలాగా చుట్టుకుంది. ఇప్పుడు మనది కొత్త రాష్ట్రం అయింది, అయినా ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం మనం తీసుకోవలసిన సత్వర చర్యలు.. అర్జెంటుగా ఒక సంవత్సరంలో పవర్ కావాలంటే రెండు మార్గాలున్నాయి. ఇందులో నార్త్, సౌత్ గ్రిడ్ కనెక్టివిటీ ఒకటి. మొన్న నార్త్, సౌత్ గ్రిడ్ కనెక్టివిటీ షోలాపూర్ నుంచి రాయ్‌చూర్‌కి ఒక కనెక్షన్ ఇచ్చారు. అప్పటి మా శాసనసభా పక్షనేత ఈటెల రాజెందర్ మరియు 10 మంది సభ్యులను పంపి నార్త్, సౌత్ గ్రిడ్ కనెక్టివిటీ నుండి షోలాపూర్ నుంచి రాయ్‌చూర్‌కి ఇచ్చిన కనెక్షన్ ద్వారా 1500 మెగావాట్ల ఉత్పత్తిలో తెలంగాణాకు విద్యుత్ కేటాయింపులు చేయమని ముఖ్యమంత్రి గారిని అనేక మార్లు కోరడం జరిగింది, కానీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు పట్టించుకోలేదు, ఆయన స్పందించని కారణంగా తమిళనాడు రాష్ట్రం 1200 మెగావాట్ల విద్యుత్తును తమ రాష్ట్రానికి బుక్ చేసుకుంది. మిగిలింది కేవలం 300 మెగావాట్లు, మనం బుక్ చేసుకుంటే 300 మెగావాట్లు మనకు దొరుకుతుంది.

ఇంకొక శుభవార్త ఏమిటంటే.. రాబోయే పది నెలల్లో నార్త్, సౌత్ గ్రిడ్ కనెక్టివిటీ నుండి మరొక 2,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అనుసంధానం పూర్తయ్యే అవకాశం ఉంది. మనం మెలకువగా ఉండి బుక్ చేసుకోవాలి. విద్యుత్తు కొనుగోలు మనకు ఇది ఒక ఆస్కారం. రెండవదిగా మన పొరుగు రాష్ట్రం ఛత్తీశ్‌ఘడ్‌లో మిగులు విద్యుత్ ఉంది, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి

రమన్‌సింగ్ గారితో నేను మాట్లాడాను, వారు స్వాగతించారు. అవసరమైతే అఖిల పక్షడెలిగేషన్‌ను, విద్యుత్ అధికారులను తీసుకొని అందరం ఆ రాష్ట్రానికి వెళదాం, నేను కూడా వస్తాను. వారు ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా కొనుగోలు చేయమని చెపితే, నేను పెర్సనలీ, ప్రైవేటు వ్యాపారం లేకుండా ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య ఒప్పందం ద్వారా కొనుగోలు చేస్తామని చెపితే వారు అంగీకరించారు. కనుక మనం వెళ్లి చర్చించి అక్కడనుండి విద్యుత్తు తెచ్చుకుందాం. అది తెచ్చుకోవడం కూడా మాటలు చెప్పినంత సులభం కాదు. విద్యుత్తు తెచ్చుకోడానికి దానికి సంబంధించి లైన్లు లేవు. జగ్దల్‌పూర్‌ల్ నుంచి భూపాలపల్లి వరకు లైన్ నిర్మాణం కావాలి. నేను కంపెనీ అధికారులను పిలిచి మాట్లాడినాను. మధ్యలో గోదావరి దాటాలి, ఇరు ప్రక్కల అటవీ ప్రాంతం ఉంది. కనుక క్లియరెన్స్ రావాలి, కాబట్టి ఎంత వేగంగా చేసినా సుమారు 11 నెలల లోపు చేయలేమని వారు తెలిపారు. నార్త్, సౌత్ గ్రిడ్ నుంచి అయినా, లేదా ఛత్తీశ్ఘడ్ నుంచి కొనుగోలు ద్వారా అయినా, తెలంగాణాకు అదనపు పవర్ వచ్చేది కేవలం ఏడాది తరువాతే. నేను ఎన్నికల సమయంలో కూడా చెప్పాను, ఒక ఏడాదిలోపు ఎవ్వరం చేయగలిందేమి లేదు. నేనున్నా, నా స్థానంలో ఇంకెవ్వరున్నా ప్రస్తుతం తొందరగా పూర్తి చేయాలంటే మానవులకు అసాధ్యం. భవిష్యత్తు ప్రణాళికలు వేసుకోవాలి తప్ప ఇప్పటికిప్పుడు ఈ నిమిషానికి మనం చేయగలిగే పరిస్థితులు లేవు. కానీ తెలంగాణాలోని పారిశ్రామికవేత్తలను నేను పిలిచి మాట్లాడాను.. తెలంగాణాలోని అమలు కావలసినటువంటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌ను 24x7 విద్యుత్ సరఫరా చేసే విధంగా నేను బాధ్యత తీసుకుంటాను. ఎన్ని వేల కోట్లు ఖర్చు అయినా, ఎంత ప్రయాస పడవలసి వచ్చిన, మూడు సంవత్సరాలలో అనుసరించవలసి వ్యూహమేంటో తెలియజేస్తాం, మూడు సంవత్సరాలు పూర్తయ్యే నాటికి ఎన్‌టిపిసి వెంట పడుతాం. ఈ విషయం ప్రధానమంత్రి గారికి చెప్పాను, ఈ విషయంలో ప్రధానమంత్రి గారు కూడా హామీ ఇచ్చారు కాబట్టి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అఖిలపక్ష పార్టీ డెలిగేషన్ వెళ్లి ప్రధాన మంత్రి గారితో సమావేశమై ప్రత్యేకమైన విషయంగా పరిగణనలోకి తీసుకోవాలని కోరుదాం, అందరి సహకారంతో 4000 మెగావాట్లు ఎన్‌టిపిసి విద్యుత్తు మూడు సంవత్సరాల్లో సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుందాం.

రెండవది, విద్యుత్తును ఛత్తీశ్ఘడ్ రాష్ట్రం నుంచి కొనుగోలు చేయడానికి లేదా ఉత్తర, దక్షిణ అనుసంధాన గ్రిడ్ నుంచి మరొక 4000 మెగావాట్ల విద్యుత్తును తెచ్చుకునే ప్రయత్నం చేద్దాం. దాని ద్వారా మొత్తం 8000 మెగావాట్ల విద్యుత్తు అందుబాటులోకి వస్తుంది. నేను ముఖ్యమంత్రిగా బాధ్యలు చేపట్టిన తరువాత విద్యుత్తు ప్రధానాంశం కాబట్టి జెన్‌కో అధికారులతో

సమీక్ష చేయడం జరిగింది. ప్రస్తుతం అమలులో ఉన్న, అమలు కాబోతున్న పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి కోల్ మినిస్ట్రీ ఆఫ్ ఇండియా ద్వారా బొగ్గు కేటాయింపు చేయవలసి ఉంది. కానీ ఇంతవరకు బొగ్గు కేటాయింపులు జరగలేదు. ఒక పంచవర్ష ప్రణాళికకే బొగ్గు ముక్క కేటాయింపు లేదు. ఈ విషయం చాలా మందికి తెలియదు. సార్ సింగరేణి మనదే కదా అంటారు. కంపెనీ మనదే కానీ అందులో బొగ్గు ముక్కకు కూడా మనకు అధికారంలేదు. బొగ్గు కాబట్టి అది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తేనే బొగ్గు మనకు వస్తుంది. కేంద్ర ప్రభుత్వాన్ని కాదని ఒక రవ్వ కూడా తీసుకునే అవకాశం లేదు.

కాబట్టి సింగరేణి మనదే అయినా రాష్ట్రానికి డివిడెండ్ల రూపంలో లాభాలొస్తాయే తప్పా, బొగ్గు మీద రాష్ట్రానికి అధికారం ఉండదు. ఎన్‌టిపిసి కూడా కేటాయింపుల కోసం కేంద్రం ముందు నిలబడింది. మధ్యప్రదేశ్, ఒరిస్సా రెండు రాష్ట్రాల్లో మనకు బొగ్గు గనులు కేటాయించబడ్డాయి. దాన్ని కూడా మనం దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు ఒక రాష్ట్రం పోతే, తెలంగాణకు ఒక రాష్ట్రం వస్తుంది. మనకు మధ్యప్రదేశ్ లేక ఒరిస్సా నుంచి కేటాయించిన గని వస్తుందా అనే విషయం దృష్టిలో ఉంచుకొని మనం విద్యుదుత్పత్తి మొదలు పెట్టాలి. సింగరేణి మన రాష్ట్రానికి చెందిన కంపెనీ కాబట్టి మనందరం కలిసి ప్రత్యేక క్యాటగిరీ క్రింద 2000 మెగావాట్ల విద్యుత్తును తీసుకునేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా ప్రధానమంత్రి గారికి విన్నవిద్దాం. ఆ రకంగా కూడా చేయాల్సిన అవసరం ఉంది.

ఆంక్షలు లేని బొగ్గు అంతర్జాతీయ మార్కెట్‌లో అందుబాటులో ఉంది. ఆ బొగ్గును దిగుమతి చేసుకోవచ్చు, దాన్ని ఎవరూ ఆపలేరు. వెరసి పై మార్గాలన్నింటి ద్వారా 6000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోమని నేను అధికారులకు ఆదేశాలిచ్చాను. 6,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి తెలంగాణా జెన్‌కో శ్రీకారం చుట్టబోతోంది. నేను ప్రభుత్వ పాలసీని స్పష్టంగా తెలియజేస్తున్నాను, ఖచ్చితంగా తెలంగాణా విద్యుత్ రంగంలో ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యాన్ని రానీయమని, దాన్ని తెలంగాణా జెన్‌కోనే చేపడుతుంది. ఎందుకంటే.. తెలంగాణా జెన్‌కో రిచ్ అయితే తెలంగాణా ప్రజల మీద భారం తగ్గుతుంది. ఈ విధంగా 4,000 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు, 4000 మెగావాట్లు ఎన్‌టిపిసి, 6,000 మన రాష్ట్రం ఉత్పత్తి చేసుకుంటే మొత్తం 14,000 మెగావాట్లకు చేరుకుంటాం. ప్రస్తుతం ఉన్న పంపిణీలో పాతది, కొత్తగా రాబోయేది కలిసి 6,000 మెగావాట్లు విద్యుత్తు అని అనుకున్నా.. మనం 20000 మెగావాట్ల దశ చేరుతాం. 20,000 మెగావాట్ల దశ దాటితే తెలంగాణాలో

ఖచ్చితంగా విద్యుత్తు మిగలు ఏర్పడుతుంది. ఐటిఐఆర్‌కు 24x7 విద్యుత్తు సరఫరా చేయగలుగుతాం. ఉన్న పరిశ్రమలను స్థిరీకరణ చేయగలుగుతాం. కొత్త పరిశ్రమలకు అవకాశం ఇవ్వగలుగుతాం. ఇవి విద్యుత్తుకు సబంధించి మా ముందున్న పరిస్థితులు. అఖిల పక్ష భేటీ నిర్వహించినప్పుడు ఈ ప్రతిపాదనలనన్నింటినీ లిఖిత రూపంలో సమర్పిస్తాం. ప్రభుత్వానికి పారదర్శకత ఉంటుంది. వీటిని సభ్యులందరికీ అందజేయడంలో నాకు ఎటువంటి అభ్యంతరంలేదు. అందరం వాటిని అధ్యయనం చేద్దాం, వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలిద్దాం. మూడు సంవత్సరాలు పూర్తయ్యే నాటికి తెలంగాణాలో విద్యుత్తు మిగులు ఉండే విధంగా ప్రయత్నం చేద్దాం. దేశంలో, ప్రపంచంలో పరిశ్రమలను ఆకర్షించే విధంగా ముందుకు పోదామని నేను సభకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

విండ్‌మిల్ పవరనీ, సోలార్ పవరనీ, సాంప్రదాయేతర ఇంధనమని మనం వింటున్నాం, వినడానికి, చెప్పుకోవడానికి బాగానే ఉంది. కానీ సోలార్ పవర్ ప్లాంట్ 100 మెగావాట్ల విద్యుదుత్పత్తికి ఏర్పాటు చేస్తే, దాని నికర ఉత్పత్తి 20 మెగావాట్లుగా ఉంటోంది. దీన్ని మనం అధిగమించాలి. ఈ విషయమై జర్మనీ, జపాన్ దేశాల్లో చాలా సీరియస్ విజన్‌తో ముందుకు వెళుతున్నాయి. ఒక సంత్సరంలో రాబోతోంది. ప్రపంచంలో విద్యుదుత్పత్తికి ఒకే ఒక ఆధారం సోలార్ పవర్. ఇక్కడ బొగ్గు, గ్యాస్ తదితర ఖనిజాలు తరిగిపోతాయి. The human community of the globe has to explore the new ways. దానిలో భాగంగా సోలార్ పవర్ ప్రకృతిలో భాగమవుతుంది కాబట్టి ప్రపంచం మొత్తానికే సోలార్ పవర్ దిక్కవుతుంది. అందుకే దానికోసం చాలా భయంకరమైన పరిశోధనలు జరుగున్నాయి. అది వచ్చినప్పుడు మనం దాన్ని బాగా అనుసరిద్దాం, దానికోసం ఇప్పటి నుంచే కొంత ప్రారంభం చేద్దాం. సిటీల్లో, పక్కా అర్బన్స్‌లో, సెమీ అర్బన్స్‌లో భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చేప్పుడే రూఫ్ టాప్స్‌లో సోలార్ సిస్టమ్‌ను తప్పనిసరి చేయడం ద్వారా తప్పకుండా కొంత ఎనర్జీ పొదుపు చేయొచ్చు. హైదరాబాదులో, జిల్లా కేంద్రాలన్నిటి ఎక్స్‌ప్లోర్ చేద్దాం. వాటి ద్వారా వందల మెగావాట్లు ఉత్పత్తి కాదు కాబట్టి నేను ప్రస్తావించలేదు. కానీ రేపు మీకు నివేదిక పంపేప్పుడు the possibilities of wind power, possibilities of solar power, తెలంగాణాలో ఉండే అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా ఎండ తీవ్రత ఎంత ఉంటుంది, ఎంత సోలార్ పవర్ ఉత్పత్తి అవుతుంది అన్న అంశాలను శాస్త్రీయ పద్ధతి అధ్యయనం చేసి మీకు తెలియజేస్తాను. దాని గురించి అఖిల పక్ష భేటీలో చర్చిద్దాం . సోలార్, విండ్ పవర్, గోబర్ గ్యాస్ ప్లాంట్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ముందుంటుంది. దాని వివరాలు అధ్యయనం చేయమని నేను తెలియజేస్తున్నాను.

సభ్యులు అనేక సాధారణ విషయాలను చెప్పారు. సంక్షేమం, సాగునీరు, విద్యుత్తుకు సంబంధించిన విషయాలను మినహాయిస్తే.. ఉద్యమకారులపై కేసులు ఎత్తివేతకు ఆదేశాలివ్వమని చెప్పారు. ఉద్యమకారులపై కేసుల విషయంలో నేను ముందు స్థానంలో ఉంటాను. గతించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు నాపై మోపిన కేసులు సుమారు 489. నాకు తెలిసి తెలంగాణలోని పోలీసు స్టేషన్లలో ఫలానా స్టేషన్‌లో కేసు లేదనేదే లేదు. నన్ను అరెస్టు చేయడానికి అన్ని పోలీసు స్టేషన్లల్లో అడ్వాన్స్‌గా నాపై కేసులు పెట్టారు. అవన్నీ ఫాల్స్ కేసులు. అలాగే, విద్యార్థులు బస్సులు తగలు పెట్టారని, దొమ్మీలు చేశారని... ఒకే సమయంలో 2.00 గంటలకు ఒకే విద్యార్థి ఉస్మానియాలో ఉన్నట్లు, పంజాగుట్టలో ఉన్నట్లు, బంజారా హిల్స్‌లోని మంత్రుల క్వార్టర్స్‌లో ఉన్నట్లు 28 నుంచి 30 మంది విద్యార్థులపై కేసులు పెట్టారు. అవన్నీ ఉద్యమ అణచివేతకు పెట్టిన ఫాల్స్ కేసులు కాబట్టి వంద శాతం ఉద్యమ కాలంలో తెలంగాణా వాదుల మీద, తెలంగాణా విద్యార్థులు, యువకుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తానని శాసన సభకు హామీ ఇస్తున్నాను. రైల్వే కేసుల ఎత్తివేత మన పరిధిలో ఉండదు, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది, కాబట్టి కేసుల ఎత్తివేతకు మనం కేంద్ర ప్రభుత్వంతో సమీక్ష చేయాలి, అక్కడి న్యాయ మూర్తులతో మాట్లాడాలి, మన అడ్వకేట్ జనరల్‌తో చర్చించి మన పరిధిలోని కేసులన్నీ మనం ఎత్తేద్దాం. రైల్వే కేసుల ఎత్తివేత కూడా చేద్దాం. అదే విధంగా పాషాఖాద్రీ గారు మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధి గురించి, ఉర్దూ భాష గురించి చెప్పారు. రాబోయే 15 రోజుల్లో రంజాన్ ఉందనీ చెప్పారు. రేపు శాసన సభ సమావేశాలు ముగియగానే 15,16 తేదీల్లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నాను. నేనే స్వయంగా రంజాన్ ఏర్పాట్ల గురించి సమీక్షిస్తాను. అఖిల పక్షసమావేశం ఏర్పాటు చేద్దాం, నగర పార్లమెంటు, శాసన సభ్యులను ఆహ్వానిద్దాం, నగర మేయర్‌ని పిలుచుకొని శాసన సభ్యులం కూర్చొని రంజాన్ పండుగకు అద్భుతమైన ఏర్పాట్లు జరిగే విధంగా చేద్దామని పాషాఖాద్రీ గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ (మైకులేకుండా) అధ్యక్షా, మహంకాళి జాతర రాబోతోంది. దాని గురించి కూడా మట్లాడండి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (మైకులేకుండా) అధ్యక్షా, వినాయక చవితి పండుగ కూడా రాబోతున్నది ....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ఇంటరప్ట్ చేయకండి.

1.20 మ. శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్) మాకు కూడా బాధ ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ వారి గురించి చెప్పారు. హైదరాబాదు సిటీ

నుండి ప్రజా ప్రతినిధులను పిలుస్తామన్నారు. మీరు అన్ని పార్టీల వారిని పిలిచి మాట్లాడండి. వినాయకచవితి అనేటప్పటికి ఎవరి బాధ వాళ్లది అని మంత్రి గారంటే - ఇదేమి సాంప్రదాయం అధ్యక్షా? ...

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా.. అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రి గారు సమాధానమిస్తున్నారు. మీరడిగిన దానికి కూడా సమాధానమిస్తారు కూర్చోండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా.. అధ్యక్షా.. వారిది బాధ అని కాదు. ఎవరు చెప్పాలనుకున్నది వాళ్లు చెబుతున్నారు. అంతకుమించి దాన్లో దురుద్దేశం అక్కర్లేదు. ఇమ్మీడియట్‌గా ఉంది. వినాయకచవితికి మనకు రెండు నెలల సమయం ఉంది. మనకు వెసులుబాటుంది. రంజాన్‌మాసం మరో 15 రోజుల్లో ప్రారంభంకాబోతోంది. శ్రీనివాస్ యాదవ్ గారు చెప్పినట్లు మహంకాళి జాతర త్వరలో. ఆషాఢ మాసంలో ఉంది. వినాయక చవితి చాలా పెద్ద పండుగ. బోనాలు గానీ, ఇంకొకటి గానీ హైదరాబాదు గర్వించే స్థాయిలో జరుగుతాయి. కాబట్టి, తప్పకుండా దానిపైన అందరి అభిప్రాయాలు తీసుకోవాల్సిందే. కాబట్టి, డెఫినెట్‌గా తీసుకుందాము. అట్లాగే, మహంకాళీ బోనాల జాతర కూడా హైదరాబాదులో పెద్ద పండుగ. దానికి కావాల్సిన బందోబస్తు గానీ, మంచినీటి సరఫరా గానీ, విద్యుచ్ఛక్తి సరఫరా గానీ మంచిగా ఏర్పాటు చేసుకుందాం. అదేవిధంగా పాతబస్తీ అభివృద్ధి గురించి చెప్పారు.

محترم چیف منسٹر (Hon’ble Chief Minister): ضرور، میں آپ سے وعدہ کرتا ہوں کہ چند ہی دنوں میں میں پرانے شہر کا دورہ کروں گا۔ وہاں کے جو بھی ایم پیز اور ایم ایل ایز ہیں ان کو ساتھ لے کر ہم وہاں کی عوام سے ملیں گے اور وہاں کے مسائل کو حل کرنے کی ہر ممکن کوشش کریں گے، اس کا میں آپ سے وعدہ کرتا ہوں۔ دوسری بات ہمارے پاشاہ صاحب نے اکبر صاحب کے بارے میں فکر کا اظہار کیا اور ان کی security بڑھانے کے بارے میں کہا، ہم نے ان کی security بڑھا دی ہے، اور اگر اور چاہئے تو ضرور کسی بھی قیمت پر اور بڑھا دیں گے، کیونکہ وہ ایک پارٹی کے فلور لیڈر ہیں، ان کی حفاظت کرنا سرکار کا فرض بنتا ہے، ہم ہر ممکن کوشش کریں گے کہ ان کے ساتھ کوئی برا نہ ہو، ہم ان کی security اور بڑھا دیں گے۔ اسی طرح ہم نے اقلیتوں کی ترقی کے لئے جو ہزار کروڑ کا بجٹ دیا، اس کا آپ نے خیر مقدم کیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ آپ نے اس میں اضافے کے لئے کہا، ضرور ہم اس کے لئے کوشش کریں گے۔ جہاں ہم welfare کے سلسلہ میں دوسروں پر خرچ کریں گے جو ہیں اقلیتوں کا بھی برابر خیال رکھیں گے۔ وہ پروگرام کیا ہیں، میں آپ کے ساتھ تفصیل سے بات کروں گا، آپ proposal دیجئے ہم اس پر عمل کرنے کی کوشش کریں گے۔ ہمارے ڈپٹی سی ایم محمود صاحب بھی ہیں، سب مل کر بیٹھیں گے اور بات کریں گے اور دیکھیں گے کہ کس طرح تلنگانہ میں کام ہونا چاہئے، اس پر ہم ضرور توجہ دیں گے۔ آپ اپنی رائے دے سکتے ہیں، میں آپ کو welcome کرتا ہوں۔ اسی طرح سے قادری صاحب نے کہا کہ شہر میں سی سی کیمرے لگانے کی ضرورت ہے، ضرور میں اس کا پورا پورا خیال رکھوں گا، چند ہی دنوں میں سینیر پولیس آفسرس کو میں لندن اور نیو یارک بھیجوں گا تا کہ وہاں کس طرح سے ہوتا ہے، یہاں اس کو لاگو کیا جا سکے۔ ان کے مطابق وہاں 80% crime کم ہو گیا ہے، یہ صحیح بھی ہو سکتا ہے۔ حیدرآباد میں امن برقرار رکھنا ہماری سرکار کا فرض بنتا ہے، اس لئے اس تجویز پر چند ہی دنوں میں عمل کیا جائے گا، یہ میں آپ سے کہنا چاہتا ہوں۔

చాలా మంది మిత్రులు మాట్లాడుతూ

اقلیتوں کے بارے میں میں ایک بات آپ سے بولنا چاہتا ہوں۔

మొత్తం సభకు నేను ఒక మాట చెబుతాను. 85 శాతం బలహీన వర్గాల రాష్ట్రం తెలంగాణా. ఖచ్చితంగా సంక్షేమానికి నెం.1 ప్రయారిటీ మా ప్రభుత్వంలో ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉంటుంది. ఓసీలలో ఎవరైనా పేదలుంటే వారికి కూడా ఆ సంక్షేమ ఫలాలు అందుతాయి. కొంచెం లెబోరియస్ కేసు నాది. కష్టపడాలనుకున్న కేసు నాది. మంత్రులకు కూడా కేటాయించకుండా ఆ శాఖలు నా దగ్గరే పెట్టుకోవడం కూడా కేవలం అదే కారణమని, ఆ విధంగా కాన్‌సెన్‌ట్రేట్ చేస్తానని నా దగ్గర పెట్టుకున్నాను. ఎట్లా వారు బాగుపడరో చూద్దామని పట్టుదలతో పెట్టుకున్నాను.

اس لئے میں قادری صاحب کو بھی یقین دلاتا ہوں کہ ہم welfare کے سلسلے میں جہاں دوسروں پر خرچ کریں گے، وہیں مسلمانوں پر بھی خرچ کریں گے۔ اس میں آپ کو فکر کرنے کی ضرورت نہیں۔ میں آپ کو اس بات کا یقین دلاتا ہوں۔

అధ్యక్షా, ఓఆర్‌ఆర్ పూర్తి చేయాలని లక్ష్మణ్ గారు ఇంకా చాలా మంది పెద్దలు చెప్పారు. ఇది దాదాపు 152 కిలోమీటర్లు కంప్లీట్ కావచ్చింది, ఇంకా దాదాపు 32 కిలోమీటర్లు ఆల్‌మోస్ట్ కంప్లీట్ కావాల్సి ఉంది. హెచ్ఎండీఏ దీన్ని పరిశీలిస్తోంది. రాత్రే నేను అధికారులను పిలిచి మాట్లాడాను. వీలైనంత త్వరగా దీన్ని పూర్తి చేయిస్తామని సభ్యులకు మనవి చేస్తున్నాను. నెక్స్ట్ మీటింగ్ సమయానికి వివరాలు కూడా అందజేస్తాము. మాకు యాక్షన్ ప్లాన్ ఉంది. ఎప్పటికి పూర్తవుతుందనే వివరాలు కూడా మీకు అందజేస్తాను.

విశ్వనగరంగా హైదరాబాదు. ఇది మనందరిది. హైదరాబాదును కాస్మోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దుతాం. గత 350, 400 సంవత్సరాల నుండి ఇక్కడ హైదరాబాదులోని నిజాం నవాబులు అవలంబించిన పద్ధతుల వల్ల ఒక సెక్యులర్ సిటీగా ఉండేది. క్రైస్తవులు, ముస్లింలు, హిందువులు, సిక్కులు, పార్శీలు అనేక మంది వందల సంవత్సరాల నుండి హైదరాబాదులో ఉంటున్నారు. వాళ్ళు నిజంగా హైదరాబాదు ఉర్దూ డెక్కనీ, హైదరాబాదు బిర్యానీ ఫ్లేవరు మన తెలంగాణా ఇళ్లలో ఎట్లా ఉంటుందో, ఉత్తర భారత దేశ కాయస్త బ్రాహ్మణుల ఇళ్లలో బిర్యాని కూడా అలాగే ఉంటుంది. వాళ్లు మాట్లాడే ఉర్దూ కూడా హైదరాబాద్ వాళ్ల ఉర్దూలాగే ఉంటుంది.

గతంలో పని చేసిన ఎలక్షన్ కమీషనర్ లింగ్డోగారు నార్త్ ఈస్ట్ నుండి వచ్చి శంకరపల్లిలో ఉంటున్నారు. గ్లోబ్ అండ్ అక్రాస్ ఇండియా, పీపుల్ లవ్ అండ్ లివ్ ఇన్ హైదరాబాద్. నేను

అంటే విమర్శ క్రిందకు వస్తుంది. గతించిన ముఖ్యమంత్రులు మేము అంత చేశాము, ఇంత చేశామని అంటారు. చెప్పుకుంటే సిగ్గుచేటు. ప్రత్యక్షంగా మన శాసనసభ ముందు, ముఖ్యమంత్రిగారి క్యాంప్ ఆఫీసు ముందు వర్షం వస్తే నీళ్లు ఆగిపోతాయి. టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ముందు కూడా భయంకరంగా నీళ్లు ఆగిపోతాయి. నగరంలో లోతట్టు ప్రాంతాలకు కూడా నీళ్లు వస్తాయి. ప్రతి సంవత్సరం టివిలలో చూపిస్తూనే ఉంటారు. హైదరాబాద్‌లో ఏ మాత్రం చర్య తీసుకోరు. హైదరాబాదులో జిహెచ్ఎంసి వాళ్లని పిలిచి మాట్లాడడం జరిగింది. వర్షాకాలం వస్తుంది, మేము కొత్తగా గవర్నమెంట్‌లోకి వచ్చాము, ఈ బదనాం అంతా మా మీద పడాలా? డ్రెయిన్స్ అన్నీ క్లీన్ చేయమని చెప్పాము. నగర శాసనసభ్యులను కూడా మీటింగుకు పిలుస్తాము. ఈ సీజన్‌లో జిహెచ్ఎంసి వారు ఎంత వరకు చేయగలరో అంతవరకు చేయిస్తాము. వచ్చే సంవత్సరం నుండి పూర్తిగా చేస్తాము. హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇప్పటి వరకు చేసినవన్నీ తుస్సు ప్లాన్స్ అధ్యక్షా. ఎందుకంటే నీళ్లు చక్కగా లేవు, విద్యుచ్ఛక్తి రాదు, ఏదిరాదు. కాని ఇప్పుడు అలా కాదు, ఖచ్చితంగా హైదరాబాద్ విశ్వనగరం కావాలి, మాటలలో కాదు, చేతలలో కావాలి. హెచ్ఎండిఏ వారితో మీటింగ్ పెట్టాను. ఖచ్చితంగా హైదరాబాద్‌లో ఉన్న కంజెషన్ ఈజ్ అవుట్ కావాలి. హైదరాబాద్‌లో ఎవరిదైనా పెండ్లికి పోతే పనిష్‌మెంట్ అధ్యక్షా. పెండ్లిలో ఉండేది పది నిమిషాలైతే, ట్రాఫిక్‌లో రోడ్డు మీద వచ్చేది గంటన్నర, వెళ్లేది గంటన్నర అంటే మొత్తం మూడు గంటలు రోడ్డు మీద ఉంటాము. రాజకీయ నాయకుల ఇళ్లలో ఒకటే ముహుర్తానికి పది పెళ్లిళ్లు ఉంటాయి, పెండ్లి చూడలేము, పెళ్లికి వెళ్లేసరికి అప్పగింతలు తంతు జరుగుతూ ఉంటుంది. పోకపోతే మర్యాదగా ఉండదు. క్యాచ్ చేయలేని పరిస్థితిలో ఉంటాము. విశ్వనగరం కావాలంటే అద్భుత నగరంగా కావాలి. ట్రాఫిక్ ఈజ్ అవుట్ కావాలంటే సైంటిఫిక్ మెథడ్స్ కావాలి. మెట్రో వస్తుంది. అది కొంత అశాస్త్రీయంగా ఉంది. మన శాసనసభ ముందు నుండి పోతుంది, శాసనసభ ఒక హిస్టారికల్ కట్టడం దాని గ్లోరీ పోతుంది, శాసనసభ ముందున్న అమర వీరుల స్థూపం పోతుంది, ఢిల్లీ , బెంగుళూర్‌లలో హిస్టారికల్ ప్లేసెస్ వచ్చిన చోట మెట్రో ట్రెయిన్‌ను అండర్‌గ్రౌండ్ విధానం ద్వారా నడుపుతున్నారు. అలాగే అంతకుముందు సుల్తాన్ బజార్‌లో ధర్నాలు చేశాము, అప్పటి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది, సుల్తాన్ బజార్‌కు చరిత్ర ఉంది. సుల్తాన్ బజార్ లేకపోతే హైదరాబాద్ లేదు, దాని యొక్క మజా ఏమిటో ఫ్లావర్ ఏమిటో హైదరాబాదీలకే తెలుసు. ధ్వంసం కాకముందే స్పందించాలి. హెరిటేజ్ బిల్డింగ్స్ పోవడానికి మేము ఒప్పుకోము. ముందు తరాల వారికి హైదరాబాద్ గురించి తెలియాలంటే సుల్తాన్ బజార్ ఉండవలసిందే. శాసనసభ ముందు, సుల్తాన్ బజార్ లాంటి చోట్ల మెట్రో ట్రెయిన్ అండర్ గ్రౌండ్ నుండి

పోవలసిందే. లేదంటే మెట్రో ట్రెయిన్ రానివ్వము. అధికారులకు చెప్పాను, అలాగే ఎల్‌అండ్‌టి వారికి కూడా చెప్పడం జరిగింది. అవసరమైతే అలైన్మెంట్ చేంజ్ చేయాలని కూడా చెప్పడం జరిగింది, ఛేంజ్ చేపిస్తాము. అవన్నీ అన్ని పార్టీల ముందు పెడతాము.

ఫీజు రీఇంబర్స్‌మెంట్‌కు సంబంధించి కూడా చాలా మంది చెప్పారు. దానికి సంబంధించి ఆల్ పార్టీ మీటింగ్ పెడతాను. రీఆర్గనైజేషన్ చట్టంలో పది సంవత్సరాలు కంబైన్డ్‌గా ఉంటాయని అన్నారు. ఇక్కడ చాలా మంచి ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. చిత్తూరు, వైజాగ్, ఉభయ గోదావరి, ఆంధ్రలోని అన్ని జిల్లాల వాళ్లు ఇక్కడ జాయిన్ అయ్యారు. ఇక్కడ జాయిన్ అయిన ఆంధ్ర విద్యార్థులకు మనం రీఇంబర్స్‌మెంట్ ఇవ్వాల్నా? వద్దా అనేది ప్రభుత్వం ఒక్కరే నిర్ణయం తీసుకునేది కాదు. What to do? మనం తెలంగాణా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోలేం. అడ్మిషన్లు ఆపలేం. అవి షెడ్యూలు ప్రకారం జరగాల్సిందే. అదేవిధంగా తెలంగాణా ప్రభుత్వ ధనం, తెలంగాణా బిడ్డలకే పోవాలంటే ఏం చేయాల్నో ఆ విధి విధానాలన్నింటి మీద మనమందరం కూర్చుని నిర్ణయం తీసుకుందాం. Within 15 days, శాసన సభ సమావేశాలు ముగిసిన తరువాత రెండు రోజుల్లోపే ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుస్తాము. దాని ప్రకారం ముందుకు పోతాము. అదేవిధంగా ఆరోగ్యశ్రీ, 108, 104 ప్రారంభించినా సరే మూలకు పడున్నాయి. అవి ఒకప్పుడు రయ్‌మనేవి ఇప్పుడు కుయ్ మంటున్నాయి. వాటన్నింటినీ కూడా మళ్లీ రయ్ రయ్‌మనిపిస్తూ పటిష్టం చేస్తాము. పకడ్బందీగా అవి పని చేసే విధంగా డెవలప్ చేస్తాము. అదేవిధంగా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు తప్పకుండా అభివృద్ధి కావాలి. నిన్న పాషాఖాద్రీ గారు డిమాండ్ చేశారు. నగరం విస్తరించింది. ఆరోగ్య సేవలు విస్తరించాలి. ప్రభుత్వ రంగంలో వైద్యం గతంలో నిర్లక్ష్యం చేయబడింది. అది కునారిల్లిపోతోంది. ఇప్పుడు అట్లా కాదు. ఎట్టిపరిస్థితుల్లో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో పూర్వవైభవమే కాదు. ఖచ్చితంగా రెండు ఆసుపత్రులను నిమ్స్ తరహాలో మోడ్రన్ హాస్పిటల్స్‌గా తయారు చేసేలా చర్యలు తీసుకుంటామని నేను హామీయిస్తున్నాను. ఇమ్మీడియట్‌గా మొదటి కేబినెట్ సమావేశంలో అనుకున్నాము...

శ్రీ చింతల రామచంద్రారెడ్డి సార్, ఈ హాస్పిటల్స్ విషయంలో..

(సభకు అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావుప్లీజ్.. ప్లీజ్.. క్లారిఫికేషన్స్‌లో అడగండి.

మిస్టర్ స్పీకర్‌రామ చంద్రా రెడ్డి గారూ.. మీకు క్లారిఫికేషన్స్ అడిగే అవకాశముంది. దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రి గారిని కంప్లీట్ చేయనివ్వండి.

SRI. K. CHANDRA SEKHAR RAO: Sir, I am not yielding. మీరు క్లారిఫికేషన్స్‌లో అడగండి.

(అంతరాయం )

అధ్యక్షా, 14 గ్రామ పంచాయతీలను గుర్తించింది. ఎట్టి పరిస్థితుల్లో రాబోయే రోజుల్లో కేబినెట్ డెసిషన్‌ని వెలువరిస్తాము. ఎట్లాగూ గ్రామ పంచాయతీల ఎన్నికలు అయిపోయాయి. జిల్లా కలెక్టర్లకు త్వరలో ఆదేశాలిస్తాం. జనాభా ఎంత ఉండాలి, క్రైటీరియా ఏమిటనేది ఆల్‌పార్టీ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుంటాము. అందరం కలిసి నిర్ణయం తీసుకుందామని మనవి చేస్తున్నాను. తరువాత కొంతమంది మిత్రులు మాట్లాడుతూ జీ.ఓ.నం.767 రద్దు చేయాలని మాట్లాడారు. తప్పకుండా దాన్ని రద్దు చేస్తాము. ఇటీవల సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చింది, ఖచ్చితంగా నష్టపోయిన గీత కార్మికులకు లాభం జరిగే విధంగా జంట నగరాలలో పాత సొసైటీలు, పాత కల్లు దుకాణాలు తెరిపిస్తాం. గీత కార్మికులకు న్యాయం చేస్తామని కూడా మనవి చేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా ఖమ్మం జిల్లాలో స్టీలు ప్లాంటు గురించి సున్నం రాజయ్య గారు, వెంకటేశ్వరరావు గారు చెప్పారు. అది బయ్యారంలో పెట్టాలని సభ్యులు సూచించారు. తప్పకుండా బయ్యారంలో నిక్షేపాలున్నాయి. కరీంనగర్ జిల్లాలో, వరంగల్ జిల్లాలో ఉన్న ఇనుప ఖనిజం కూడా అక్కడిదే గట్టిగా ఉంటుంది కాబట్టి, మొన్న నేను మోడీ గారిని కలిసినప్పుడు పిటీషన్ ఇచ్చి ఉన్నాను. బయ్యారంలోనే పెట్టాలని ప్రధానమంత్రి గారికి చెప్పివున్నాను. ఆ విధంగా మనమందరం కలిసి అవసరమైతే ఆల్‌పార్టీ డెలిగేషన్ ఢిల్లీకి పోయైనా సరే బయ్యారంలోనే ఉక్కు పరిశ్రమ పెట్టించుకుందాం. ప్రభుత్వం ఆ ప్రయత్నం చేస్తుందని మీకు మనవి చేస్తున్నాను. పోలవరం ముంపు గ్రామాల గురించి చర్చ అవసరం లేదు. అందరం కలిసి దీన్ని ఎదుర్కోవాల్సిందే. ఇందిరాసాగర్, ఇంకేదో సాగర్ ఉంది దాని సంగతేమిటని అడిగారు.

(రాజీవ్‌సాగర్ అని కొందరు సభ్యులు గుర్తు చేశారు)

రాజీవ్‌సాగర్ అని అడిగారు. ఏడు మండలాలు మునిగితే అక్కడి గ్రామాలు మునిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లా శాసన సభ్యులందరూ చెబుతున్నారు. కాబట్టి, 7 మండలాలలను మునగకుండా ఉండే విధంగా పోరాటం చేస్తున్నాము. నేను మొన్ననే బిఏసీలో కూడా చెప్పాను. నిన్న రేవంత్ రెడ్డి గారు కూడా ఆ మాట ప్రస్తావించారు. ఈ రోజు గవర్నర్ ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపి, తీర్మానం పెట్టుకుందామనుకున్నాము. పోలవరం ముంపు గ్రామాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను వెనక్కు తీసుకోవాలని, ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్‌లని కలపాలని చెప్పి రేపు శాసన సభ మొత్తం తీర్మానం చేద్దాము. ఆ తీర్మానాన్ని ప్రభుత్వం

ప్రతిపాదిస్తుంది. అట్లాగే, షార్ట్ పీరియడ్‌లోనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోయి, అందరం పోయి కేంద్ర ప్రభుత్వానికి చెప్పి కూడా వద్దాము. దాని కొరకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా పెద్దలు రెడ్యా నాయక్ గారు సీనియర్ శాసన సభ్యులు. వారు అనేక విషయాలు చెబుతూ జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ గురించి చెప్పారు. తప్పకుండా జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరగవలసి ఉంది . మేం కూడా హర్రీగా ఏం లేము. కానీ, జిల్లాల ప్రాతిపదికగా జరగాల్సిన అవసరముంది. ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియాకి కూడా జిల్లాల ప్రాతిపదికగానే నిధులు కేటాయించే కల్చర్ ఉంది. అన్ని రాష్ట్రాలకు వెళుతున్నాయి. కానీ, భారత దేశంలో రెండే రెండు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలు మాత్రమే పునర్విభజన చేయలేదు. కాబట్టి, మనం చేసుకుంటే, జిల్లాల సంఖ్య పెరిగితే కేంద్ర నిధులు కూడా పెరిగే అవకాశముంది. గ్రాంట్లు కూడా పెరిగే అవకాశముంది కాబట్టి, పరిపాలనా సౌలభ్యం కూడా వచ్చే ఆస్కారముంది కాబట్టి చేయాల్సిన అవసరముంది. దానికే మేం చెబుతున్నాం. కేంద్రానికి పోదాం, ఇప్పటికి మనకు అధికారం లేదు. ఖాళీ జిల్లా ఏర్పాటు చేస్తే లాభం ఏం జరగదు. జిల్లా ఏర్పాటు చేస్తే, పూర్తి స్థాయిలో అడ్మినిస్ట్రేషన్‌కు స్థానం ఉండాలి. అందుకోసం మొత్తం ఒక్కసారే కాకుండా, రాబోయే ఒకట్రెండు సంవత్సరాల్లో అన్నీ వచ్చేలా ఏర్పాట్లు చేసుకుందాము. ఇది కూడా అఖిలపక్ష సమావేశంలోనే నిర్ణయిస్తాము. ఏ జిల్లా ఎక్కడ అనేది. ఒంటెద్దు పోకడగా మాత్రం ఉండదని నేను సభ్యులకు తమరి ద్వారా హామీయిస్తున్నాను.

అంతేగాక అధ్యక్షా, పారిశ్రామికంగా అభివృద్ధి గురించి చెప్పమని చెప్పారు. నేను మీకు మనవి చేస్తున్నాను. ఇందాక పవర్ అంశంలోనే చెప్పాను. జానారెడ్డి గారు కూడా హెచ్చరించారు. పరిశ్రమలను పోనివ్వద్దని అన్నారు. కొత్త వాటిని ఆహ్వానించాలన్నారు. వారి వాదనని అంగీకరిస్తూనే నేను వారికి ఒక్కటే ప్రామిస్ చేస్తున్నాను. ఖచ్చితంగా హైదరాబాదుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రావడానికి సంపూర్ణమైన అవకాశముంది. ఎందుకంటే, ఇందాక ఒక మాట కూడా వచ్చింది. నేను ప్రధానమంత్రి గారికి కూడా చెప్పాను. మళ్లీ అఖిలపక్షంతో ఢిల్లీకి పోయినప్పుడు కూడా చెబుతాము. నేను ఒక్కటే కోరుతున్నాను. అయ్యా! మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏమిచ్చినా మాకు అభ్యంతరం లేదు. స్పెషల్ కేటగిరీ ఇచ్చుకోండి. ఇంకో కేటగిరీ ఇచ్చుకోండి. మా గవర్నమెంట్‌కు పంచాయతీ లేదు. పాపం వాళ్లు మా సాటి తెలుగు సోదరులే. వాళ్లు బాగుపడాల్సిందే. ఆ రోజు మన్మోహన్ సింగ్ గారిని నేను, మందా జగన్నాథం,

డా.కె. కేశవ్ రావు (రాజ్యసభమెంబరు), ఇంకొక ఇద్దరు మిత్రులు, ఈనాటి ఆర్థిక శాఖామాత్యులు అరుణ్ జైట్లీ గారు కలిసి రాజ్యసభలో బిల్లును పాస్ చేయించడానికి ఆ రోజు మేం పడ్డ బాధ వర్ణనాతీతం. సరే, అదంతా ఇప్పుడు అనవసరం. మేం పోయి ప్రధానమంత్రి గారి చేత రాజ్యసభలో పాస్ చేయించమని అన్నాము. ప్రధానమంత్రిగారు వెరిఫై చేసి, సోనియాగాంధీగారితో మాట్లాడి చేయడం జరిగింది. ప్రధానమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పాలి. సోనియాగాంధీగారి ఆదేశాల మేరకు రాజ్యసభలో మాట్లాడిన వారిని శాంతింప చేయడానికి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. సోనియా గాంధీగారు రాజ్యసభలో పాస్ కావడానికి ఆ విధంగా మార్గం సుగమమం చేశారు. ఆ స్టేట్‌మెంట్‌ను గమనిస్తే మీకు ఒక విషయం తెలుస్తుంది. Incentives will be extended to both the States అని చెప్పడం జరిగింది.

1.40 మ. అదే మాట నేను శ్రీ మోడీ గారికి చెప్పాను. అయ్యా, మీరు ఆంధ్రాకు ఏమి ఇస్తారో ఇవ్వండి. కానీ అక్కడ ఇచ్చి మాకివ్వకపోతే ఇక్కడ పరిశ్రమలు తగ్గిపోతాయి. కాబట్టి ఆ అన్యాయం మాకు చెయ్యొద్దు. మాకు రాజధాని వుంది. మాకు రాజధాని అక్కర్లేదు. కానీ స్పెషల్ కేటగిరి గాని, ట్యాక్స్ హాలిడే గానీ, ఇంటెన్సివ్స్ గాని, రాయితీలు గానీ అక్కడ ఇచ్చేట్లయితే సమాంతరంగా మాకూ ఇవ్వాలని చెప్పాను. మోడీ గారు కూడా నాకు హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రానికి ఒక నీతి, తెలంగాణ రాష్ట్రానికి మరొక నీతి ఉండదు చంద్రశేఖర్ రావుగారూ, మీకు హామీ ఇస్తున్నా,

(శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

నాకు తెలియకున్నా, ఏమైనా సమస్య ఉంటే మీరు నాకు చెప్పండి, నేను నిన్నటి దాకా కూడా ముఖ్యమంత్రిగానే ఉన్నాను, దేశానికి ప్రధాన మంత్రి అయ్యాను. ఇంతకంటే ఎక్కువ అయ్యేదేమీ లేదు. ఇప్పుడు దేశం బాగు కావాలన్నదే నా కోరిక. కాబట్టి నేను వివక్ష పాటించను. అన్ని రాష్ట్రాలు నాకు సమానమే అని చెప్పారు అధ్యక్షా.

( శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

అంత మంచి మాట చెప్పినందుకు నేను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

( శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

అదే స్పిరిట్‌తో వారు మనకు అండదండలుగా ఉంటారని నేను ఆశిస్తున్నాను అధ్యక్షా. అలా ముందుకు పోదామని నేను మనవి చేస్తున్నాను.

బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీ, ఇండస్ట్రియల్ ఫ్రెండ్లీ పాలసీ. అన్ని పక్షాలు దీనిలో ఉంటాయి. ఇంకోమాట కూడా నేను మీకు మనవి చేస్తాను అధ్యక్షా. రాజకీయ అవినీతి నిర్మూలిస్తాను అని చెప్పాను. ఒట్టిమాట చెప్పలేదు. పరిశ్రమలకు కేటాయించే భూములు గానీ, ఇతరత్రా గానీ ముఖ్యమంత్రి కార్యాలయంలో .... అధ్యక్షా, వీటికి ఛీఫ్ సెక్రటరీ అధ్యక్షతన, సీనియర్ సెక్రటరీలతో ఒక కమిటీ వేసి, అవినీతి జరుగకుండా, పారదర్శకంగా భూముల కేటాయింపులు ఉంటాయి. ఆ దందా మేము పెట్టుకోదలచుకోలేదు. మా చేతులకు ఆ మట్టి అంటించదలచుకోలేదు.

( శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

ఆవిధంగా వీళ్ళకు ఏమి కావాలంటే అది చేస్తాం. ఒక బెస్ట్ సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేస్తామని మొత్తం ఒక ప్యాక్. నేను చెప్పాను. ఒక ఇన్వెస్టర్, ఒక పారిశ్రామికవేత్త హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన వెంటనే, తెలంగాణ ప్రొటోకాల్ ఆఫీసర్ వెళ్ళి ఆయనను రిసీవ్ చేసుకుంటారు. ఆ పారిశ్రామికవేత్త వచ్చి సి.ఎం.ఆఫీసులో ఒక దరఖాస్తు ఇస్తే, ఏ ఆఫీసుకు పోయి, ఏ పైరవీలు లేకుండా......... ఆయన వివరాలు తీసుకొని, అది నిజంగా లాభం జరిగే పరిశ్రమ అనుకుంటే, తెలంగాణలో ఉపాధి కల్పించే పరిశ్రమ అనుకుంటే, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందనుకుంటే, దానిని మంజూరు చేస్తూ, దానికి కావలసిన మొత్తం పర్మిషన్లు, మొత్తం అలోకేషన్లు ఇచ్చేసి, ఒక్కటే ప్యాకెట్ చేసి, సింగిల్ విండోలాగా ఆ పారిశ్రామికవేత్త చేతిలో పెట్టడం జరుగుతుంది.

( శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

ఇట్లాంటి విధానం అవలంబిస్తే, మొత్తం భారతదేశంలో ఉన్న పరిశ్రమలన్నీ మనదగ్గరకు పరిగెత్తుకువచ్చే పరిస్థితి వస్తుంది. మనమందరం కలసి కూర్చుని ఆ విధంగా తయారు చేద్దాం. అప్పుడు అది తెలంగాణ స్టేట్ యొక్క బెటర్ ఇండస్ట్రియల్ పాలసీ అవుతుందని మనవి చేస్తున్నాను అధ్యక్షా. ఇండస్ట్రియల్ ఫ్రెండ్లీ పద్ధతిలో ఉంటుందని కూడా నేను మనవి చేస్తున్నాను.

పెద్దలు చాలా విషయాల గురించి అడిగారు. వాటన్నింటి గురించి చెప్పాలంటే, సింగరేణి కార్మికుల విషయానికివస్తే సింగరేణి కార్మికుల కూడా డిపెండెంట్స్‌కి ఉద్యోగాలు గానీ, వారికి సమ్మెకాలపు జీతాలు గానీ, ఇవన్నీ కూడా ఇస్తాం. బిజినెస్ కార్డున్న ప్రతి ఒక్కరినీ

ఉద్యోగంలోకి తీసుకుంటామని చెప్పాం. ఇంకా రెండు విషయాలు ఉన్నాయి. ఈ రెండు విషయాలను మీ అందరి దృష్టిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొన్ని ।డపురుగులు తయారవుతూ వున్నాయి, కాబట్టి సభదృష్టిలో పెట్టాల్సిన అవసరముంది. హౌసింగ్ విషయంలో, శ్రీ రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ స్కామ్స్ గురించి ప్రస్తావించారు. ఒక విషయం నేను సభ్యుల దృష్టిలో పెడుతున్నాను, విజ్ఞులైన ప్రజల దృష్టిలో పెడుతున్నాను. ఏమి చేద్దామనేది మీరే చెప్పండి. దానిని బట్టి నిర్ణయాలు తీసుకుందాం. ఒక్కటి మాత్రం చెప్పదలచుకున్నాను అధ్యక్షా. నీడీ పీపుల్, అవసరమున్న పేద ప్రజలు ఎవరైతే ఉన్నారో, గ్రామీణ ప్రాంతాల్లో 125గజాల స్థలంలో రెండు పడక గదులతో, ఒక హాలు, ఒక వంటగది, ఒక ఇండిపెండెంట్ బాత్‌రూమ్, ఇండిపెండెంట్ టాయ్‌లెట్‌తో సహా మూడు లక్షల పెచ్చిలుకు ఖర్చుతో పేదలకు ఇళ్ళు నిర్మించి ఇస్తాం.

( శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

తక్కువ కట్టినా మంచిగా కడతాం. దీని పేరే వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రాం౯. తెలంగాణ స్టేట్. వీకర్ సెక్షన్స్ స్టేట్. కాబట్టి బలహీన వర్గాల ప్రజలు కూడా నాలుగు చేతులతో బ్రతకాలి, సెల్ఫ్‌రెస్పెక్ట్‌తో బ్రతకాలి, ఆత్మగౌరవంతో బ్రతకాలి. అందుకోసమే కేవలం ఇళ్ళు నిర్మించి ఇవ్వడమే కాదు అధ్యక్షా. అందులో డ్రైన్స్ కూడా ప్రభుత్వమే నిర్మించి ఇస్తుంది. మినిమమ్ ఫెసిలిటీస్‌లో ప్రభుత్వమే నిర్మించి ఇస్తుంది. వీధి దీపాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. మంచినీటి సరఫరా పైప్‌లైన్ కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. సుఖంగా, సంతోషంగా, డబ్బున్నటువంటి వాళ్ళు ఎట్లా నివసిస్తారో, అలా నివసించేటటువంటి, నాగరికతతో నివసించేటువంటి, సెల్ఫ్ రెస్పెక్ట్‌తో నివసించేటువంటి కాలనీలు వస్తాయి. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మిస్తాం. అవసరమైన ల్యాండ్స్ కొంటాం. గవర్నమెంట్ ల్యాండ్స్ ఉంటే వినియోగిస్తాం. స్లమ్‌లెస్ సిటీ హైదరాబాద్.

( శాసనసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

హైదరాబాద్ షల్ బికమ్ ఎ స్లమ్‌లెస్ సిటీ. దీనికి అవసరమైతే హడ్కో నుండి రూ.5000కోట్లు లేదా రూ.10000కోట్లు రుణం తీసుకొనైనా సరే, జంటనగరాలలో మురికివాడలను తుడిచేసే పూచి నాది అధ్యక్షా. ఆ దిశలోనే హైదరాబాద్ విశ్వ నగరం అని పిలవబడాలి కాబట్టే, హైదరాబాద్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను నాదగ్గరే అట్టిపెట్టుకున్నాను.

విద్యుచ్ఛక్తి శాఖ కూడా నాదగ్గరే ఉండడానికి కారణం కూడా అదే అధ్యక్షా. కాబట్టి, ఎట్టిపరిస్థితుల్లో రాత్రి-పగలు పనిచేయాలి కాబట్టి, నాకు ఎక్కువ ఎక్స్ట్రా వర్క్ అయినా సరే విద్యుత్ శాఖను నా దగ్గరే ఉంచుకున్నాను. ఉంచుకోవడానికి కారణం ఇదేనని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను. దీనిలో జరిగినటువంటి నాటకాలు చాలా ఉన్నాయి. దీన్ని ఏమనాలో అర్థంకాని పరిస్థితి. ఇది నా కవిత్వం కాదు. లెక్కలు, ప్రభుత్వ లెక్కలు, 2001 జనాభా లెక్కలు. అధ్యక్షా, మొత్తం ఇప్పటి తెలంగాణ రాష్ట్రం బలహీన వర్గాలతో నిర్మిచబడినటువంటి రాష్ట్రం. 42లక్షల ఇళ్ళు 1983 నుంచి నేటి వరకు అంటే 2014 వరకు కంప్లీట్‌గా నిర్మాణం చేయబడి ఉన్నాయి. ఇవిగాక మరో 5లక్షల ఇళ్ళు మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. అంటే 47 లక్షలు.

( శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు గారిచే అంతరాయం)

ఒక్క నిముషం దయాకర రావు గారూ, నేను చెప్పాక మీరు చెబుదురుగాని. 8 నుండి 10 లక్షల ఇళ్ళు.... 1983-93 మధ్యలో కట్టినవి... సెమీ పక్కాహౌసెస్. మొత్తం రాష్ట్రంలో కట్టినవి 55 లక్షలు. ఈ లెక్కలేమంటే, ఒక 10 లక్షలేమో 1983 నుండి 1993 మధ్యలో కట్టినటువంటి ఇళ్ళు సెమీపక్కా హౌసెస్ కాబట్టి వాటికే మళ్ళీ శాంక్షన్ ఇచ్చారు. ఇదివరకు ఇచ్చిన వాటికి మళ్ళీ శాంక్షన్ ఇచ్చారు. ఇవి లెక్కలు చెప్పేవి. నా సొంత కవిత్వం కాదు. ఈ లెక్కల్ని మీకందరికూ సర్క్యులేట్ చేస్తాను. మొత్తం మీద కలసి ఆ పది లక్షలు సర్క్యులేషన్ తీసేస్తే 45లక్షల మందికి ఇళ్ళ వసతి కల్పించబడింది. 2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబాల సంఖ్య, హౌస్ లోన్స్ యొక్క సంఖ్య 84 లక్షల 21 వేలు. అంటే 50 శాతం పెబ్బడి తెలంగాణలో ఇప్పటికే ఇళ్ళు మంజూరు చేయబడ్డాయి. మరి ఇవి ఉన్నాయా? కాకెత్తుకపోయిందా? ప్రతి ఊళ్లో నుంచి దరఖాస్తులు వస్తున్నాయి. మరి ఆ ఇళ్ళన్నీ ఏమైనాయి? మళ్ళీ ఇళ్ళెక్కడినుండి ఇస్తారు? ఆ గోల్‌మాల్ ఏమిటి? హౌసింగ్ శాఖాధికారులు ఇచ్చిన లెక్కలు ఇవి. నేను నమ్మలేదు. నేనే ఆగ్రహానికి గురయ్యాను. ఈ లెక్కలను నేను శాసనసభకు చెప్తున్నాను. ఇది మామూలు చిన్న విషయం కాదు. ఇది ప్రభుత్వ డిపార్టుమెంట్ ఇచ్చిన అధికారిక లెక్క. పెద్దలు రెడ్యానాయక్ గారు, ఇతర పెద్దలు దీని గురించి మాట్లాడారు. ఈ విషయమ్మై ఎంక్వైరీ చేయమన్నారు. వంద శాతం అధ్యక్షా, ఈ అక్రమార్కులు ఎవరో? వాళ్ళు ఎవ్వరైనా సరే హండ్రెడ్ పర్సెంట్ ఎంక్వైరీ చేసి వారి మీద తీవ్రమైన చర్య తీసుకుంటాం. వారు ప్రజా ప్రతినిధులైనా, పెరవీకారులైనా, ప్రభుత్వ అధికారులైనా ఆ సొమ్ము కక్కిస్తామని నేను మనవి చేస్తున్నాను. కొన్ని వేల కోట్లు ప్రజాధనం ఇలా కోల్పోతే, ప్రేక్షక పాత్ర వహించే ప్రశ్నే లేదు. ఎట్టి పరిస్థితులల్లో ఈ అక్రమార్కుల చరిత్ర బయటికి తీస్తాం. రాబోయే కొద్ది రోజుల్లోనే దానిమీద ఎంక్వైరీ కూడా స్టార్ట్ కాబోతుందని నేను మీకు మనవి చేస్తున్నాను.

మరొక ఐటమ్ ఉంది అధ్యక్షా. ఇది ఇంకా చిత్ర విచిత్రంగా ఉంది. దీనిపైఏమి చేయాలో ఈ శాసన సభ నిర్ణయించాలి. ఇంతకు ముందు తమరికి మనవి చేసినట్లుగా, తెలంగాణ రాష్ట్రంలో 2013 సెన్సెస్ ప్రకారం 84 లక్షల 20 వేల 662 గృహరుణాలు తీసుకున్న కుటుంబాలున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఇష్యూ చేయబడ్డ తెల్ల రేషన్ కార్డులు 91,94,820 ఉన్నాయి. ఇది నా కవిత్వం కాదు అధ్యక్షా, ఇవి లెక్కలు. అసలు కుటుంబాలే 84 లక్షలుంటే, సమారు 92 లక్షల తెల్లరేషన్ కార్డులు ఎక్కడివి?

(శాసన సభ్యుల నవ్వులతో అంతరాయం. ఇదే సమయంలో శ్రీ రేవంత్ రెడ్డి గారు గ్రామంలో, మండలాల్లో, జిల్లాలో, రాష్ట్రంలో ....≂అంటూ చెప్పబోయారు)

ఒక్క నిముషం రేవంత్ రెడ్డి గారూ, అధ్యక్షా ఇవి గాకుండా అంత్యోదయ కార్డులు, గులాబి రంగు కార్డులు.... ఇవి 15,07,599 ఉన్నాయి. వెరసి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1 కోటి 7 లక్షల 2 వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది. ఇవిగాక ఇంకా పెండింగ్‌లో కూడా ఉన్నాయి. మరి ఏమి జరుగుతోంది? రేషన్‌కార్డులు ఇచ్చిన పుణ్యాత్ములు ఎవరు? ఏందిది? కుటుంబాల సంఖ్య కంటే దాదాపు 28 లక్షలు ఎక్కువ రేషన్ కార్డులు ఉన్నాయి? అధ్యక్షా.

(అంతరాయం)

అంటే ఇది ఏమి లెక్క? ఇది ఏమి పద్ధతి? అధ్యక్షా, ఒక్కొక్క రూపాయి చాలా కాష్లీ. వెతుక్కోవాలి. వనరులు కావాలి. మనం అనుకున్న అభివృద్ధి సాధించాలంటే రక్తం మరిగించి నిధులు సమకూర్చుకోవాలి. రిసోర్స్ మొబిలైజేషన్ ఎలానో ప్లాన్ చేయాలి. ఇటువంటి టైమ్‌లో ఇలా వందల కోట్లు, వేల కోట్లు ఇలా పోతుంటే, మనం చూస్తూ ఊరుకోవడం మాత్రం కరెక్ట్ కాదు. ఎలా చేద్దాం? ఏం చేద్దాం? విజ్ఞులైన సభ్యులు మీరు. నేను మీమీదనే పెడుతున్నా? ఆల్‌పార్టీ మీటింగ్ పెడతాం, రండి. ఇంకా జిల్లాల వారీగా, ప్రతీ జిల్లాలో కుటుంబాల సంఖ్య కంటే, రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువ అధ్యక్షా. ఈ టేబుల్స్‌లో ఉన్నాయి. ఇవి చెప్పి నేను మిమ్మల్ని విసిగించదలచుకోలేదు. ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుస్తాం కాబట్టి, డిస్ట్రిక్ట్‌వైజ్, మండల్‌వైజ్ మొత్తం స్టాటిస్టిక్స్ మీకు అందిస్తాం. దాన్నిబట్టి ఎట్టి చర్యలు తీసుకుందాం? ఎట్లా చేద్దాం? ఎట్లా ముందుకు పోదాం? కాబట్టి దీన్ని ఏం చేయాలనే విషయమై అందరం కలసి నిర్ణయం తీసుకుందాం అని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను చాలా బాధ పడుతున్నాను. ఇది మనందరి విషయం. దేనికైనా కూడా ఒక లిమిట్ ఉంటుంది అధ్యక్షా. సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. తెలంగాణ సమాజం

సమైక్య రాష్ట్రంలో వలసవాదుల అహంకారానికి తలవంచాల్సి వచ్చింది. చాలా భయంకరమైనటువంటి విమర్శకు గురైంది. భాష మీద,యాస మీద, సంస్కృతి మీద చాలా భయంకరమైన దాడి జరిగింది. కూసున్నకాడే ఏడ్చినం. ఉర్భ్హౌర్ఖీ జ్భి ఖ్ఖటజోఘీ ఘ్స్టాజ్బీర్ఖట అర్థం కాదు. ఇంతకన్న దుర్మార్గం ఈ ప్రపంచంలో ఉండదు. తెలంగాణ శాసనసభ ప్రొటెంస్పీకర్‌గా కూర్చున్న శ్రీ జానారెడ్డి గారు, మంత్రివర్గ సభ్యులు, ప్రమాణస్వీకారం చేసిన శాసనసభ సభ్యుల బొమ్మలు చూపించుకుంటూ, టి.వి.-9 అనే ఒక సంస్థ టూరింగ్ థియేటర్‌లో కూర్చొని సినిమాలు చూసే మొహాలను మల్టీప్లెక్స్‌లో కూర్చుండబెట్టినట్లుందంట అధ్యక్షా. టూరింగ్ టాకీస్‌లో కూర్చోవలసిన వాళ్ళను మల్టీప్లెక్స్‌లో కూర్చుండబెటితే ఎట్లుంటదో, తెలంగాణ శాసనసభలో పరిస్థితి అట్లుందంట అధ్యక్షా. పొద్దున్నదాక నాకు తెల్వదు. నిన్ననే తెలిసుంటే... ఆగ్రహోదగ్రుడనైదును. నిజమా, అబద్ధమా నమ్మలేకే, ఇవాళ తెప్పించి చూశాను పుటేజ్‌ను. డిపార్టుమెంట్ నుండి తెప్పించి మరీ చూసినా. ఇంకా, ఇంకా అధ్యక్షా, ఎవరికో, ఏదో ఇస్తే, ఎక్కడో మడచి పెట్టుకున్నట్టు, తెలంగాణ అట్లా అని రాశారు. గౌరవ శాసనసభ్యులుకు ఎప్పుడు శాసన సభకు కొత్తగా ఎన్నికైనా, శాసనసభ యొక్క సాంప్రదాయాన్ని బట్టి, శాసన సభ రూల్స్ ఒకోక్కరికి ఇస్తారు. కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ప్రతి కూడా ఒక్కొక్కటి ఇస్తారు. వారికి అందుబాటులో ఉండాలని. ఐపాడ్ ఒకటి ఇస్తారు అధ్యక్షా. అవి ఇస్తే ఎవరికో ఏదో ఇస్తే ఎక్కడో మడచిపెట్టుకున్నట్టు, చూసి రాసినా ప్రమాణ స్వీకారం చదవలేని ఈ మొహాలకు ఐప్యాడ్‌లు ఇస్తే యాడ మడచిపెట్టుకుంటరో... ఇదో కామెంట్.

ఇంకా తెలంగాణ శాసనసభ్యులను పాచికల్లు తాగే మొహాలన్నారు, మన ప్రమాణస్వీకారం చూసి టి.వి.-9 అనే సంస్థ అన్నది. ఒక దళిత అమ్మాయి, బొడిగె శోభ అనే అమ్మాయి, చొప్పదంటి నియోజకవర్గం నుంచి గెలిచి వచ్చింది. ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు ఆ అమ్మాయి కొంత తడబడింది. నాకు భయమయితుంది సార్ అంది. మిగిలినోళ్ళు భయం లేదు కాబట్టి చెప్పిన్రు. దాన్ని చూపించారు టి.వి.-9లో. తెలంగాణ శాసనసభను, సభాధ్యక్షుడును, మంత్రులను ఈ విధంగా కించపరచడమేంటి? ఇంత అహంకారమా అధ్యక్షా? ఇంకా కొన్ని మాటలన్నారట అధ్యక్షా, నేను చూడలేదు. ఈ సీడీలో అన్ని వున్నాయి. ఇది ఒక్కటి అధ్యక్షా. ఇక రెండోది. తెలంగాణ రాష్ట్రమంటేనే ఒక ఈర్ష్య, ఒక అసూయ. ఈ రాష్ట్రం ఏర్పడుటేందని ఒక న్యూనతాభావం కలిగించే ప్రయత్నం కొన్ని పత్రికలు చేస్తున్నాయి. పనిగట్టుకొని కొన్ని పేపర్లు. అందులో మరీ ముఖ్యంగా ఆంధ్రజ్యోతి అనే పేపర్. ప్రతిరోజు విషం కక్కుతూ ఉంది. క్యాబినెట్ మీటింగ్‌లో నేను మంత్రులకు ఆదేశాలు ఇచ్చాను. లూజ్ టంగ్ చేయకండి. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాము. మనం మాట్లాడే విషయాలు బయటకు చెప్పేవి

కావు. నిర్ణయాలు చేయాల్సి ఉంటుంది. Don't be loose your tongue అని నేను చెప్పాను. చాలా జాగ్రత్తలు చెప్పాను. దానికి మొహం చాటేసిన మంత్రులు. అని పత్రికలలో రాశారు. అంటే కేబినెట్ చెప్పినయన్నీ నీకు పూసగుచ్చినట్లు చెప్తే చెప్పినట్లు, లేకపోతే మొహం చాటేసినట్లా? మంత్రులను పట్టుకుని ఏం మాటలు ఇవి? ఈరోజు వార్త అధ్యక్షా, ఆంధ్ర నుంచి హైదరాబాద్‌కు ఇసుక రవాణా బంద్, అంతర్రాష్ట్ర నిబంధనలు అడ్డు, పెరుగుతున్న ధర, రూపాయికి వందకోట్ల రాబడే లక్ష్యం, చెక్‌పోస్ట్ వద్ద సి.ఎస్.టి. విధింపు, ఆంధ్రా నుంచా, ఏపీ నుంచా...వేసెయ్ పన్ను. ఎవరన్నారు అధ్యక్షా? ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? ముఖ్యమంత్రి చెప్పారా? కమర్షియల్ ట్యాక్సెస్ శాఖా మంత్రి చెప్పారా? ఇంకెవరైనా చెప్పారా? ఏ ధైర్యంతో రాస్తారు? ఇంకొటి అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ విభజించబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ స్టేట్ పేరుమీద రవాణా శాఖ సీరీస్ గా పని చేస్తోంది. టి.ఎస్. అనే పేరుతో నంబర్ ప్లేట్ ఉంటోంది. ఎందుకంటే రేపు ఇంటర్‌స్టేట్ పర్మిషన్‌లు ఉంటాయి. ఒక రాష్ట్రపు వాహనం ఇంకో రాష్ట్రానికి వెళ్ళాలంటే ఇంటర్‌స్టేట్ ట్యాక్స్ కట్టాల్సివుంటుంది. మ్యూచ్యువల్ అండర్‌స్టాండింగ్స్ ఉంటాయి. కాబట్టి ఎవరి నంబర్‌ప్లేట్ వారికి ఉంటే, వాహనాన్ని గానీ, దాని ఓనర్‌ను గానీ, రెండు రాష్ట్రాల వారిని గుర్తుపట్టడం సులభమవుతుంది. ఈ విధంగా టి.ఎస్. అనే నంబర్ ప్లేట్ వస్తదంటే, 500ల కోట్ల బాదుడు అని రాస్తరు అధ్యక్షా, పేపర్‌లో. ఎవరు బాదారు అధ్యక్షా. ఏం పన్ను విధించారు ? నంబర్ ప్లేట్‌మీద సీరీస్ మారి టి.ఎస్., అని వస్తూ వుంటే దాన్ని పెద్ద ఇష్యూ చేస్తున్నారు. మారదా? రాష్ట్రం మారినప్పుడు మారదా? ఇటువంటి వాటిని కూడా పెద్ద ఇష్యూ చేస్తున్నారు. ఆంధ్రా నుంచా?..వేసెయ్ పన్ను. అంటే తెలంగాణ గవర్నమెంట్‌ను, తెలంగాణ రాష్ట్రాన్ని ఒక నెగటివ్ ఫ్రేమ్‌లో విడిచి పెట్టడానికి, లేని ఇష్యూను ఉన్నట్లు చేసిపెట్టడానికి, ఇక్కడ బాగా అహంకారం జీర్ణించుకున్నటువంటి కొన్ని పత్రికలు కొన్ని ప్రభుత్వం ప్రకటించని పాలసీలు ప్రకటించినట్లుగా, ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లుగా, ఇట్లైతే మీరు ఏమంటరు?

2.00 మ. నేను వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నాను. ఇది శాసనసభ గౌరవానికి సంబంధించిన విషయం. టీవీ9 ఏ పద్ధతిని పాటిస్తుంది? అవసరమైతే తమిళనాడు తరహా కేబుల్ టీవీ చట్టాన్ని తెస్తాం. ఇటువంటి టీవీ చానళ్లపై తగిన చర్యలు తీసుకుంటాము. చాలా తుపానులు చూశాం, చాలా విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్నాం. నేను చాలా మొండిఘటాన్ని. ఈ పిట్ట బెదిరింపులకు, లంగా ప్రచారానికి ఎవరూ భయపడేవారు లేరు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ మాట నా గుండె మండి చెపుతున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ఒక అద్భుత రాష్ట్రంగా నిలబెడతాం. దాని కోసం మీ అందరి సహకారం కావాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(మరలా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) అధ్యక్షా, శాసనసభ్యులను, తెలంగాణ ప్రజలను అగౌరవపరిచే విధంగా, కించపరిచే విధంగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల చిత్రీకరణను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనిని ప్రివిలేజ్ మోషన్‌గా స్వీకరించి మీడియాపై తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని భావిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రస్తావించని అంశాలను మీ దృష్టికి తేవాలనుకుంటున్నాను. తెలంగాణ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులతోబాటు విద్యార్థులు, యువకులను కూడా ప్రధాన పాత్రదారులుగా చెప్పుకోవచ్చు. 2009వ సంవత్సరం డిసెంబర్‌లో టీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో వారిని అరెస్ట్ చేసి నిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించడం, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు డిసెంబర్ 11న ‘ఛలో అసెంబ్లీ’ అని పిలుపునివ్వడం, కేంద్ర ప్రభుత్వంలో కదలిక రావడం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేయడం మనకు తెలిసిందే. విద్యార్థులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టినందున కేసులలో ఇరుకున్నవారిని ముఖ్యమంత్రి గారు ఉపసంహరిస్తామన్నారు. అనాడు భారతదేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నవారిని సమరయోధులుగా గుర్తించి వారిని ఆదుకొనే విధంగా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న వారిని స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి పెన్షన్, ఆర్థిక సహాయం చేయాలి.

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్స్ అమలు చేస్తామని వివిధ సందర్భాలలో పేర్కొనడమే కాకుండా టీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యమంత్రి నిర్ణయం కొరకు ఎదురుచూస్తున్నారు. ఆ నిర్ణయం ప్రకటిస్తే బాగుంటుందని భావిస్తున్నాం.

వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్నారు. కాంట్రాక్టు సర్వీసులో ఉన్నవారిని రెగ్యులరైజేషన్ చేయడానికి విధాననిర్ణయం ప్రకటిస్తే బాగుంటుంది.

రైతులకు ఋణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు అవుతుందని ముఖ్యమంత్రి గారు తెలియజేసారు. మీ నిర్ణయం వచ్చే వరకు ఖరీఫ్ ఋణ ప్రణాళికను ఏ బ్యాంకరూ అమలు చేయటం లేదు. సాధారణంగా జూన్ 1వ తేదీ నుండే ఈ ఖరీఫ్ ఋణ ప్రణాళిక అమలుచేసే బాధ్యత బ్యాంకర్లపై ఉంటుంది. ప్రభుత్వం పూర్తి స్థాయిలో క్లారిటీ ఇవ్వలేకపోవడంతో బ్యాంకర్‌లు కొత్తగా రైతాంగానికి అప్పు ఇవ్వడం లేదు. ఖరీఫ్ ప్రణాళికలు తక్షణమే అమలుచేసి రైతాంగానికి కొత్తగా ఋణాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి గారు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేస్తే బాగుంటుంది.

కొత్త జిల్లాలకు సంబంధించి, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికార వికేంద్రీకరణ కొరకు 24 జిల్లాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు వారి ఆలోచనను వెనువెంటనే కార్యరూపం దాల్చితే బాగుంటుంది. జగిత్యాల జిల్లాగా ఏర్పడాలని నా కోరిక. కొత్త జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అధికంగా పొందే అవకాశముంటుంది. దానిని సాధ్యమైనంత వరకు తొందరగా కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాను.

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా అమలుచేయడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రణాళిలో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ఆరంభమైంది. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌లోని కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్నే రాష్ట్ర ప్రభుత్వం కూడా 2010లో ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా హక్కు చట్టం మన రాష్ట్రంలో అమలుకు నోచుకోవడం లేదు.

MADAM DEPUTY SPEAKER: Only clarifications, don't make speeches

శ్రీ టి. జీవన్ రెడ్డి: నేను ఉపన్యాసమివ్వడం లేదు, అన్నీ విషయాలు ప్రత్యేకంగా చెబుతున్నాను. ఈ విద్యా సంవత్సరం నుంచే రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

ముస్లిం రిజర్వేషన్‌కు సంబంధించిన అంశం గురించి ప్రస్తావించదలిచాను. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అమలు కావాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ముస్లిం రిజర్వేషన్‌కు సంబంధించి పదిహేను నిమిషాలు మా ప్రభుత్వానికి అది ఎలా సాధ్యమో నేను మాట్లాడాను. వాటి గురించి మరలా మాట్లాడడం సబబు కాదు.

(సభకు అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: క్లారిఫికేషన్లు మాత్రమే అడగండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: సభ్యులు శ్రీ జీవన్ రెడ్డి గారు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయమన్నారు. అది మాకు సాధ్యం కాదు. టీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగానున్న విద్యార్థి సంఘానికి 10 లక్షల సభ్యత్వం కలిగియున్నది. విద్యార్థులు కూడా ఆ విషయాన్ని డిమాండ్ చేయడం లేదు. కాబట్టి అది సాధ్యం కాదు. I am clear on that issue.

గవర్నర్ గారి ప్రసంగంలో ఉద్యోగుల స్కేల్స్ గురించి మీరు గమనించినట్లు లేదు (జీవన్ రెడ్డిని ఉద్దేశించి). మేము ఇదివరకే పొందుపరిచాము, కనుక దాని గురించి నేను ప్రస్తావించలేదు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులు ఆటోమేటిక్‌గా రెగ్యులరైజ్ అవుతుంది, దాని గురించి చర్చకు ఆస్కారమే లేదు. ఋణ మాఫీ గురించి ఆల్ పార్టీ మీటింగును పిలుస్తాను, దాని గురించి వివరాలు త్వరలో తెలియజేస్తాం.

(సభకు అంతరాయం)

జగిత్యాల కొత్త జిల్లాగా మొదటి పంథాలోనే అవతరిస్తుంది. అందులో సందేహం లేదు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా అమలుచేయడం జరుగుతుంది. కేజీ నుంచి పీజీ వరకు అనేది పెద్ద వ్యవస్థ. రేపటిలోపే అమలయ్యే పథకం కాదది. దీని అమలుకు ఒకటిన్నర సంవత్సరం పడుతుంది, వెంటనే అమలు సాధ్యం కాదు. KG to PG is a separate programme. It's not an immediate programme.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి (కొడంగల్): జూన్ 2 నుంచి ఏర్పడిన కొత్త రాష్ట్రం తెలంగాణ గురించి నాకు చాలా ఆందోళనగా ఉంది. రెండున్నర గంటల నుంచి మన ముఖ్యమంత్రి గారు తన ప్రసంగం ద్వారా అందరికీ ఆనందపరచగలిగారు. వారు చెప్పినదానిలో ఆనందముంది గాని, అమలులో కొన్ని అంశాలను ముఖ్యమంత్రి గారి ముందుకు తీసుకొని వస్తే వారు సహేతుకంగా ముందుకు వచ్చి వాటిని పరిశీలిస్తే వారిని, పార్టీని, ప్రభుత్వాన్ని అభినందిస్తాం.

ప్రధానంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నది విద్యార్థులు. విదేశాలలో ఉద్యోగులు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. విదేశాలలోనున్న ఉద్యోగావకాశాలను రాష్ట్ర ప్రభుత్వం తెప్పించుకొని, ఇక్కడున్న నిరుద్యోగులకు అందుబాటులో పెట్టి, వారిని ఫైనాన్స్ చేసి,

ట్రెనైంగ్ ఇచ్చి విదేశాలకు పంపించే ఏర్పాటుకు ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి అమలు చేస్తే బాగుంటుంది. దాని మీద దృష్టి పెట్టమని ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాం.

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ప్రధానమైన భాగస్వామ్యం తీసుకున్నారు. ఉస్మానియా కళాశాలలో రబ్బర్ తూటాలు పేలాయి లాఠీచార్జీలు వారి మీద జరిగాయి. వారి వాహనాలను కాల్చడం జరిగింది. 20 వేల జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. వారి కోసం రూ.10 కోట్లు నిధులను మాత్రమే పెట్టటం జరిగింది. దానిని వారు పెంచాలని అడుగుతున్నారు. దీనిని కూడా ముఖ్యమంత్రి గారు దృష్టిలోపెట్టుకోవాలి. మేనిఫెస్టోలో వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలిస్తామన్నారు. ఇది గవర్నర్ గారి ప్రసంగంలో, ముఖ్యమంత్రి గారి హామీలలో ఎక్కడా కనిపించలేదు. దయచేసి దీనిని కూడా దృష్టిలోపెట్టుకోవాలి.

గిరిజనుల పట్ల ముఖ్యమంత్రి గారు అపారమైన అభిమానాన్ని, ప్రేమను చూపించారు. ఒక గిరిజనుడిని కూడా మంత్రివర్గంలోకి తొందరగా తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే వారి ఆత్మగౌరవం పెరుగుతుంది.

ఉర్దూను రెండవ అధికార బాషగా చేస్తామన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో ఉర్దూ చదివే పిల్లలకు సెల్ఫ్ ఫైనాన్స్ క్రింద పెట్టి, అంటే విద్యార్థుల ఫీజులు పోగుచేసుకొని, కాంట్రాక్టు టీచర్లకు, కాంట్రాక్టు లెక్చరర్స్‌కు ఫీజులు కట్టి వారితో చదువు చెప్పించుకుంటున్నారు. ఇప్పుడు కార్పొరేట్ విద్య కోసం ఖర్చు పెట్టే మనం ఉర్దూ చదువుకొనే విద్యార్థుల కోసం ప్రభుత్వం నుంచి కాంట్రాక్టు టీచర్లను, కాంట్రాక్టు లెక్చరర్లను నియమించాలని 2009వ సంవత్సరం నుంచి ప్రభుత్వాల చూట్టూ తిరిగి తిరిగి, చివరకు నా నియోజకవర్గం మొత్తం ఫీజులు నేనే కడుతున్నాను. నా జీతం నుంచి నెలకు రూ.40,000/ కాంట్రాక్టు టీచర్లకు, కాంట్రాక్టు లెక్చరర్లకు నేనే చెల్లిస్తున్నాను. అది నా నిబద్ధత. ప్రభుత్వం ఖచ్చితంగా ఉర్దూ బాష చదువుకొనే విద్యార్థులకు ఫీజులు చెల్లించడమే కాకుండా కాంట్రాక్టు టీచర్లకు, కాంట్రాక్టు లెక్చరర్స్‌కు కూడా జీతాలు ప్రభుత్వమే చెలించాలని ముఖ్యమంత్రి గారి నుంచి హామీని కోరుతున్నాను.

సకల జనుల సమ్మె సందర్భంలో ఉద్యోగుల సమ్మె ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. రాష్ట్ర ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమానంగా జీతాభత్యాలు పెంచుతామన్నారు, దానిపై ఎలాంటి చర్చ జరగలేదు. దయచేసి దీనిని కూడా దృష్టిలోపెట్టుకోవాలి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో

ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచారు, కాని తెలంగాణలో 58 సంవత్సరాలే ఉంది. రెండు సంవత్సరాలు అదనపు సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళే అవకాశమున్నది. కనుక తెలంగాణ ఉద్యోగులకు కూడా ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తున్నాం.

గవర్నర్ పాలన ఉన్నంతవరకు సిమెంటు ధర బస్తా రూ. 210/లు ఉంటే, జూన్ 2న ప్రభుత్వం వచ్చిన తరువాత జూన్ 4న బస్తా రూ. 320/లకు పెరిగింది. ఓవర్‌నైట్ ప్రభుత్వం సిమెంటు బస్తాకు రూ.110/ పెంచారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొచ్చారు. కాబట్టి సిమెంట్ ధరలు ఇంత అడ్డగోలుగా ఎందుకు పెరిగిందో దాని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలి.

2.20 మ. శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: ప్రజానీకం పైన అత్యధిక భారం పడుతోంది కాబట్టి రూ.325/ లకు సిమెంట్ బస్తా రేటు ఎందుకు పెరిగిందో చెప్పాలని దానిపైన గౌరవ ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకోవాల్సిందిగా సభాముఖంగా కోరుతున్నాను. ప్రభుత్వం నుండి సబ్సిడిపైన సున్నపురాయి గనులు సిమెంట్ ఫ్యాక్టరీలకు దక్కుతున్నాయి. కానీ సిమెంట్ ఫ్యాక్టరీలు ఉత్పత్తిచేసే దాంట్లో 18% సిమెంట్ ఉత్పత్తుల్లో ప్రభుత్వమే బస్తా సిమెంట్‌ను రూ.150/ లకే ఇంటి నిర్మాణానికి గాను సప్లై చేయాల్సి ఉంటుంది. ఇంత వరకు సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకుని 18% చొప్పున సిమెంట్ బస్తాను రూ.150/ లకు ఇవ్వడం లేదు. ఆ 18% కోతను ప్రభుత్వం సిమెంట్ ఫ్యాక్టరీల ద్వారా రాబట్టి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గృహ నిర్మాణానికి బస్తా సిమెంట్ రేటును రూ.150/ లుగా నిర్ణయించే విధంగా చర్యలు చేపట్టాలని తద్వారా ప్రభుత్వ ప్రతిష్ట పెరగడానికి అవకాశం ఉందనే విషయాన్ని కూడా నేను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి సభాముఖంగా తీసుకువస్తున్నాను. మూడవ అంశమేమిటంటే, ఎన్నికల మేనిఫెస్టోలాగే గవర్నర్ గారి ప్రసంగం ఉన్నదని నా ఉద్దేశ్యం. సర్వసాధారణంగా ఎన్నికల స్పీచ్‌లు గానీ, ప్రభుత్వ కార్యక్రమాలు గానీ వేరుగా ఉంటాయి. గవర్నర్ గారి స్పీచ్ కూడా కొంచెం వేగ్‌గా ఉంది. వారి స్పీచ్‌లో కేవలం ముఖ్యమంత్రి గారు అస్యూర్ చేస్తారని మాత్రమే చెప్పడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఇప్పుడేతే బచావత్ ట్రిబ్యునల్ గురించి గానీ, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ గురించి గానీ ఏదెతై సభలో చర్చ జరుగుతుందో ఇందులో మన రాష్ట్రానికి రావల్సిన వాటానే గాకుండా ఈ పర్స్‌పెక్షన్ చేయడానికి ప్రభుత్వం గతంలో చేసుకున్న ఇ.పి.సి. ఒప్పందంలో

డీవియేషన్స్ జరిగినటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఫిబ్రవరి 07వ తేది, 2014న జి.ఓ.ను ఐ అండ్ సి.ఎ.డి. డిపార్ట్‌మెంట్ ఇష్యూ చేసింది. అదనపు భారం ప్రభుత్వం మీద పడేటట్టుగా, కాంట్రాక్టర్స్‌కు అదనపు లాభం చేకూర్చే విధంగా ఆనాటి ప్రభుత్వం ఒక జి.ఓ.ను ఇచ్చిందో ఆ జి.ఓ.ను అబయన్స్‌లో పెట్టినట్టుగా వార్తలు వచ్చాయి. అది ఎంతవరకు వాస్తవమో నాకు తెలియదు. దయచేసి గత ప్రభుత్వంలో కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాల్సింది.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడతాను. రేవంత్ రెడ్డి గారు, మీరు ఇప్పుడు ప్రస్తావిస్తున్న జి.ఓ. ఏ ప్రభుత్వం ఇచ్చింది?

SRI A. REVANTH REDDY: The then Government Sir.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: ఇప్పుడు మనం ఎక్కడున్నాం?

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: సార్, నేను అక్కడికే వస్తున్నాను.The then Government జి. ఓ. ను ఇష్యూ చేసింది కాబట్టి ఆ జి.ఓ. అమలుజరగలేదు. ఉన్నది ఉన్నట్టుగా ఈ ప్రభుత్వం ఆ జి.ఓ.ను అమలుచేసినట్లైతే తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉండే ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద రూ.30,000 నుంచి రూ.50,000 కోట్ల అదనపు భారం పడుతుంది కాబట్టి దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ జి.ఓ.న్చు టజ్జీ జీటగా అమలు చేస్తాననే మాటలు చెప్పకుండా మళ్లీ అఖిలపక్షాన్ని పిలవాల్సి ఉంది. అఖిలపక్ష సమావేశానికి ఎక్స్‌పర్ట్స్‌ను పిలిచి వారి సలహాలు, సూచనలు తీసుకుని జి.ఓ.ను పున:సమీక్షిస్తే తెలంగాణ రాష్ట్రానికి మేలు చేకూరుతుంది. అదనపు భారం వల్ల వచ్చే నిధులతో రాష్ట్రాన్ని మరొకవిధంగా అభివృద్ధి చేసుకునే అవకాశం కల్గుతుందనే విషయాన్ని సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రేవంత్‌రెడ్డి గారు చివరి క్లారిఫికేషన్ క్రింద ఏమైనా మాట్లాడండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, గోదావరి, కృష్ణా జలాల మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు పూర్తి స్థాయిలో చెప్పడం జరిగింది. మరొకసారి కూడా వేరే సందర్భంలో వారితో చెప్పించడం జరుగుతుంది గానీ కోర్టు కేసుల విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా చూడాలి. గోదావరి నది పైన, ఎస్.ఆర్.ఎస్.పి.పైన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోన్న బాబ్లీ ప్రాజెక్టును

ఏ విధంగా మేం ప్రధాన ప్రతిపక్షంలో ఉండి ఆనాడు అడ్డుకున్న విషయం గౌరవ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారికి తెలుసు. ఆ అక్రమ బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం పైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకోబోతుందో సభలో స్పష్టం చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నేను చాలా విషయాలను చెప్పడం జరిగింది. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఏదో వంకలు పెడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో అందరం భాగస్వామ్యులం అవుదాం. కొత్త ఒరవడికి శ్రీకారం చుడుదాం. గత ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.లను కచ్చితంగా పరిశీలిద్దాం. రేవంత్ రెడ్డి గారు సిమెంట్ ధర విషయం గురించి ప్రస్తావించారు. అన్ని రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు పెరిగాయి. ధరల నియంత్రణ అనేది యు.పి.ఎ. కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదు. ప్రభుత్వానికి జి.ఓ. పైన నియంత్రణ లేదు.

(అంతరాయం)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: ఉంది సార్.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: ఉంటే తీయండి. I am telling you as Chief Minister. Don’t be hasty. As such Government’s do not have any control over the cement. That is put to the pressure of open market. ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రస్తావించిన రెండు అంశాలు నాకు గుర్తున్నాయి. వారు చెబుతున్నట్టుగా 18% కోత విషయంలో సిమెంట్ బస్తా రూ.150/ లు ఏదైతే ఉందో ఆ వ్యత్యాసాన్ని సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలతో ముక్కు పిండి వసూలు చేయడం జరుగుతుంది. వదిలే ప్రసక్తే లేదు.

(సభలో అధికార పక్షం వైపు నుంచి చప్పట్లు)

అధ్యక్షా, ఐ అండ్ సిఏడి ఇచ్చిన జి.ఓ. గురించి కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఆ జి.ఓ.ను కూడా పున:సమీక్షించడం జరుగుతుంది. రేవంత్ రెడ్డి గారు బాబ్లీ ప్రాజెక్టు అక్రమ నిర్మాణం గురించి కూడా ప్రస్తావించారు. సుప్రీమ్ కోర్టులో కేసు నడుస్తోంది. మనకు అనుకూలంగా తీర్పు రాలేదు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మనం పంచాయతీ పెట్టుకోవడంతో పాటు ఆ ప్రభుత్వంతో మనం సఖ్యతగా మెలగాల్సిన అవసరం కూడా ఉంది. మనం ఇచ్చంపల్లి ప్రాజెక్టును నిర్మించాల్సి ఉంది. కచ్చితంగా మనం నిర్మించుకుందాం. అట్లాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం జరగాల్సి ఉంది. దిండి కాలువ వంటి తదితర ఇరిగేషన్ ప్రాజెక్టులను

నిర్మించుకోవాలి. అందుకే బస్తీమే సవాల్ అనే పద్ధతిలో పోవడం సబబు కాదు. అదే విధంగా బాబ్లీ విషయంలో పూర్తి వివరాలు తీసుకోవడం జరుగుతుంది. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలేమిటి? సాధ్యసాధ్యాలేమిటి? అవసరమనుకుంటే సి.డబ్ల్యు.సి.తో కూడా మాట్లాడి, ఒకవేళ నష్టం జరిగితే అతి తక్కువ నష్టం జరిగేట్టుగా మనం ముందుకుపోవడం జరుగుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వంతో పోట్లాడే ధోరణితో కాకుండా సత్సంబంధాలు బలపడే విధంగా ముందుకుపోవడం జరుగుతుంది. తద్వారా మన రాష్ట్రానికి వచ్చే నష్టాన్ని నివారించుకోవాల్సిన అవసరముంది. ఏ ప్రయత్నాలు చేయాలో ఆ ప్రయత్నాలన్నీ ప్రభుత్వ పరంగా చేయడం జరుగుతుంది. బాబ్లీ ప్రాజెక్టు ద్వారా మన రాష్ట్రానికి అతి తక్కువ నష్టం వాటిల్లే విధంగా మనం చర్యలు తీసుకుందాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒక సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరగాల్సిన అవసరముంది. ఎవరి రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు ప్రయత్నాలు చేయాలి. బస్తీమే సవాల్ అనే ధోరణిలో ముందుకు పోవడం లేదు. డిప్లమేటిక్ అప్రోచ్ ఉండాలి. గతంలో మాదిరిగా బాబ్లీ ప్రాజెక్టు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నట్టుగా దీక్షలు చేయడం, అరెస్ట్ కావడం, న్యూస్ చానల్స్‌లో ప్రసారం చేసుకోవడం వంటివి మన ప్రభుత్వంలో ఉండవు. ఏ పని చేసినా సంపూర్ణంగా ప్రజల కోసం ప్రభుత్వం పనిచేస్తుంది. కొట్లాట ధోరణిని ప్రదర్శించకుండా ఇరుగు, పొరుగు రాష్ట్రాలతో సుహృద్భావ వాతావరణంలో కలిసి పనిచేస్తాం. బస్తీమే సవాల్ అనే ధోరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం ప్రదర్శిస్తోంది. అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుంది. మనం మాత్రం సుహృద్భావంతో ముందుకుపోదాం. సామరస్యపూర్వకంగా బాబ్లీ ప్రాజెక్టు విషయంలో ముందుకు పోవడం జరుగుతుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(Hon'ble Speaker in the Chair)

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారిని ముఖ్యంగా రెండు, మూడు ఇష్యూస్‌పైన ప్రభుత్వం తరఫున స్పష్టత ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అందులో మొదటిది రిజర్వేషన్‌కు సంబంధించిన అంశం. అందులోని ఒక ఇష్యూతో నేను ఏకీభవిస్తూ ఒక ఇష్యూపైన నేను పూర్తిగా విభేదిస్తున్నాను. తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతం 50 శాతానికి మించి 69 శాతం వరకు అమలవుతున్న విషయంలో ప్రధాన కారణాన్ని ప్రభుత్వం కూడా గమనించాలి. ఇక్కడ శ్రీ రేమండ్ పీటర్ గారు కూడా అందుబాటులో ఉన్నారు. వారు గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఎక్కడైతే, ఏ రాష్ట్రంలోనైతే scientific caste-wise data ఉందో ఆ రాష్ట్రాల్లో మాత్రమే కొంత వరకు ఫలితాలొచ్చాయి. Above 50% is not the criteria. కోర్టు కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏమనంటే ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైతే categorically scientific

caste-wise data కల్గి ఉందో ఉదాహరణకు తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు రెండు రాష్ట్రాలు మాత్రమే రిజర్వేషన్ల అమలు చేయగల్గినాయని, దేశంలో మరెక్కడా రిజర్వేషన్ల అమలు సక్రమంగా ఉండటం లేదనే విషయాన్ని స్పష్టం చేస్తూ కోర్టు కూడా అనుకూలంగా తీర్పు చెప్పడం జరిగింది. Unfortunately, 1931 నుంచి ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా ఈ caste-wise data లేకపోవడం వల్ల, బి.సి. సెన్సెస్ కూడా లేకపోవడం వల్లనే 50 శాతానికి పైగా రిజర్వేషన్ విధానాన్ని అమలుచేయాలనే ఉద్దేశాన్ని కోర్టు తప్పుపట్టడం జరిగింది. below 50% రిజర్వేషన్‌కు కోర్టు అనుమతించడం జరిగింది. కమీషన్‌ను ఏర్పాటు చేసే ముందు ప్రభుత్వం కొద్దిగా డబ్బు వెచ్చించి సత్వరమే caste-wise data సెన్సెస్‌ను కనుగొంటే గానీ ఏ కమీషన్ అయిన రిపోర్టు ఇవ్వడానికి ఆస్కారముంటుంది. కొద్దిగా శ్రమతో కూడుకున్న పనే అయినా తప్పని సరిగా సెన్సెస్ చేయాల్సిన అవసరమెత్తైే ఉందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, రెండవ అంశమెత్తైే religion based reservation, communal based reservation ఉందో అది టోటల్‌గా రాజ్యాంగ విరుద్ధమే. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. బి.సి.లకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ఏ రిజర్వేషన్ విధానాన్నైనా అమలుచేస్తానని ఇందాక చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం ఒక పర్యాయం చేసిన తప్పిదం వల్ల బి.సి.లకు ఈ రాష్ట్రంలో తీరని అన్యాయం జరిగింది. ముస్లిమ్ జనాభాను communal based reservation ఇవ్వడానికి వీలు లేదు కాబట్టి ఏ కోర్టు కూడా ఎన్ని కమీషన్లు వేసినా అన్ని కమీషన్లు ఇచ్చిన నివేదికలను కోర్టులు తప్పుపట్టినాయి. కేసులను కొట్టివేయడం జరిగింది. చివరకు సుప్రీమ్ కోర్టులో కూడా ఈనాటి వరకు కేసు నడుస్తోంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఏ కమీషన్ కూడా religion based reservation ను అనుమతించలేదు. అది రాజ్యాంగ విరుద్ధమనే విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. That is anti Constitutional. కాబట్టి గత ప్రభుత్వం చాలా చాకచక్యంగా వాళ్లను తీసుకువచ్చి బి.సి. (ఇ ) లో కలిపి బి.సి. జాబితాలో రిజర్వేషన్ విధానాన్ని కొనసాగించడం జరిగింది. తద్వారా బి.సి.లకు జరిగిన తీరని అన్యాయమేమిటంటే 25% educational employment ఇస్తున్నాం, అదనంగా 4% రిజర్వేషన్‌ను ఇస్తున్నామని చెప్పడం జరిగింది. కానీ పొలిటికల్ విషయానికొస్తే ఎం.పి.టి.సి., జడ్.పి.టి.సి., మునిసిపాలిటీల్లో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బి.సి. (ఇ ) క్యాటగిరి క్రింద ఉన్న ముస్లిమ్స్ బి.సి. క్యాటగిరి క్రింద ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి వచ్చిన పరిస్థితి కనబడుతోంది. ఆ విధంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 150 డివిజన్‌లలో 50 డివిజన్లు బి.సి.లకు రావల్సి ఉండగా 32 డివిజన్లకే పరిమితమైంది. మిగతా 18 డివిజన్‌లలో గెలిచిన ముస్లిమ్స్

కార్పొరేటర్స్ బి.సి. (ఇ) క్యాటగిరి క్రింది నుంచి వచ్చినవారే. తద్వారా బి.సి.లకు అన్యాయం జరిగింది. ఈ అంశాన్ని ఆనాడు కూడా రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఉన్న శ్రీ ఆర్. కృష్ణయ్య గారు కోర్టులో కేసు వేయగా కోర్టు స్పష్టంగా తీర్పు నిచ్చింది. రాజ్యాంగ విరుద్ధమనే మాటను కూడా కోర్టు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి before going to take any such decision ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గారు గానీ చాలా స్పష్టంగా ఆలోచించాల్సి ఉంది. అందులో మొదటిది Constitution పరిమితం చేయనటువంటి communal basis reservation విధానాన్ని మానుకుని ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా economical basis criteria reservation పరిగణనలోకి తీసుకుంటే ముస్లిమ్స్‌కు లాభం చేకూర్చే విధంగా మీరేదైనా ఆలోచన చేయవల్సిందిగా కోరుతున్నాను. ముస్లిమ్స్‌లో ఎవరైతే పేదరికంలో ఉన్నారో, ఇవాళ అగ్రవర్ణ పేదవారికి కూడా ఉపయోగపడేది ఉంటే ఆ రకమైన ఆలోచన చేసి ఇందులో పొందుపర్చండి. ఎక్కువ శాతం ముస్లిమ్స్ పేదరికంలో ఉంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దయచేసి దృష్టిలో ఉంచుకోమని నేను సభాముఖంగా కోరుతున్నాను. ప్రస్తుతం చేస్తున్న ఆలోచన ఎవరి మెప్పుకోసమో చేస్తున్నది కాదు. రాజ్యాంగ పరిధిలో లేని అంశాన్ని గురించి చర్చించడం ప్రయోజనకరం కాదు. రెండవది నాకు తెలిసి ఎస్సీలకు సంబంధించి మీ మేనిఫెస్టోలో కూడా చాలా క్యాటగారికల్‌గా స్పష్టం చేశారు. గవర్నర్ గారి ప్రసంగంలో ఎస్సీ రిజర్వేషన్ విషయాన్ని కూడా మేం గొప్పగా భావిస్తున్నామనే విధంగా చెప్పడం జరిగింది. మీ ఎజెండాలో ఎస్టీలకు కూడా 3% రిజర్వేషన్ అనే విధంగా పొందుపర్చబడింది. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేస్తే బాగుంటుంది. రిజర్వేషన్లతో పాటు పెన్షన్ల విషయంలో కూడా ప్రస్తుతం అమలవుతోన్న సాచ్యురేషన్ పద్ధతిన అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరుకు ప్రభుత్వం చొరవతీసుకుంటుందా, లేదా అనే విషయం క్లారిఫై చేయాల్సిన అవసరముంది. వృద్ధాప్య, వితంతు మరియు వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను ఏ విధంగా ఇస్తారనే విషయమై స్పష్టత ఇవ్వాల్సిన అవసరముంది. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి విషయమై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అదే విధంగా హైదరాబాద్ నగరానికి తాగునీటిని అందించే విషయంలో కృష్ణా మూడవ దశ పనులను అనుకున్న కాలానికే పూర్తి చేయడం జరుగుతుందనే మాటను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. గోదావరి జలాల విషయంలో మాత్రం చాలా వ్యయంతో కూడుకున్న పని అనే ధోరణితో మీరు సభలో చెప్పడం జరిగింది. అంతేగాకుండా షాద్‌నగర్ నుంచి గ్రావిటీ కాలువను త్రవ్వి తద్వారా హైదరాబాద్ నగరానికి తాగునీటి అవసరాలు తీర్చడం జరుగుతుందనే విషయాన్ని చెప్పడం జరిగింది. హైదరాబాద్ నగరానికి ఏ విధంగా తాగునీటి అవసరాలను తీరుస్తారో అనే

విషయాన్ని కూడా మీరు క్లారిఫై చేసినట్లైతే ప్రయోజనకరంగా ఉంటుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): صاحب! بی سی ای زمرہ میں جو تحفظ دیا جا رہا ہے تو یہ کہا جا رہا ہے مسلمانوں کو کیسے تحفظ دیا جا سکتا ہے، جبکہ BC-A, BC-B, BC-C وغیرہ میں بھی تو ذات کے لوگ رہتے ہیں۔ تو کیا اس میں ذات کے نام پر تحفظ اور reservation دیا جا رہا ہے؟ بلکہ یہاں تک کہ ایس سی اور ایس ٹی کے ساتھ ناانصافی ہوتی آ رہی ہے۔ SC/ST کے لوگ اگر اپنا مذہب تبدیل کرتے ہیں تو مذہب کی بنیاد پر وہاں ان کو reservation دینے سے روکا جا رہا ہے۔ اگر ایک ایس سی اپنا مذہب بدل کر کرسچن یا مسلمان ہوتا ہے تو اس کو reservation کے زمرہ سے نکال دیا جا رہا ہے۔ یہ ظلم اور ناانصافی ہے، جبکہ مسلمان ہو یا کوئی بھی مذہب کا آدمی ہو، اگر وہ بی سی ہے تو اس کو reservation ملنا اس کا بنیادی حق ہے۔ ہندوستان کا مذہب یہ نہیں کہتا کہ آپ کمزور طبقات کو تحفظات مت دیجئے، ہر کمزور طبقہ کو تحفظات ملنے چاہئیں۔ مسلمانوں میں بھی جو کمزور طبقات ہیں، آپ ان کو بی سی ای زمرہ میں ڈالیں یا کوئی اور زمرہ بنا کر ڈالیں، ان تمام کو reservation ملنا چاہئے، reservation ہر کمزور طبقہ کا بنیادی حق ہے، میں آپ کے ذریعہ یہ کہنا چاہوں گا۔ شکریہ۔

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, రిజర్వేషన్ అంశానికి సంబంధించి డా.కె. లక్ష్మణ్ గారు ఒక విషయాన్ని గురించి చెప్పారు. ఆ అంశమే నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీలను కలిపినప్పుడు 85 శాతం జనాభా తెలంగాణ ప్రాంతంలో ఉందని చెప్పాను. నూటికి నూరు శాతం నిజమే. జస్టిస్ రాజేంద్ర కుమార్ సచన్ కమిటీ ఒక రిపోర్ట్‌ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఏమనంటే దళితుల కంటే, గిరిజనుల కంటే కూడా మేజర్ శాతం ముస్లిమ్‌ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని ఆ రిపోర్ట్‌లో చెప్పడం జరిగింది. రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తి కూడా జడ్జి గారు కూడా హిందీ భాషకు సంబంధించిన వారే. ఇక్కడ ఇష్యు పైన కొంత అవగాహన పెంచుకోవాల్సి ఉంది. డా.లక్ష్మణ్ గారు అనుభవమున్న పెద్దలే. కొద్దిగా అర్థం చేసుకుంటే బాగుంటుందనేదే నా భావన. రిజర్వేషన్ మతపరమైనదా లేదా కులపరమైనదా అనేది ప్రధానం కాదు. బలహీనంగా ఎవరుంటే వాళ్లని అర్థం. ఎక్కువ శాతం రిజర్వేషన్లు తమిళనాడులో ఆ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. అంటే అక్కడ మేజర్‌గా వెనుకబడిన వారు ఎక్కువగా ఉన్నారనేదే ప్రధానాంశం. కులం పేరున, మతం పేరున రిజర్వేషన్‌ను అమలుచేస్తున్నారనేది ప్రధానం కాదు. కులాన్ని రాజ్యాంగంలో చేర్చినందుకే ఫలానా షెడ్యూల్డ్ కులమనో, షెడ్యూల్డ్ తెగ అనేది తెలుస్తుంది. బి.సి. జాబితా క్రింద కూడా చాలా కులాలు కలుస్తున్నాయి కాబట్టి బి.సి.లు అని, ఓ.సి.లో కూడా చాలా కులాలు చేర్చబడ్డాయి కాబట్టి ఓ.సి. అని అంటున్నాం. దయచేసి నా విన్నపమేమిటంటే, తెలంగాణ రాష్ట్రంలో సమాజంలో ఉండే ఆర్థికంగా వెనుకబడిన వారందరికి కూడా రిజర్వేషన్ అమలుకావాలనేదే నా ప్రధాన ఉద్దేశం. వారు ఏ కులానికి, మతానికి సంబంధించిన వారైనా సరే ఉదాహరణకు

ముస్లిమ్స్ కావచ్చు, సిక్కులు కావచ్చు, క్రైస్తవులు కావచ్చు, హిందువులు కావచ్చు. రాష్ట్రంలో నివసించే ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో ఉండాలి. నేను బ్రతకగలననే ఆత్మ విశ్వాసంతో ప్రతి పౌరుడు సమాజంలో నిలవగల్గితే ఎటువంటి ఇబ్బంది ఎదురు కాదు. ముస్లిమ్స్‌లో కూడా పేదవారు, ధనికులు ఉన్నారు కదా అని పేదరికంలో ఉన్న వాళ్లను అట్లాగే పేదరికంలో ఉండనిద్దామా? అది కరెక్టుకాదని నేను భావిస్తున్నాను. రిజర్వేషన్ల పెంపు విషయంలో అందరం కలిసి నిర్ణయిద్దాం. రిజర్వేషన్లను కులం పేరుతో తీద్దామా, మతం పేరుతో తీద్దామా అనే కోణంలో అందరం కలిసి నిర్ణయించడం సమంజసంగా ఉంటుందని నా ఆలోచన. నేను శాసన సభ ద్వారా స్పష్టమైన హామీని ప్రజానీకానికి ఇస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోను, ఎవరెన్ని చెప్పినా సరే ఇప్పుడు బి.సి.లకు ఉన్న రిజర్వేషన్ శాతానికి ఏ మాత్రం తక్కువ రానివ్వను. మా ప్రభుత్వం కచ్చితంగా బి.సి.లకు ఉన్నటువంటి అన్ని అవకాశాలను ఆ వర్గాలకు ఉంచడం జరుగుతుంది. నేను మరొక పర్యాయం సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మనమంతా కూర్చోని రిజర్వేషన్ విధానాన్ని రూపొందిద్దాం. ఆషామాషీగా రిజర్వేషన్ చేస్తే కోర్టు ద్వారా ఇబ్బందులొస్తాయనే మాట మీరే చెప్పారు.

2.40 మ. నేను మొన్న చెప్పాను. సభ్యులు మాట్లాడిన తరువాత రిప్లైలో చెప్పాను. ముస్లిమ్‌లకు రిజర్వేషన్ ఇవ్వాలన్నా, ఇంకొకరికి రిజర్వేషన్ ఇవ్వాలన్నా we have to have a basis. ఇందుకోసం సిటింగ్ జడ్జ్‌ని లేక మాజీ జడ్జ్‌ని నియమించి రిపోర్ట్ తెప్పించుకొని, ఏ పద్ధతిలో చెయ్యాలో ఆ ప్రకారం చేస్తాం. మేము గవర్నమెంట్ కాబట్టి ఇస్తామంటే, కోర్టు కొట్టేస్తుంది. యాభై శాతం దాటినా కూడా ఎందుకు రిజర్వేషన్ ఇవ్వవలసి వస్తుందన్నది జస్టిఫై చెయ్యాలి కాబట్టి. 4050 శాతం తెలంగాణా రాష్ట్రంలో బిసీలున్నారు. దళితులకన్నా, గిరిజనులకన్నా పేదవాళ్లుగా వాళ్లున్నారు. ముస్లిమ్స్, సిక్కులు, హిందువులైనా మనం అందరినీ క్యారీ చేద్దాం. we will have equal justice. మతం పేరుతో అడ్డు చెప్పకండి. మంచి వాతావరణంతో ముందుకు వెళ్దాం. ఇతర వర్గాల వారికి అన్యాయం జరగకుండా చూద్దాం. ఈ విషయంలో ఒక జడ్జిని అపాయింట్ చేసి రిపోర్ట్ తెప్పించుకొని ముందుకు వెళ్దాం.

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రంలో ముస్లిమ్స్ పేదరికంలో లేరని అనడం లేదు. ఖచ్చితంగా పేదరికంలో ఉన్నారు. ముస్లిమ్స్ అని కాకుండా, పేదరికాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే అందులో ముస్లిమ్స్, క్రిష్టియన్స్, అగ్ర వర్ణాలలో ఉన్న పేదవారికి లబ్ది చేకూరుతుంది.

శ్రీ బాజిరెడ్డి గోవర్థన్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను నిజంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు యావత్ దేశంలో రైతులకు

రుణమాఫీ చేసినప్పుడు మన రాష్ట్రంలో కేవలం 13,000 మంది మాత్రమే లబ్ది చేకూరింది. ఈరోజు వారిచ్చిన హామీ వల్ల దాదాపుగా రూ. 22 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ జరుగుతుంది. ఇంత సాహసోపేతమైన చర్య తీసుకున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. చిన్న రాష్ట్రం కాబట్టి ఆదాయం తక్కువ. కేవలం రూ. 10,000 కోట్లు మాత్రమే మిగులు బడ్జెట్ ఉంది. వారు చాలా ధైర్యంగా రైతులకు అండగా ఉంటారనే ఉద్దేశ్యంతో రూ.22,000 కోట్లు మాఫీ చేయడాన్ని ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ ప్రసంగంలో 7వ పేజీలో ఒక అంశం ఉంది. గిరిజన బాలిక మాలావత్ పూర్ణ అనే అమ్మాయి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించింది. ఆమెతోబాటు ఆనంద్ అనే దళిత అబ్బాయి కూడా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రికార్డ్ సృష్టించారు. ఆ అమ్మాయిది నా సొంత గ్రామం పక్క గ్రామం. నేను చాలా గర్వపడుతున్నాను. వారు ప్రధానమంత్రిని, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని, మిమ్మల్ని కలవడం జరిగింది. అందరూ అభినందించారు. భవిష్యత్‌లో ఐపిఎస్ కావాలని వారి ఆలోచన. ఈ అమ్మాయిని, అబ్బాయిని ఎంకరేజ్ చేయడానికి ఐపిఎస్ అయ్యేందుకు వారికి ఆర్థిక మద్దతు తెలియజేయాలని కోరుతున్నాను. ఆ అమ్మాయి చదివింది రవీందర్ రెడ్డి గారి నియోజకవర్గమైన ఎల్లారెడ్డి నియోజకవర్గం. మేమిద్దరం కూడా రిక్వెస్ట్ చేస్తున్నాము. వారిద్దరికి రూ. 10లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి, హైదరాబాద్‌లో ప్లాట్‌ని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన వారిలో ఒక దళిత, ఒక గిరిజన బిడ్డలున్నారు. వారికి సంబంధించి రేపు తీర్మానం పాస్ చేయబోతున్నాము. ప్రభుత్వ పరంగా అందించే సహాయాన్ని గురించి చెబుతాను. తప్పకుండా చేద్దాం.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. పోలవరం విషయమై రేపు తీర్మానం చేస్తామన్నారు. చాలా సంతోషం. మా దగ్గర గిరిజనులు పోడు భూమి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారిపై కేసులు పెడుతున్నారు. బొడ్డుగూడెం, చిమిలివాగులలోని గిరిజనులభూములపై ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు పంటలను ధ్వంసం చేస్తున్నారు. అదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో గిరిజనులపై నిర్బంధం జరుగుతుంది. కాబట్టి దయచేసి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి. గిరిజనులపై కేసులు ఎత్తివేయాలని కోరుతున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై మిగతా పార్టీలకు చెందిన సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. వారికి మా వైపు నుండి

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెంకి సంబంధించి ఆనాటి ముఖ్యమంత్రి గారు దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్, దుమ్ముగూడెం ఇందిరాసాగర్ ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. 2005 డిసెంబర్, 31వ తేదీన శంఖుస్థాపన చేయడం జరిగింది. భద్రాచలం క్రింది భాగంలో దుమ్ముగూడెం ఇందిరాసాగర్ ప్రాజెక్ట్ ఉంది. భద్రాచలం పైభాగంలో దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ నిర్మాణం చేపట్టారు. ఇది పోలవరం ముంపుకు గురి కాదు. ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలంటే దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణాలో ఉన్న పూర్తి భాగం రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే మంచి ప్రాజెక్టు. దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్‌కు పోలవరం ముంపుకు ఎటువంటి సంబంధం లేదు. దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కాలువలు, సంపులు, పైప్‌లైన్ల నిర్మాణానికి దాదాపు రూ. 1860 కోట్లు ఖర్చుపెట్టారు. మధ్యలో పనులు ఆగిపోయాయి. మళ్లీ ప్రాజెక్ట్ పనులు మొదలుపెడితే రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఖమ్మం జిల్లాలో ఎన్‌టిపిసికి సంబంధించి 1991 సంవత్సరంలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పి.ఎస్. రాములు గారున్నప్పుడు, వారి సమక్షంలో ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో మొండిగుంట ప్రాంతంలో ఎన్‌టిపిసి నిర్మాణం నిమిత్తం డబ్బు ఖర్చుపెట్టి మూడు వేల ఎకరాలు సర్వే చేయడం జరిగింది. పది వేల ఎక రాల ప్రభుత్వ భూమి, పదిహేను వందల ఎకరాల పట్టా ల్యాండ్ ఉంది. భౌగోళికంగా, ఆర్థికంగా, సామాజికంగా సర్వే పూర్తి చేసి 2001లో నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు ఆ భూమి అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ఆ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఎన్‌టిపిసి నిర్మాణం ఆగిపోయింది. ఇప్పుడు కరెంట్ చాలా అవసరం. కాబట్టి ఆగిపోయిన ఎన్‌టిపిసి నిర్మాణం జరగాలి. 2009లో రైల్వే, ఎన్‌టిపిసి జాయింట్ వెంచర్‌గా చేద్దామని ప్రపోజల్స్‌ని గవర్నమెంట్‌కి పంపించడం జరిగింది. అదే విధంగా తాళ్ల చేరు, రాయచూరు నుండి బొగ్గు సరఫరా చేయడం జరుగుతుంది కాబట్టి దీనికి మంజూరు ఇవ్వాలని, ఎన్‌టిపిసి, రైల్వే జాయింట్ వెంచర్‌గా ఏర్పడి కేంద్రప్రభుత్వానికి అపీల్ చేస్తే, బొగ్గు రవాణా కాస్ట్ పెరుగుతుందన్న కారణంగా పవర్ జనరేట్ చేయడం ఆపు చేశారు. అన్ని సౌకర్యాలున్నాయి కాబట్టి ఎన్‌టిపిసి వారు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేట్టాలని గౌరవముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు రిప్లై ఇచ్చిన సందర్భంగా నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌తో ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో చెప్పి నల్గొండ జిల్లాకు సురక్షితమైన తాగునీటితోబాటు సాగునీరు అవసరమని చెప్పినందుకు వారికి

కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సాగునీటి ప్రాజెక్టుల విషయానికి వచ్చినప్పుడు పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా, జూరాల పాకాల కాలువ ద్వారా సాగునీరు వస్తుంది కాబట్టి నల్గొండ జిల్లాలో దేవరకొండ నియోజకవర్గం, మునుగోడు నియోజకవర్గం వెనుకబడినవి కాబట్టి ఈ రెండు నియోజకవర్గాలకు అక్కడ నుండి సాగునీరు వస్తుందని చెప్పారు. మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లా నుండి నల్గొండ జిల్లాకు సాగునీరు వస్తుందంటే కొంత అనుమానంగా ఉంది. 2004లో దేవరకొండ, మునుగోడుతోబాటు నల్గొండ జిల్లాలోని రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది కాబట్టి దానిపై ప్రభుత్వ ఆలోచన ఏమిటో చెప్పాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. నక్కలగండి, దిండి ఎత్తిపోతల పథకం వేరు, జూరాల, పాకాల ప్రాజెక్టు వేరు. అక్కడ అనుమానపడడానికి వీలు లేదు. నేను చాలా డీటెయిల్డ్‌గా చెప్పాను. మీరు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. నేను ఆల్‌పార్టీ మీటింగ్ పిలుస్తాను. అక్కడ విషయాలు డిస్కషన్‌కి వస్తాయి. కాబట్టి don't waste the time of the House.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఏదో ఒక రకంగా మాకు సాగునీరు వస్తే చాలా సంతోషం. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ని రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు. చాలా సంతోషం. అంగన్‌వాడీ వర్కర్లను చేరిస్తే బాగుంటుందని నా సూచన. ఎస్.టిలకు సంబంధించి మూడెకరాల భూమి ఇస్తామన్నారు. ఆ విషయమై ఆలోచన చెయ్యండి.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నేను రిప్లై ఇచ్చేటప్పుడు చాలా వివరంగా చెప్పాను. సభ్యులకు అర్థం కావాలనే ఉద్దేశ్యంతో ఎక్కువ టైం తీసుకొని చెప్పాను. గవర్నమెంట్ తానుగా ఇరిగేషన్ పాలసీకి సంబంధించి ఏ నిర్ణయం తీసుకోలేదు. రవీంద్రకుమార్ గారు, ఆయన పార్టీకి సంబంధించిన సింగిల్ మెంబర్. ఆల్‌పార్టీ మీటింగ్‌కి పిలిచినప్పుడు ఖచ్చితంగా వారి పార్టీ నుండి ఆయనే రావచ్చు. 10 మంది సభ్యులున్న పార్టీ నుండి ఎవరు వస్తారో తెలియదు. అదే విధంగా సున్నం రాజయ్య గారికి అవకాశం ఉంది. ప్రధాన పాలసీ నిర్ణయాలు అన్నీ ఆల్ పార్టీ మీటింగుల ద్వారానే తీసుకుంటాము. తెలంగాణా కాంటెక్స్ట్‌తో జరగాలి, కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలి అని చెప్పాను. కాబట్టి, లిఫ్ట్స్ మారతాయి. రకరకాలుగా ఛేంజ్ అవుతుంది. ముందు కొంచెం కన్‌ఫ్యూజన్ ఉంటుంది. But, when it comes to the reality వాస్తవాలు

తెలుస్తాయి. అదే విధంగా పవర్. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పాలసీమాది. అవుట్‌సోర్సింగ్‌కి సంబంధించి మేము చెయ్యము. దానికి ఒక లెక్క లేదు, రోస్టర్ లేదు. ఎవరు సప్లై చేస్తున్నారో తెలియదు. కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌ను రెగ్యులరైజ్ చేస్తామన్నాము. ఐకెపికి సంబంధించి మేము చెప్పలేదు. అందుకు సంబంధించి ఊరికి ఒక అధికారి ఉన్నారు. వి.ఏ.ఓ. అని ఉంటాడు. అతనికి మూడు వేల జీతముంటే, అయిదు వేల రూపాయలకు పెంచుతామన్నాము. చెప్పింది చేస్తాం. చేయకూడనిది మేము చెయ్యము. అబద్ధాలు చెప్పడం మాకు అలవాటు లేదు. రవీంద్రకుమార్ గారు కొన్ని విషయాలు చెప్పారు. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లు మారుతాయి. ఎన్‌టిపిసి గురించి చెప్పారు. ఎన్‌టిపిసి పవర్‌కి సంబంధించి మనకు రెండు మూడు లొకేషన్స్ ఉన్నాయి. 4000 మెగావాట్లు పవర్ ఉత్పత్తికి ఒకే చోట సాధ్యం కాదు. సాధ్యాసాధ్యాల దృష్ట్యా బిపిఎల్ క్యాన్సిలేషన్ జాగా ఉంది, అక్కడ వస్తుంది. రామగుండంలో ఇప్పుడున్న ఎన్‌టిపిసికి సంబంధించి క్లియరెన్స్, కోల్ లింకేజ్ ఉంది 1300 మెగావాట్ల పవర్‌కి సంబంధించి ఒక యూనిట్ వస్తుంది. ఖమ్మంలో గ్యారెంటీగా ఒక యూనిట్ వస్తుంది. అది మణుగూరా ఇంకొక ఊరా అనే చర్చ జరుగుతుంది.

3.00 మ. మీరు చెప్పిన ప్రాంతం ఏమిటో నాకైతే తెలియదు. మొత్తానికి మణుగూరు ప్రాంతం బొగ్గు ఉండే ప్రాంతం కాబట్టి అక్కడే వస్తుంది. ఆ చర్చలన్నీ మీకు రాబోయే రోజులలో అఖిలపక్ష సమావేశంలో తెలుస్తాయి. Let us not waste the time of the House. మా ప్రభుత్వం ఓపెన్‌గా ఉంటుంది. అఖిలపక్షసమావేశంలో చర్చ జరిగిన తరువాతనే నిర్ణయాలు తీసుకుంటాము. నేను కౌన్సిల్‌లో కూడా రిప్లై ఇవ్వాల్సి ఉన్నది కాబట్టి ఇంతటితో ఈ చర్చను ముగిద్దాం.

### గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానానికి సవరణలను ప్రతిపాదించుట గురించి

MR. SPEAKER: There are 14 amendments to the Motion of Thanks to the Governor's Address and they are before the House.

SRI SUNNAM RAJAIAH: Speaker Sir, I beg to move that:
Add the following at the end —

"It is however regretted that there is no mention about withdrawal of Ordinance on Polavaram lands."

"పోలవరం ముంపు ప్రాంత ఆర్డినెన్స్ ఉపసంహరించాలి. ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు తెలంగాణలో కొనసాగించి, రాజ్యాంగబద్ధంగా 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాలి"

Add the following at the end —

"It is however regretted that there is no mention about details of loans."

"2011 సంవత్సరంలో చేసిన కౌలు చట్టంలోని హక్కులను అమలు చేయాలి. రుణాలు, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, బీమా మరియు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about the Sub Plan for artisans."

"వృత్తిదారులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలి. వృత్తులవారీగా ప్రణాళిక రూపొందించి, వృత్తిదారులకు నైపుణ్యం కల్పించి ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలి. సంక్షేమం, సామాజిక భద్రత కల్పించాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about implementation of Forest Rights Act. "

"పంపిణీకి అనుకూలంగా ఉన్న భూములను పంచాలి. సాగులో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల చొప్పున ఇవ్వాలి. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about enhancement of wages under NREGS. "

"వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) వేతనాలు పెంచి సక్రమంగా ఇవ్వాలి. బకాయిలు వెంటనే చెల్లించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about number of employees."

"కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about payment of minimum wages to workers in unorganized sector."

"అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about recognizing the Anganwadi workers as Government Servants. "

"అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. ఐ.కె.పి, మధ్యాహ్న భోజనం వంటి స్కీం వర్కర్లకు వేతనాల పెంపు, భద్రత కల్పించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about implementation of G.O.41."

"బీడీ కార్మికులకు జి.ఓ.41 అమలు, 26 రోజులు ఉపాధి కల్పించి, నెలకు రెండు వేలు పెన్షన్ ఇవ్వాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about Sub Plan for physically challenged."

"వికలాంగులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక కమీషన్ వేయాలి."

Add the following at the end —-

" It is however regretted that there is no mention about the Minorities Sub Plan."

"మైనారిటీలకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, వారి సంక్షేమం, అభివృద్ధికి తద్వారా, నిధులు కేటాయించి ఖర్చు చేయాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about implementation of Supreme Court Orders with reference to free education in corporate colleges."

"కార్పోరేట్ విద్యాలయాల్లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం ఉచిత విద్యనందించాలి. ఫీజుల నియంత్రణ చేయాలి. ఫీజు రీ యింబర్స్‌మెంట్ సకాలంలో అందించాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about supply of essential commodities through fair price shops to poor and middle class people."

"14 రకాల నిత్యావసర వస్తువులను చౌక డిపోల ద్వారా సరఫరా చేసి, పేద, మధ్య తరగతి ప్రజలకు అందించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about provision of basic facilities in Government Hospitals especially in tribal areas."

"ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్షణం మౌలిక వసతులు కల్పించాలి. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చాలి. పేదవర్గాలకు అన్ని రకాల జబ్బులకు ఆరోగ్యశ్రీ సేవలు వర్తింపజేయాలి. కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఫీజులను నియంత్రించాలి."

MR. SPEAKER: The Non-Official Amendments are moved. The question is that :

Add the following at the end —

" It is however regretted that there is no mention about withdrawal of Ordinance on Polavaram lands."

"పోలవరం ముంపు ప్రాంత ఆర్డినెన్స్ ఉపసంహరించాలి. ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు తెలంగాణలో కొనసాగించి, రాజ్యాంగబద్ధంగా 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాలి"

Add the following at the end —

"It is however regretted that there is no mention about details of loans."

"2011 సంవత్సరయలో చేసిన కౌలు చట్టంలోని హక్కులను అమలు చేయాలి. రుణాలు, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, బీమా మరియు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about the Sub Plan for artisans. "

"వృత్తిదారులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలి. వృత్తులవారీగా ప్రణాళిక రూపొందించి, వృత్తిదారులకు నైపుణ్యం కల్పించి ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలి. సంక్షేమం, సామాజిక భద్రత కల్పించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about implementation of Forest Rights Act."

"పంపిణీకి అనుకూలంగా ఉన్న భూములను పంచాలి. సాగులో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల చొప్పున ఇవ్వాలి. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about enhancement of wages under NREGS."

"వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. (ఎన్.ఆర్.ఇ.జిఎస్) వేతనాలు పెంచి సక్రమంగా ఇవ్వాలి. బకాయిలు వెంటనే చెల్లించాలి."

Add the following at the end —

" It is however regretted that there is no mention about number of employees."

"కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about payment of minimum wages to workers in unorganized sector."

"అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about recognizing the Anganwadi workers as Government Servants."

"అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. ఐ.కె.పి, మధ్యాహ్న భోజనం వంటి స్కీం వర్కర్లకు వేతనాల పెంపు, భద్రత కల్పించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about implementation of G.O.41."

" బీడీ కార్మికులకు జి.ఓ.41 అమలు, 26 రోజులు ఉపాధి కల్పించి, నెలకు రెండు వేలు పెన్షన్ ఇవ్వాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about Sub Plan for physically challenged."

"వికలాంగులకు సబ్‌ప్లన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక కమీషన్ వేయాలి."

Add the following at the end —-

"It is however regretted that there is no mention about the Minorities Sub Plan."

" మైనారిటీలకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, వారి సంక్షేమం, అభివృద్ధికి తద్వారా, నిధులు కేటాయించి ఖర్చు చేయాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about implementation of Supreme Court Orders with reference to free education in corporate colleges."

"కార్పోరేట్ విద్యాలయాల్లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం ఉచిత విద్యనందించాలి. ఫీజుల నియంత్రణ చేయాలి. ఫీజు రీ యింబర్స్‌మెంట్ సకాలంలో అందించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about supply of essential commodities through fair price shops to poor and middle class people."

"14 రకాల నిత్యావసర వస్తువులను చౌక డిపోల ద్వారా సరఫరా చేసి, పేద, మధ్య తరగతి ప్రజలకు అందించాలి."

Add the following at the end —

"It is however regretted that there is no mention about provision of basic facilities in Government Hospitals especially in tribal areas."

"ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్షణం మౌలిక వసతులు కల్పించాలి. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చాలి. పేదవర్గాలకు అన్ని రకాల జబ్బులకు ఆరోగ్యశ్రీ సేవలు వర్తింపజేయాలి. కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఫీజులను నియంత్రించాలి."

(PAUSE)

The Non-Official Amendments were lost.

MR. SPEAKER: The question is :

That an Address be presented to the Governor as follows:

"That the Members of Telangana Legislative Assembly assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Telangana Legislative Assembly on 11-06-2014."

(PAUSE)

The Motion was carried.

**ప్రకటన**

**ప్రతిపక్షనాయకునిగా శ్రీ కె. జానారెడ్డిగారిని గుర్తించుట**

MR. SPEAKER: As per the communication received by me, Sri K. Jana Reddy has been elected as Leader of Congress Legislature Party. I recognize the Congress Legislature Party as the main Opposition Party as it is the second largest party in Telangana Legislative Assembly and its Leader Sri K. Jana Reddy, M.L.A., is recognized as the Leader of Opposition in the House.

Now, I adjourn the House to meet again at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 3.02 p.m., to meet again at 10.00 a.m., on 13th June, 2014.)

* * *

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**